RAMA RAJU

OR

THE LAST DAYS

OF

VIZIANUGGAR.

AN HISTORICAL DRAMA

IN FIVE ACTS

BY

KOLLACHELLAM SREENIVASA RAO

2nd Grade Pleader, Bellary.

FIRST EDITION.

BELLARY.

PRINTED AT THE VANI VILASA PRESS,

1907.

Registered Copy-Right.

శ్రీ

రామరాజు చరిత్రము.

(కర్ణాటకరాజ్య నాశనము.)

ఇది,

బళ్ళారి జిల్లా బళ్ళారి మునసఫ్ కోర్టు వకీలు.

కోలాచలం శ్రీనివాసరావుచే

రచియింపఁబడిన

చరిత్ర నాటకము.

మొదటి కూర్పు.

బళ్ళారి.

సంజీవివిలాస ముద్రాక్షరశాలయందు,

ముద్రింపఁబడినది.

1907.

Registered Copy-Right.

0—12—9. తపాలుఖర్చు రు. 0—1—0,

శ్రీ

మిత్రులారా!

ఈనాటకము కేవలచరిత్రాంశములుగలిగినది. తాళికోట యుద్ధమునందుఁబరాజయమునొంది హిందూరాజులు విజయనగర రాజ్యమును గోలుపోయిన విషయమిందలి యితివృత్తము. చరిత్రాంశములన్నియును చూ-చా- తప్పక యథార్థస్థితిలో నాటకమునందుండవు, ఆంగ్లేయభాషయందుండు చారిత్రనాటకంబులు చదివిన వారికెల్లరకు నిది తెల్లంబుగనుండును. ఒకకార్యమునకుఁ గారణంబు గల్పించు స్వాతంత్ర్యము నాటకకర్తకుఁగలదు. రామరాజు శిరంబు నఱకినవాఁడతని సేనాధిపతులలోఁ దురకవాఁడొకఁడని యొకచరిత్రకారుఁడు వ్రాసినాడు. వాఁడెవఁడైనది రాజునుజంపుటకుఁగారణమేమయినది నేను గల్పించి వ్రాసినాడను.

(2) ఐరోపాఖండమునందుఁబదునైదవ శతాబ్దాంతమువఱకుఁ బురాణగాథలు నాటకములుగ రచియింపఁబడుచుండినవి. పదునాఱవ శతాబ్దమునందట్టినాటకములును వదలి పండితులు చరిత్రవిషయములును నాటకములుగ రచించి ప్రదర్శింపఁ బ్రారంభించిరి. పౌరాణిక నాటకములు (Mystery and Miracle plays) ప్రస్తుతము ప్రదర్శనానర్హములని పెక్కు-జనులతలంపు.

(3) ఇప్పటికాలంబున నాలుగైదు ఘంటలకాలమునకన్న హెచ్చుకాలము ప్రదర్శింపఁదగిన నాటకములు జనుల యోపికనుబాపునుగావున దీర్ఘముగఁబెంచి నాటకములు వ్రాయుట తప్పని యిపుడు నేఁ దెలిసితి. హెచ్చుగఁబద్యములు వ్రాయుట వృథాయాశము.

(4) ఈనాటకము మోదాంతముగ నేనొనర్చితిని. అయిన నిచట సుమనోరమసభవారు దానిని ఖేదాంతముగ మార్చినారు. అనగా పఠాణి యున్మాదుండై యించుక పిచ్చి తెలిసియున్న కాలమునందా షాబి తన్నాడిన పలుకులకుఁగినిసి- యాషాబీనిఁజంపి తనును జంపుకొనెనని మార్చినారు. ఇదియ సరియయిన మార్గమని కొందఱి యభిప్రాయంబు. ఇందులకు భిన్నాభిప్రాయంబు సైతము గలదు.

(5) విద్యారణ్యులచే నిర్మింపఁబడిన విజయనగరము ప్రారంభమున విద్యానిలయంబయి-పిదప లక్ష్మీనివాసమైయుండి తుదకు నాశనమాయెను గావున సరస్వతీ లక్ష్మీ జ్యేష్ఠాదేవుల నీనాటకంబునఁజేర్చితి.

(6) ప్రథమాంకతృతీయ రంగ మొకటి కల్పించి యచట బాలుఁడుగ నున్న రాజునకుఁ బాలులో విషముగలిపి త్రావింపఁబడును. ఈరంగము నాటకమున ప్రాముఖ్యకయుండినను, నాటక మాడువారొనర్పనగును.

(7) ప్రథమాంకాంతము నాఱవరంగముగ మార్చి యారంగమున విజయనగరమునందలి రాజగృహములు పుస్తకభాండాగారములు మొదలగునవి సంకముతిమ్మయ్య కాల్చినట్లు ప్రదర్శింపనగును.

(8) ద్వితీయాంకప్రథమ రంగమునందు- బజారువీధి నమర్చి యచట ననేకవిధములైన వినోదములు జరుపనగును.

(9) బళ్ళారి సుమనోరంజనసభ వారనేకావర్తులీ నాటకము ప్రదర్శించి వారు అందుననొకతూరి ప్రదర్శించినరీతి నగపడు ప్రకటనపత్రిక నిందుఁ ముద్రించినాఁడను, ఈనాటకమాడనిచ్ఛయించువారు దానినిఁజూచి తమయిష్టానుసారముగ ననుకూలమురీతి రంగములు హెచ్చుతగ్గులు చేసికొననగును.

(10) తురకవాఁడగు పటాణీనోట సంస్కృతపదజటిలములగు వాక్యములువచ్చునా? హిందువుల వర్ణనలకు సామాన్యముగనుండు "ఇంద్రాయుధము అష్టదిక్పాలకులు" మొదలగు వర్ణనలు తురకలనోట వచ్చునా? యని కొందఱాక్షేపింతురు. ఇది తెనుఁగు నాటకము ఉత్తమపాత్రను ధరించినవాఁడు తురకవాఁడయినను వానికినుత్తమ భాషయ వాడవలెనని నా తాత్పర్యము. "లోకోభిన్నరుచిః" యనియున్నది కావున ననేకులనేక తాత్పర్యంబులీ విషయంబునఁ బూనుదురు.

ఈనాటక విషయంబున నే వ్రాయఁదగిన్న విశేషాంశములేమియు లేవు కావునఁ బెద్దలకువందనం బిడి, విరమించు.

విధేయుఁడు,

కోలాచలం శ్రీనివాసరావు.

ARGUMENT.

The story concerns the fall of the Vizianugger kingdom. The kingdom reached its zenith of glory during the famous Kristna Deva Raja's life time. As he died issueless, his 2nd brother Achuta Raj ascended the throne, who reigned for some time and died leaving an infant son. At this time the state minister, an avaricious scoundrel poisoned the infant and tried to usurp the throne and being thwarted by the poligars, in a fit of vengeance, set fire to the capital. Now it is, that many of the palaces and costly state buildings were burnt down and above all, the collection of ages and the pride of the Andhra Sovereigns,—the palace Library was consumed to ashes. The rogue committed suicide. Rama Raj the son-in-law of the Krishna Raj was elected regent, an infant son of the 3rd brother of Krishna Raj being placed upon the throne. It was during Rama Raja's reign, the Bhamini Sultans united, and in the Battle of Tallikota 1564, the Hindu armies were treacherously betrayed and Rama Raj slain by one of his Mussulman captains and then followed plunder and devastation unparalleled in History.

Act. I.

THE FIRST STROKE OF MISFORTUNE.

Scene—1. The conversation between Saraswati, Lutchmi and Kalaratri.

Scene—2. The council of the feudatory chiefs of the Andhra kingdom with its state minister Salakam Timmayya at the head. They are met to discuss as to who best would be able to fill up the regal vacancy caused by Achuta Raja's death. First S. Timmayya proposes that the deceased's infant son should be placed upon the throne. Then Ram Raj, son-in-law of the famous Krishna Raj, gets up and advises that Ranga Raj, the uncle of the infant, should be crowned urging as his reasons, the turbulent spirit of the times and the Mussulman danger. S. Timmayya insults Ram Raj and asserts no fear of invasion would compel him to change the line of descent. The other chiefs follow suit. So Rama Raja being disgusted, retires to

Adoni warning the chiefs that evil would befall them. After the feudatory chiefs retire, the wily minister S. Timmayya plans to poison the infant and thus to ascend the throne himself.

Scene—3. The infant Raja's bed chamber—The minister bribes one of the watchers to poison the infant—The rascal when the Raja requires some drink, gives him the poisoned one (This Scene is not written in the book)

Scene—4. The fellow watcher of the murderer reveals the horrible secret to a Brahmin.

Scene—5. The council of chiefs meets again at the unexpected death of their infant Raja. They learn to their horror that the minister was aspiring for the throne and was even ready to turn a renegade. Just then the Brahmin arrives and informs them about the watcher's secret. The murderer is arrested and is made to blurt out the truth on pain of death. Indignant beyond all bounds, the Polygars, feeling the want of a guiding spirit to crush the formidable minister, resolve to send for Rama Raja who had fore warned them.

Scene—6. The minister learning that Ram Raja had arrived from Adoni and that all the chiefs had determined to flay him alive, in a fit of beastly vengeance sets fire to the capital and commits suicide by rushing into the flames.

Act II.

THE FATAL WEAKNESS OF RAM RAJA.

Scene—1. Bazaar scene in Vizianugger—Pathan Rustum the illegitimate son of Raja on his way from Bijapur to the Hindu Court, is mortified to hear Rama Raja's triumphs over the Mussulmans sung every where. Being a bigoted Muhammadan in his spirit, he takes an oath to ever strive for the destruction of the Hindu Kingdom.

Scene—2. Rama Raja in his antechamber—Pathan Rustum who had already been entertained as one of the captains of the Hindu Army (as the father had recognised the son without the latter's knowledge) informs that a

messenger from Mudagal was awaiting orders. He is ordered to be brought in. The messenger comes in, bringing the daughter of the Nawab of Mudagal as a captive and as an addition to Rama Raja's Zenana. The lady whose name is Ashabi is ordered to be unveiled whereon she upbraids Rama Raja for his want of chivalry. Just as Rama Raja was getting into a fury, his wife is announced whereupon the captain and the courier retire. The wife of Rama Raja Tirumalamba by name, learns Ashabi's story and prevails upon her lord to allow her to take Ashabi under her protection.

Scene—3. *GARDEN*—Ashabi, a captive in the Hindu Court is found bemoaning her fate in the palace Gardens—Pathan Rustum who had been smitten by her beauty when she was unveiled, contrives to find her in her retreat, promises to work for her delivery, reveals his set purpose of working for the ruin of the Hindu kingdom and thus wins her hand. They are interrupted by a call from inside whereon Ashabi exits and the Pathan resolves to go to Bijapur and incite the Bahmini Sultans to unite against the Hindu Raj

Act III.

THE MUHAMMADANS UNITE.

Scene—1. The Bijapur Court—Two of the Bahmini Sultans are discussing over their affairs. The Pathan arrives, seemingly escorting a singer from the Hindu Court, and avails himself of the occasion to promise the Sultans that he would throw over the Hindu cause at a critical juncture, if only Sultans should unite and declare war. War is declared against the Hindu Raj.

Scene—2. The Pathan goes to his mother's house in Bijapur and during the course of conversation learns, much to his horror and dismay, that the Hindu king Rama Raja was his own illegitimate father.

Act IV.

BATTLE OF TALLIKOTA.

Scene—1. Rama Raja's wife Tirumalamba is seen fretting over her evil dreams. Rama Raja arrives and informs about the preparations he was making to cut the

beseiging Mahammadan army. The wife informs her lord of her dreams and requests him to stay within the Fort gates. Rama Raja resents the advice and declares that he would never be a coward.

Scene—2. Pathan who has come back from Bijapur is seen wandering aimlessly in the palace garden. He is sorely perplexed at the turn of affairs. Between his set purpose and himself there has arisen a formidable obstacle, viz, his illegitimate father Rama Raj. Ashabi finds him in this troubled condition and tries to revive the sririts of her hero. But Rustum dreads to kill his own father whatever he may be. Then the resourceful girl tries the most successful feminine weapon (i.e) she feigns to commit suicide. And the love-lost Pathan is brought round to his original purpose.

Scene—3. Hindu war—council—Rama Raj, not knowing the Pathan's intended treachery, appoints him as the Commander-in-chief of the Hindu army.

Act V.

THE FORGOTTEN EMPIRE.

Scene—1. Temple of Parvati within the Fort :—

Tirumalamba, Rama Raja's wife is found praying for her husband's success. She is thus surprised by a band of the victorious Mahammadans. When violence was about to be used, Ashabi arrives and uses her influence with the Mahammadan Army to let her go. Tirumalamba highly grateful is helped by her former protege to leave the Fort— (A scene very highly pathetic).

Scene—2. Sarasvati and Lutchmi take leave of India and go to Europe with the determination to bring English people to conquer Mahammadans and thus disappoint the wishes of Kalaratri.

Scene—3. Bhamini Sultans meet in Kamalapur and hear how their army distroyed Vizianugger. They hear also the history of the biggest diamond found in the Raja's palace.

Scene—4. Pathan Rustum turns mad and conscience-smitten He shoots Ashabi dead and commits suicide.

(This tragic end is changed in the book.)

ఈనాటకమునందలి ముఖ్యపాత్రలు.

రామరాజు. = కృష్ణదేవరాయని అల్లుడు.
పలకముతిమ్మయ్య. = మంత్రి.
వేంకటరాజు. = రామరాజు తమ్ముడు.
తిమ్మప్పనాయక.
గోపానాయక.
లేపప్పనాయక్.
నరవరనాయక్. = సామంతప్రభువులు.
చిన్నప్పనాయక్.
వాజప్పనాయక్.
ఆదప్పనాయక్.
వ్యాసశాస్త్రులు. = బ్రాహ్మణుడు.
నాగోజి.
సుబ్బోజి. = భటులు.
పఠాణిరుస్తుం. = సేనాధిపతి.
అలీఆదిల్‌షా. = బీజాపూరు సుల్తాను.
కూలికుతుబ్‌షా. = గోలగొండ సుల్తాను.
బరీదుషా. = బీదరు సుల్తాను.
హుశేనిజాంషా. = అహమదునగరు సుల్తాను.
యజ్ఞసోమయాజి. = బ్రాహ్మణుడు.
సంగీతపాఠకులు, తందనాన పాటలవారు, భటులు, సేన, వైశ్యులు.

స్త్రీలు.

సరస్వతి. = విద్యాధిదేవత.
భార్గవి. = సంపదాధిదేవత
కాళరాత్రి. = అనర్థాధిదేవత.
తిరుమలాంబ = రామరాజు భార్య.
ఆషాబి. = మదగల్లు నవాబు బిడ్డ.
మహాబూబ్‌బీబి. = పఠాణి తల్లి.
కమలా[illegible]. = తిరుమలాంబ దాసి.

శ్రీ

రామరాజు చరిత్రము.

(కర్ణాటకరాజ్య నాశనము.)

ప్రథమాంకము.

నాంది.

సూత్రధారుఁడు.—

శా॥ శ్రీరాజిల్లఁగ నాంధ్రభూవిభులఁగూర్మిన్బెంచి సంపన్నతా
ధారుల్ భూరియశోవిశారదులు సత్త్వశ్రీ నిధుల్ నిత్యదా
నారంభుల్ వరవీరులాజినని పేరందించె నే దేవుఁడా
శ్రీరాగుండిడు మాకునెన్నఁడును సుశ్రీసౌఖ్యదీర్ఘాయువుల్॥

(అని పుష్పములు వెదజల్లి.)

సీ॥ శ్రీదేవి యెచట నాశ్రితకల్పవల్లియై। బంగారువాన నొసంగెఁగరుణ।
మాధవు లెచ్చోట మానవకోటిని మాధవులఁగఁజేసి మనిచి రిలను॥
బుక్కరాయాదులు పూజ్యులై యెచ్చోట। రాజ్య మేలిరి రమా రాజ్యమనఁగ॥
రాయలవారి కర్ణాట రాజ్యంబని। రాణించి మించె నే రాష్ట్రమవని॥
గీ॥ అట్టి విద్యామహాక్షేత్రమందు నేఁడు। రామరాజ్యంబుగానేలె రామరాజు
వారి చరితంబు నాటకాధారముగను జేసెఁ గోలాచల శ్రీనివాసుఁడెలమి॥

(నిష్క్రమము.)

ప్రథమాంకము.—ప్రథమరంగము.

—* సరస్వతి, భార్గవి, దుర్గ. *—

సరస్వతి.—(స్వగతము) అకటా! ఎంత కష్టపడి యీ విరూపాక్షక్షేత్రమును విద్యాక్షేత్రంబుఁ జేయ యత్నించితిని. ఫలించెనని మోద మందితి. అంతలోనే యెచ్చటనుండియో పిడుగు పడినట్లు లక్ష్మి

వచ్చి యీ దేశమాక్రమించెను. ధనమదాంధతచే జనులు విఱ్ఱవీగుచున్నవారు, ఏమిసేయుదు?

—✻ ద్విపద. ✻—

ఘోరాటవినిఁ బోలి కుందుచు నున్న
యీ రాష్ట్రమునుఁ జూచి యెలమిఁ బెంచితిని-
మూధకాచార్యుల - మమత రప్పించి
యీ ధర విద్యల - నింపొందఁజేసి
యెదురెందులేదని - యెన్నుచు మదిని
ముదమంద మెచ్చితి - యుచ్చటగాను,
ధరఁ గీర్తిఁగాంచు స - త్క్రవులను గూర్చి
సురపురికిని యిది - సాటియై మించఁ
జేసితి నదియెల్లఁ - జెడుకాలమయ్యె,
వాసియు వన్నెయుఁ - బాసెడికాల
మాసన్న మాయెనా - యక్కటా నేఁడు!
మాకునే విప్రుల - మహిమ యీనాఁడు!
కళలున్న తలమునఁ - గలిమి చేరినను
నిలయావు గళఁని - వెఱచుచునుంటి
ఎప్పుడో యెన్నఁడో - యెచటనో చేరి.
ముప్పుఁదేనున్నది - మగుద యాలక్ష్మి:—

ఏమి సేయనగును? ఇంతటినుండి నాదేశము వదలి పోనగునని నా యత్నను వేఁడుకొనియెద. ఆ లోకమాత యెచటనున్నదో వెదకెద:—(అనుచు దూరమున నుండును.)

భార్గవి ప్రవేశము.

భార్గవి.—ఏమీ? ఎంతకష్టపడినను నడుగంటినవేళ నడుగంటఁ జేయుట కష్టతమముగదా! ప్రారంభముననే నేనీ ప్రదేశము చేరినప్పుడెచటి-

జూచిన వేద ఘోషమై యుండెనుగదా? ఇప్పుడు నా మహిమ చే నెచటఁ జూచినను మదన ఘోషమై చెలంగుచున్నది. నా కీర్తికి నేద్దిసమము?

— ద్విపద. —

“ శ్రుతుల పాఠముల విశ్రుతులయి వెలయు
“ మతిమంతులను వెఱమతులఁ బట్టించి
“ స్మృతుల మార్గములెల్లఁ జెఱచి చెండాడి
“ హితనీతి పథముల నీఁగఁ జేసితిని
“ రాజసేవకు ద్విజరాజులు దిగిరి.
“ రాజులు రతిరాజు రౌతులై మనిరి.
“ కోమటులెల్లరు కూటికై ధనము
“ ప్రేమగా దాఁచుచుఁ బ్రియమందినారు.
“ పాదజులెల్లరిం పారఁగా సిరుల
“ బ్రోదినిక్కుచు మీటి భువి మనినారు.
“ ఎలనాగలెల్ల నే నెచటఁ జూచినను
“ కలిమికేఁ దావులై కైసేసినారు.
“ ఎచ్చటఁ జూచిన నింతులగుములు
“ ముచ్చట లాడుచు ముదమందినారు.
“ ఈ లోకజనుల ధనేష హెచ్చించి
“ శ్రీ లోలురఁగఁ జేసి చెలువొందు నాకు
“ సరిలేరు మఱియేరు జగతిలో నేను
“ వరమహా లక్ష్మినై వహికెక్కినాను.

ఇదికదా నామహిమ! నన్నుఁగాదని కొందఱు ఛాందసులు విద్య ముఖ్యమని యెంచి యనవరతము దానినే చింతనచేయుచున్నారు.

యట్టి వారిపై నా పదధూళియైనఁ బడనీను. ఒకవేళ నదృష్టవశమున వారివశనైతినేని సర్వప్రయత్నంబుల వారి నెడఁబాయ యత్నింతును. అత్తమనినంతవణఁకుఁ గోడలు నిక్కనగునే? అయిన నా కోడలు సరస్వతి యిపుడేపని చేయుచున్నదియో చూచివచ్చెద. (దూరమున సంచరించుచు సరస్వతినిఁజూచును.)

సరస్వతి.—(లక్ష్మికి నమస్కరించి) అత్తా! యెన్ని దినంబులకు మిముఁ జూచు భాగ్యముగంటిని!

లక్ష్మి.—అవునమ్మా! విద్యాతిశయంబుచే నిక్కి నీవు ననుఁజూడరావని యెంచి నేనే నినుఁ జూడవచ్చితిని.

సరస్వతి.—అత్తా! నేనెంత? నావిద్యయననెంత? నీవున్నచోట నేనడఁగి యుండ వలసినదేగదా?

లక్ష్మి.—ఇది పూర్వకాలపు మాటలు. అత్తను రూపుమాప నిప్పటి కోడండ్రు ప్రయత్నించుచుందురు గదా?

సరస్వతి.—ఎవరో యొకరటు జేసిన గోడండ్రందఱు దూషణీయులగుదురా?

లక్ష్మి.—కాలస్థితి నేఁబలికితినిగాని నీవిషయముకాదు,

సరస్వతి.—అత్తా! మీయక్క జ్యేష్ఠాదేవి బహుదినములుగ మిముఁ జూడవచ్చినట్టులేదు, ఏల?

లక్ష్మి.—కోడలా! అది రానిదే మేలు. చిన్నతనముననే యది దుర్మార్గురాలని యెంచి నా తలిదండ్రులు బహుమునిఖించుచుండిరి. ఇప్పుడో యది ముదిరిన కూళిరాత్తు రాలైనది. దానిచింత మనకేల రమ్ము. ఈప్రాంత్యమున నుండు రమ్యస్థానములను జూచివత్తము

సరస్వతి.—అంవిది (దూరముపోయి యుందురు)

కాళరాత్రి ప్రవేశము.

కాళరాత్రి.—ఏమీ! ఈ రాజ్య మింతటి సౌభాగ్యమున విఱ్ఱవీగుచున్నదియే? దీని జూచినంతటి నుండి నా మానసము కళవళ పడుచున్నయది. ఇచట నెచట జూచినను రత్నఖచిత రాజమందిరములు. గగనమంటు గోపురములు. చూపునకెత్తైన మేడలు, నవరత్న కోటులతో నిండిన బాటలు. ఫలభరితమైన తోటలు. రిపు కోటిని గీటడంచు కోటలు. మాటలచే బృహస్పతినైన నోహటించు వాచాటులు. ఔరా- ఇట్టి రాజ్యము నేలక పాడుపడిన రాష్ట్రమేలిన ప్రయోజనంబేమి? ఎటులనైన నీ రాజ్యము సాధింపవలెను. నా చెల్లెలు భార్గవి నాకు మార్గము జూపినది. లక్ష్మీదేవిగదా జ్యేష్ఠాదేవికి దోవనుజూపు చెలిగానుండును. నా చెల్లెలీరాజ్యమున నున్నదని విన్నాను. పోయిచూచివచ్చెద. (అనుచుఁ బోవును)

(సరస్వతి, భార్గవి, కాళరాత్రుల, ప్రవేశము.)

కాళరాత్రి.—(సరస్వతి భార్గవులను జూచి) ఓహో! అత్త కోడండ్రుగలసి ముచ్చటగా మాటలాడుచున్నవారే! ఇది సంతోషము.

భార్గవి.—అక్కా! ఎపుడు వచ్చితివి?

కాళ.—చెల్లెలా! ఇపుడే వచ్చితిని. నీ కోడలు సైతమిచటనే నీ వద్దనే యున్నదియే!

సరస్వతి.—అవునమ్మా. కాళరాత్రీ! బహు దినములుగ నాయత్తగారిని జూచిరావలెనని ప్రయత్నించితిని. కార్య బాహుళ్యముచే నది సంఘటింపదాయె. కావుననే నా యత్తగారు నాపై మమతచే నను జూడవచ్చినారు.

కాళ.—అవునమ్మా. నీవు విద్యావంతురాలవు కావున అత్తపై మన
సున నెంత క్రోధముండనీ దానిందాచి అంతఃకరుణ యుట్టి పశు
లాగు చమత్కారమున మాటలాడెదవు. మేము మోటులముగా
న యున్నది యున్నట్టు లాడుచున్నాము.

సరస్వతి:—ఏమమ్మా? అటుల మాటలాడెదవు? అత్తగారి పైన నాకేమి
కోపము? నీవు వచ్చి లేని కలంతలు పెంచెదవా యేమి?

కాళ.—ఏమమ్మా అటు మాటలాడెదవు? కలంతలు కలిగింప వచ్చునదే
నా నాకార్యము? నీ అత్త యున్నచోట నీ మహిమ చెల్లదని నీ వెప
రితో నాడితివి కాన లేదా? నీ అత్తగారి యెదుట నిష్ఠురపు మాటలాడి
న మాత్రాన నీ మచ్చిక యామెపై హెచ్చునా? ఉన్నది యున్న
ట్టాడిన నుండిన యూరచ్చి కాదనునది నిజమయ్యె. మంచిగట్టిదానవే!

లక్ష్మి—అక్కా! కాలుంచిన తోడనే కలహమునకుంగాలు ద్రొవ్వుట సరి
కాదు. అట్టి మాటలాడకు. అత్త కోడండ్రు గృహములో నెంతకల
హించినను మమతలు పోవునా? సంబంధములు పోవునా?

కాళ.—సమయము దొరకినప్పుడొకరొకరి నెటుల చంపవలెనను య
త్నములో నుండినను మీరిపుడు నా యెదుట నిట్టి మాటలాడు
చున్నారు. నేనే పరాయిదాననైతిని. మంచి మాయకాతెలు మీరు.
కావుననే ప్రపంచమున మనినారు.

సరస్వతి—(కోపమున) కాళరాత్రి? నిన్నిచటకి రమ్మని పిలిపించిన
వారెవరు? పిలువని పేరంటమునకువచ్చి కలహములు పెంచుట సరి
యేనా?

కాళ—పిలువని పేరంటమునకు వచ్చిన దాననా? యేమి కారుకూత
లు కూసెదవు? విద్యా సంపద యున్నదని యింతపొడిసి పాటేల్లకే?

సరస్వతి.—మితిమించి మాటలాడకు. నిన్ను నీవు దెలిసికొని మాటలాడుము.

భార్గవి.—అక్కా! నీవు వచ్చినవేళ మంచిది కాదు. ఇప్పుడు నీ దేశమునకు వెళ్లుము.

కాళరాత్రి.—(కినిసి) అవునే! నీకు సైతము యింతగర్వము వచ్చెనా? రాక రాక అక్క వచ్చెనని ఆరామి జూపక కోడలితో గూడి పోరనారంభించితివిగదా! ఈ దేశములో మీరిరువురు కాలూని యుండుట చూచెద.

(పోవును).

భార్గవి.—సరస్వతీ! చూచితివా మాయక్కగారి ప్రభావము? అది యనివంత పనిచేయు జగజంత కావున నీవు హెచ్చరికగ నుండవలెను. నేనును నేమరక కొన్నిదినంబులిచట నుండెదను. (నిష్క్రమము).

ద్వితీయరంగము—రామరాజు సభా మందిరంబు.

(సలకము తిమ్మరాజు రామరాజు వేంకటరాజు.)

స॥ తి॥—(రామరాయనిం జూచి) అన్నా! మనరాజైన అచ్యుతరాయలవారి మరణమునకుం బురిజను లెల్లరు బరితపించుచున్నవారు. వారిం గూడి మనము వ్యసనపడుచుం గార్య విచారంబు చేయకున్న రాజ్యమెటు నిర్వహింపనగును? కావున మనమీవ్యసనంబు మాని కర్తవ్యంబు విచారింతము. కర్ణాటక రాజ్యలక్ష్మిని నార్జించి యీస్థానమున స్థిరపరచిన నరసరాయలవారి గర్భవాసమున జనించిన వారిలో కృష్ణదేవరాయలవారు సత్కీర్తిం బొంది తురుష్కుల ప్రాణములు బొందితో బాపి సత్పదవి నందిరి. వారికి బుత్రసంపద లేనందున వారి యనంతరము వారి యనుజులయిన యచ్చ్యుతరాయలవారు

పట్టాభిషిక్తు లైరిగదా? అచ్యుతరాయల వారికిం బుత్రుడు వేంకట రాయఁడను బాలుఁడున్నవాఁడు. వానికిఁ బట్టంబు గట్టుట ప్రస్తుత కర్తవ్యంబు.

రామరాజు.— ఏమీ! తిమ్మరాజు! అటుల పలికెదవు? నరసరాయల గర్భమున బుట్టినవారిలో నచ్యుత కృష్ణరాయల వారు పట్టార్హులైరి కదా? వారి గర్భమున బుట్టిన శ్రీ రంగరాయలవారేల పట్ట పదస్థులు కారాదు? కృష్ణదేవరాయలతోఁ గూడి యీ రంగరాజు యుమ్మటూరు, శివసముద్రము, శ్రీరంగపట్టణము మొదలగు దుర్గములను బట్టడా? గంగవంశ రాజుల నోడించి మైసూరి రాజ్యంబును లోఁగొనడా? వేలూరు, చిత్తూరు, కాళహస్తి, చోళ, పాండ్య, చేర రాజుల జయించి కప్పములు తీయఁడా? ఉత్కల, కళింగ, వేగి, విదర్భ దేశముల జయించి జయధ్వజముల నచట నిలుపఁడా! కొండవీడు దేశమున కూలీ కుతుబ్షా సుల్తాను ఖానులతో యుద్ధము తటస్థించి నపుడు తన ప్రాణమునైనను త్యజించి రణరంగమున నిలిచి శత్రువుల నోడించిన ధీరుఁడు రంగరాయఁడు కాడా? ఇట్టి రంగరాయలను కాదని బాలుఁడగు వేంకటరాయనికి బట్టము గట్టుట యనుచితము. దీనినుండి మన శ్రీరంగరాయలవారి ద్వేషమునకుఁ గారణంబగును గాని వేఱొక లాభంబు గలుగదు. మనశత్రువులైన తురుష్కులు తల యెత్తుటకుఁ గారణంబగును.

మ॥ సరికాదీ విధమాలకింపుడు మహా సంక్షోభముం గల్గు! శ్రీ
కరమై రాజిలు రాజ్యమందు రిపు సంఘం బెల్లెడన్ మించి కా!
వరమెచ్చన్ కలహంబు వెంచమను గదా? భాసిల్లు రాష్ట్రంబు సు
స్థిర సౌభాగ్యతచే జెలంగు విధముం జేయన్ గదా మించెడిన్.

వెంకటరాజు.— తిమ్మయ్యగారు? మన రామరాజు వచించినది మనకు క్షేమకరంబని దెలియుడి.

స॥ తి॥—రామరాజా! నీదుర్బుద్ధి నేఁడెలిసితి. నీ చిన్నమామయయిన శ్రీరంగరాయల వారిపై నీకుంగల యభిమానమున నిటు పలుకుచున్నావు. బాలుఁడగు వేంకటరాయలకుఁ దనతండ్రి పదవి నిచ్చుటకు నే యటంకమున్నది? ఇది న్యాయశాస్త్రసమ్మతము గాదా? ఇక శత్రువులభయ మచ్చరించి ననులోఁగొనఁ జూచెదవా? నాబలము ముందు శత్రుబలమన నెంత?

ఉ॥ ఆజిని శత్రురాజిఁ దెగటార్పఁగ నెన్నఁడు కాలమబ్బునో?
రాజులరాజమాన్యతను రాణఁ జెలంగఁగఁ గందు మెప్పుడో?
పూజితవైభవిన్ యశమపూర్వగతిన్ లభియించు నెన్నఁడో॥
యోజనటంచుఁ గాచుకొని యుందురు నాదు సమస్తసేనయున్.

ఇట్టి నా సరసనా నీవు పరరాజభీతి గల్పించుట? నా రాష్ట్రమగు చోళమండలము, నాగపట్టణము, తంజావురి, దేవిపట్టణము, తిరుకోవేలూరు మొదలగు దేశములనుండి సేననురప్పించి రాజ్యము సురక్షితముగ నుంచెద. వలయునేని నీవునిచట నుండక నీదగు ఆదవాని మండలమునకుఁ బోయి పరరాజులతోఁ గూడుము. నాకేభీతియుఁ గలుగదు.

తిమ్మప్పనాయక్.—తిమ్మయ్యా మంత్రీ! చక్కఁగా వచించితివి. కర్ణాటక రాజ్యమునకు రిపుకంటకమా? లక్ష్మీదేవికి దారిద్ర్యమా? వెడఁగుమాటలివి. ఈ రామరాజు తనచిన్నమామ పక్షమూని యీరీతిఁ బలుకుచున్నవాఁడు. ఉదయగిరి, కొండవీడు, పెనుగొండ, కనిగిరి, సిద్ధవటము మొదలగు నా దేశమునుండి సేనరప్పించిన నెట్టిరిపులైనను పటాపంచలై పాఱరా! రామరాజు దేశములో రెండుకక్షు లేర్పఱింపనిటు సేయుచున్నవాఁడని నాకుందోఁచెడు.

గోపనాయకుఁడు.—రిపుభయమనిన బీజాపూరు సుల్తానుల భయమే కదా? ఆరాష్ట్రపు మేరనానియుండు మండలము నేనేలుచుండ నన్నుగాదని శత్రువు లెటు మీరివత్తురు?

దేవప్పనాయకుఁడు.—వేంగాపుర దుర్గమున కధికారినై నేఁగాచియుండఁ దురుష్కులెటు కృష్ణదాఁటుదురు? కలలోని మాటలివి.

నరవర నా॥—మిమునెల్లర కాదని కానివారు మీఱివచ్చినచో విద్యానగర పరిసర ప్రదేశమున కధికారియయిన నేనుపంచుకొని నిద్రబోవుచుందునా? నాప్రతాపమున కేమి పురుగంటెనా?

చిన్నప్పనాయక్.—ఇచ్చకమునకు వచ్చిన మాటలెల్ల రామరాజాడుచున్నవాఁడు. కొచ్చి దేశమునందుండి లక్షలకొలది భటులనురప్పించి యీరాజ్యమునకుఁ గావలిగానుంచెద. ఎవరడ్డుపడుదురో చూచెద!

వాజప్పనాయక్.—పరరాజులీప్రాంత్యమును ద్రొక్కినచో ప్రాణములు బాయులాగున నా మళయాళ దేశమునుండి మాంత్రికుల రావించి రక్షఁగట్టించెద.

మల్లప్పనాయక్.—నారాజ్యమగు కోలారునుండి కొల్లలుగ కోటుల కొలది భటులనురప్పించి రిపుకోటి పాడవడఁగఁజేసెద.

ఆదెప్పనాయక్.—గుత్తి దుర్గమునకు నేనధికారకారిగఁ బ్రాణమున నుండ పరరాజులు విద్యానగరముదిక్కు తలయెత్తి చూతురా?

రామరాజు.—సామంత ప్రభువులారా! మీప్రతాపమును మీరే పొగడికొన్నఁ బ్రయోజనంబేమి? కష్టపడి లక్షల కొలది ప్రాణముల్లు నష్టపడి కృష్ణదేవరాయలవారార్జించిన రాయచూరు, ముదగల్లు కోటలను ఏడిల్‌షా, ఉమ్మదుషా, బరీదుషాలు ముట్టడించి స్వాధీనపఱచికొను సమయమున మీపౌరుషమెటు దాఁచియుంటిరి? త

మోహనపురాణి వలచినదని సమస్తధనంబును దారవోసి యీధరణిలో సురపురమని వన్నెగని వాసికెక్కి సొబగులచే గులికెడిలాగున కృష్ణదేవరాయలు కట్టించిన నాగలాపురముం దురుష్కులు ముట్టడించి కట్టడములఁగూల్చి గోడలఁజీల్చి దేవాలయములను లయమొనర్చి హింమాసుందరులను చెఱగొన్న తఱి మీ బాహుబలమేగు హాలోదాఁగెను? మీస్త్రీలను సుల్తానులు తమలంజలుగఁగొని పోవుతఱి వారికి లంచమిచ్చి పంపితిరే. ఆనాఁడు మీవాఁడితనము పూడియుండెనా? ఈసలకముతిమ్మయ్యగారచ్యుతరాయలవారికి మంత్రులైయుండికదా యిన్నిపనులొనరించిరి? ఇట్టిపనులు యికముందెన్ని యొనర్ప నెసరు పెట్టినారో? మీరిందఱేకమత్యముగ నుండునపుడు నేఁజేయునదే మున్నది?

సీ॥ ఉత్కలాధిపుఁడెత్తి యొత్తివచ్చిననాఁడు మెత్తురనన్న మీచిత్తమునను
గంగవంశపురాజులం గుగాగుమిగూడి మలచిననాఁడు నన్న అవరెండు
లగ్గకెక్కి తురుష్కులెన్న కొపుననను తలఁదన్నునాఁడు మీచలమువిడుదా
సమ్మూహకలహమ్ము సంభవించినవేళ స్మరియింతురెవనన్న సరియటంచు.

తే॥ గర్వపూరితులయి మేనుగానకిటుల।
మనసునను వచ్చురీతిని మాటలాడు।
మిమ్ము చెనకంగఁ బోలదు మీదుమించి
కాన నేఁబోయివచ్చెదఁ గరుణఁగనుఁడి॥

నామండలంబైన యాదవేసికి నేఁబోయివచ్చెద.

ంకట్టరాజు.—అన్నా! ఈపలుపలు పలుగురేకమై పలువిధముల రాజ్యమునుబాధింప యత్నించుచున్నారు. దుష్టుల సామీప్యమైనసుంట నర్హముకాదు. కావున నిచట నొకక్షణమైన నిలువక ఆదవానికి బోవుదమురమ్ము. (నిష్క్రమింతురు.)

స॥ తి.॥—(స్వగతము) శనివదలెను. (సభ్యులఁజూచి) సోదరులారా? గర్వపూరితుఁడయి వీఁడాడిన ప్రల్లదంపుఁబలుకులు మీరు వీనులార వింటిరిగదా? తననుండియే సమస్తము జరుగుచున్నదని వీనికి నాపాదమస్తకము గర్వము నిండినది. కృష్ణదేవరాయలు విచారింపక తనకూఁతురును వీనికిచ్చి వివాహమొనరించినది యొకతప్పు. గోలకొండ నబాబగు కుతుబ్షావద్ద వీఁడు సేనానియై బీజాపూరు సుల్తానును నోడించినందు నగదా వినిని నబాబు తనదేశమునుండి తరిమెను? వలదనినను కృష్ణదేవరాయలు వీనినివద్దకుఁదీసిరి.

చం॥ నలఁకువలుంచి రాజ్యమున స్వైశ్చరరీతిని బాధపెట్టగాఁ
దలఁచెడిదుష్టులాధముఁడు తానయి వీడెను మృత్యు. మేలయెన్।
వె. యఁగ వెంకటాద్రికిని వేగమె పట్టము నేఁడెకట్ట మీ।
రలయక చేయుఁడయ్య శుభమయ్యెడి దేశజనాళికెంతయున్.

సోదరులారా! మీరీదినంబుననే మన వేంకటరాయలవారికిఁ బట్టముగట్టయత్నించుడి. ఆలస్యమీవిషయమున విషముగఁ బరిణమించును. త్వరితముగఁబొండు.

ప్రభువులు.—మంచిదండీ. పోయిసర్వము సిద్ధపఱచెదము.

(ప్రభువులనిష్క్రమము.)

స॥ తిమ్మయ్య.— ఈరామరాజు నన్నెల్లపుడు నెదిరించుచుండును. వీనిబాధతప్పినది. మేడింటికెనిపీడ తప్పినట్టాయెను. ఇంక నామాటకు బదులిడువారులేరు. నాసంకల్పమీడేరు సమయము సమీపించినది. బాలునకుఁ బట్టముగట్టినమాత్రాన నాయధికారమున్న కొదువరాదుగదా? పిల్లవాని ప్రాణంబు తీయుటెంతటిపని? అటుపవంగర్ణాటక రాజ్యమునకు రాజును నేనగుదునుగదా? ఇందుదోషమియులేదుగదా? ఈసంస్థానపు రాజులు మున్నెనాకు వశ్యులు

వ్రాసి తిద్దపెట్టినారు. ప్రారంభమున నీదేశము బుక్కరాయాదు లగు యాదవసంతతిజులదికదా? అది యెటులీతుత్రియరాజుల వశమాయెను? ఓరగల్లునుండి తెలుగున్నడి యాదవరాజులవద్ద మంత్రులుగాఁ జేరి సమయమునిరీక్షించి సాళువనరసింహరాజు విజయనగర రాజ్యమాక్రమించి మించెనుగదా? అటుల నేనేల రాజ్యమాక్రమింపఁగూడదు? సమయము వేచి బాలకుఁడగు రాజునుజంపి రాజుగా రాజ్యమేలెద. ఈమాటలిపుడేల? కర్తవ్యకార్యంబు విచారించుకొనియెద.

ప్రథమాంకము తృతీయరంగము.

విద్యానగరము.

బ్రాహ్మణుఁడు, నాగోజీ.

బ్రా॥ సీ॥ చెక్కుగీరినఁ బాలు చిలికెడుబాలుని, నేఁడూరుఁ జేబాధలిడెనొ? యకట!
ముద్దులుగులుకుచు, సుద్దులాడెడిబాలు, నేకఠినాత్ముఁడు నేఁచెనొక్కొ!
సరివారిసంగతి, సరసములాడెడి నకుమారు నెవండు చిక్కులిడెనొ?
ఆడుచునిద్రించి, వీడెఁబ్రాణంబయో, పాడాయెనీభాగ్యపట్టణంబు.
రామరాయల వచనము రామువాక్య
మయ్యెనేఁటికి. మంత్రిదురాత్మకుండు
పొగరుపోతయి మాకీచుఁబోలి. యకట
పిల్లవానిని వీఁడెపో పిలుకుమార్చె.

వచ్చునదిరానిమ్ము. నాకేమిభయము? నాప్రాణములు దీయునా? తీయనిమ్ము. నాప్రాణమొక్కటి పోయినఁగర్ణాటక రాజ్యంబు పోయినట్లాయెనా? నాకేభీతియులేదు. దురాత్ముఁడు సలకముమ్మయ్య కృత్యంబిది. సందేహములేదు.

నాగోజీ.—(ప్రవేశించి విప్రునిజూచి) ...నమోంచీ, శాస్త్రిలనాడు ..

బ్రాహ్మ.—వందనమొసరికిఁ గావలెనయా ... బాలుఁడు ... రాజ... రాత్రి నిదురించిన శయనమునైననే పెద్దనిద్రపోయినాఁడు.

నాగోజీ.—ఏమీ! ఏమీ! యెటులు?

బ్రా॥—రాజమందిరముం గట్టుకావలి కాచువానికి నీకీవార్త తెలియదా?

నాగోజీ.—తెలియదండీ తెలియదు- (కొంచుకయాలోచించి) అయ్యగారూ! నిన్న రెండవజామున నేఁగావలియుంటిని. మొదటిజామునఁ గావలియుంచిన వారిలో సుబ్బోజీ తన కావలి కాలమైనపిదప గృహమునకు వెళ్ళక యచటనె పరుండెను. వాఁడునిద్రించు కాలమందేమే మోకలవరించుచుండెను. వానికలవరింత యేమోయనియించుక నిలిచివింటిని. వాఁడు మంత్రివరులారా! ఈపొడి మనరాజునకు నీటిలోఁగలిపి త్రావింతునా? పాలలోవేసి త్రావింతునా? అని యాడెను. మరలనొకతూరి దొరగారూ! త్రావుటకుఁ బాలుదెత్తునా యనియాడెను. మరల దొరగారూ! కాలు సేతులు మేల యీరీతి కొట్టుకొనుచున్నారని యని యఱచిలేచెను. వానిఁగని యేమియీ కలవరింతయని నేనడుగ వాఁడు నాకుభయమయ్యెడి, గృహమునకుఁ బోయెదనని వెళ్లెను. నా కావలి కాలమైనతోడ నే నాయింటికి నేఁబోయితి. వానికలవరింత యేమియుండవచ్చును?

బ్రాహ్మణ.—ఏమియుండవచ్చునని యడిగెదవా? ఎంత తెలివితక్కువయం బ్రహ్మవునీవు? స్పష్టముగనున్న దే. సలకముత్తిమ్మయ్య కృత్యంబిది. నీవింత చెప్పక మునుపే నేనూహించియుంటిని. మంచిది. సామంత ప్రభువులందఱు గుమిగూడి యచటఁజేరినారు నా వెంటనీవు నచటికి రమ్ము.

నాగోజీ.—అయ్యా! నాపేరేల వెలితీసెదవు? ఎవరెటుగోలుపోయిన నాకువచ్చునదేమి?

బ్రా॥—నాగోజీ! నీవేటివాఁడవు? కాలానుసారము క్షత్రియ [illegible]

ము నైతము నీ గారామెనా? ఆదుర్మార్గమంత్రి దుష్కృత్యంబింతగాఁ జూచియు నోర్చితివా? నీవు క్షత్రియ పురుషుఁడవై దోవతికట్టుటకంటెను కోమటివాని గర్భమునఁబుట్టి చీరకట్టియుండిన బాగుగానుండెను.

నా. గో॥—ఏమయాం అటు మాటలాడెదవు? పౌరుషము తగ్గినని తలఁచితివా?. అది మాయందు కోఁబుట్టినది. నన్ను తో నేపోవుదు. సందియము లేదు. బలవంతునితో నేనొకఁడేమి సేయగలనని యెంచి యూరుకయున్నాడను. భీతి చేఁగాదు నేవినినవార్త యెవరడిగినను జెప్పెదను. రమ్ము.

బ్రా॥—అటుల యునరమ్ము. నిష్క్రమము.

ప్రథమాంకము తురీయరంగము.

గోపానాయక్, లేపప్పనాయక్, నరవరనాయక్, చిన్నప్పనాయక్ వాజప్పనాయక్, మల్లప్పనాయక్, ఆదెప్పనాయకులున్ను బ్రాహ్మణుఁడు, నాగోజి, సుబ్బోజి.

గోపా.—సోదరులారా. ఈరాజ్యము జనుల ఘోషయెంతని వినసగున్న? ఎంతని యోర్వనగును? ముల్లుతీసి కొఱ్ఱు మొత్తించికొన్న వారమైతిమి. రామరాజున్న మనకే యుపద్రవము దెచ్చునోయని భీతిలి నాఁడీ దుర్మార్గుఁడగు సలకముతిమ్మయకుఁ దోడ్పడితిమి. వీఁడు నిలువునదోచు బందెకాఁడుగానున్నాఁడు. వెలగలసొమ్ము ... ధని వీనికంటెదుటబడిన మానవుని మానధనప్రాణమ్ములు దీయువరకు వీనికి నిద్రపట్టదు. వారిని వీరిని హింసించుననేల? మనల ... బాధపెట్టుచున్నవాఁడో మీకును దెలిసిన విషయమేగదా? ఏదియెటులుండని నిన్నటిరాత్రి మనరాజుగారికి సంభవించిన విచారము

మ్మగు రహస్యమరణమునకు మూలకారణమ్ము విచారణీయమైయున్న దికదా? వీఁడు బీజాపూరు సుల్తానుతో కాగితపత్రములు జరుపుచున్నకతిఁ దోఁచెడి. మనమేమి సేయనగు? వీఁడు బలసంపన్నుఁడు. మాయలపుట్టినిల్లు.

వేంకన్న॥—ముఖ్యకతి మనము చచ్చిన వారింబలెఁబడియుండిన మనకొరకే కాదు దేశమునకే యుపద్రవము సంభవించు. వీనిఁ దొలఁగించు నుపాయంబు వెదకవలెను. వీఁడు మనరాజు మరణమువిని దుఃఖించినవానిభంగి నటించి యరాజకమగునని చింతించి తనకు రాజ్యసింహాసనంబు తానధిష్టింపవలెనని నేఁడువచించెను. ఎంతటిపనికి వీఁడె నరుపెట్టునో చూడుడి!

నరవర॥—ఏమి! ఏమి! ఈసింహాసనంబు దానధిష్టింప యత్నించుచున్నవాఁడా? నాముక్కున నూపిరి యున్నంతవరకు నట్టిపని సాగదు.

చిన్నప్ప॥—బీజాపూరు సుల్తానుకు నీరాజ్యమప్పగించి సామంత రాజుగాఁడా నేలవలెనని యున్నవాఁడని కింవదంతియున్నది. ఇదినిజముండునా?

రాజప్ప॥—అందునకు సందియమేమి? మనమందఱము గాజులు దొడుగుకొన్నవారని వీఁడు మములక్ష్యపెట్టడు. ఎట్టికార్యమునను మనము నాలోచింపడు, పైఁబడి పలుకరించినఁ బైఁబడవచ్చును. నిర్లక్ష్యముగ మాటలాడును.

ఎల్లప్ప॥—వానికండకావరమెల్లరకుఁ దెలిసినదియగదా? మనరాజుగారెటు[illegible] తాసువృత్తైరను విషయమిప్పుడు మనము కనిపెట్టవలెను.

[illegible]॥—ఎంతయాలోచించినను మార్గముదొరకకయున్నది. కీలించు వారకిన వారి వాఁకే దేశమునఁగాలుంచనటులఁ జేయించనగును.

(బ్రాహ్మణుఁడు, నాగోజి, ప్రవేశము.)

బ్రాహ్మణుఁడు.—ప్రవేశించుచు.

ఉ॥ వీడెను నేటికీభువిని వీరవరేణ్యులటంచుఁగీర్తిఁగా।
పాడిన బాహుజన్ములకుఁ బౌరుషమెల్లను. నారులైరయో!
పాడియె నూనె చేతుగను, బారెడుమీసలు బెంచితీఁడగా?
నాడువిధంబు నన్యలువలంగుగ గాజులు బూనఁజెల్లదే ?

క్షత్రియనారీ శిరోమణులారా! మీ మీభర్తలకు వీడి స్వేచ్ఛావిహార
లై కలకాలమ్ము మఱియుందురుగాత.

(అనుచు నిట్టూరుపువిడుచుచు గూర్చుండును.)

గోపా॥—(కినిసి లేచి) ఏమీ! విప్రోత్తమా! వినను దుస్సహమైన కఠిన
పుఁబలుకుల మమునెల్లరఁ గారించితివి. ప్రాణముతోనున్న క్షత్రియుని
వదలి పౌరుషముపోయెనా?

లేపప్ప॥—చీరలుగట్టునంతటి భీరువలైతిమే! గాజులుదొడుగునంతటి దుస్థి
తి మేమి తటస్థించెను? ఈవిప్రుఁడు మతివిభ్రమతఁజెందినాఁడా? క్షత్రి
నీయకులంబునఁ బుట్టినకారణంబున రాజదండనకు మీఱితిమని క్రొవ్వి
మాటలాడుచున్నాఁడా?

బ్రాహ్మణుఁడు.—(లేచి) మాటలు కోటలు దాఁటును. కార్యము కడచవ
టదనునది మీయందు సార్థకతఁజెందెను. నిన్నటిరాత్రి మనరాజుగా
రి ఘోరమరణంబునకుఁ గారణంబు మీకేరయినఁగనినారా? రాజుగా
—రికే యిట్టిదుర్మరణము సంభవించినచో బ్రాహ్మణస్త్రీ ప్రజులెవరు సు
క్షితముగ నెదపైఁజేయిడికొని నిద్రించెదరు?

పా॥—బ్రాహ్మణోత్తమా! నీవచనములు కాదనవారెవరు? క్షత్రి
యులనెల్లర దూషించిన కారణంబేమి?

బ్రాహ్మ॥—(కోపమున) ఆదురాత్ముఁడు మంత్రి మనరాజుగారికి విషమిప్పించి చంపినాఁడు. ఆపాపిని రూపుమాపక యోపికఁబూనియున్నవారేయని మిమునంతగా దూషించితిని.

ప్రభువులందఱు.—(లేచి) ఏమీ! ఏమీ! సలకముతిమ్మయగారింత పనిచేయించినారా? మీకెటుదెలిసెను?

బ్రాహ॥—ఈ నాగోజి మాటలచే నేనూహించితిని.

గోపా॥—(నాగోజినిచూచి) నాగోజీ! ఉన్నమాట యున్నటులఁ బలికి నీప్రాణములు గాపాడికొనుము.

నాగో॥—(స్వగతము. నాప్రాణముపైవచ్చెను) రాజులారా! సుబ్బోజియనువాని కలవరింతలువిని నేను రాజుగారి మరణంబునకుఁగారణంబు నిర్ధారించితిని నిజము మీరాసుబ్బోజిని విచారింపనగును.

గోపా॥—నాగోజీ! నీవు వైళమ్మె వెడలి సుబ్బోజిని నిచటికిఁ బిలిచికొనిరమ్ము.

నాగో॥—మహాప్రభూ! చిత్తము. నిష్క్రమము.

(నాగోజి, సుబ్బోజి, ప్రవేశము.)

గోపా॥—సుబ్బోజీ! నీవు పేదవాఁడవు. అయినను మానమర్యాదలకు నేమియుఁ గొఱఁతలేదు. నిన్నటిరాత్రి మనరాజుగారిసేవలో నీవేకదాయుండినది? ఆసమయమ్మున నేమిసంభవించెను? సకలముఁదాపక మాకుఁదెలుపుము.

సుబ్బో॥—రాజులారా! నాకేమియును దెలియదే?

గోపా॥—(నాగోజింజూచి) నాగోజీ! సుబ్బోజి తనకేమియుఁదెలియదని పలుకుచున్నవాఁడే? నీవేవానినడుగుము?

నాగో॥—ఏమోయి సుబ్బోజీ! నిన్న రాత్రి మొదటిజామున రాజమందిరమున నీవుగదా కావలియుండినది?

సుబ్బోజి.—అవునయా యుంటిని. రెండవజామున నీకప్పగించి నేనిద్రించితిని.

నాగో॥—నిద్రించినపుడు నీవు కలవరించుచు భయపడి లేవలేదా?

సుబ్బో॥—అవును. భయపడిలేచితిని.

నాగో॥—ఏమయా. ఈకల్లవరింతలని నేనినుప్రశ్నింపలేదా! అందునకు భయపడినానని బదులిడి నీవు నీగృహంబునకు వెళ్ళలేదా?

సుబ్బో—అవును. దానికేమి?

నాగో॥—నీ వేమి కలవరించినది నీకుజ్ఞప్తిలోనున్నదియా?

సుబ్బో॥—ఉన్నది. కాదు. కాదు. లేదు. లేదు. ఉండీయుండనట్లున్నది. లేదు.

నాగో॥—సుబ్బోజీ! ఏమి. అటు లవ్యస్థచిత్తుఁడంబలె మాటలాడెదవు?

సుబ్బో॥—అవునయా. ఏమేమో, యెటులెటులోయగుచున్నది. అసంగతి పైకి వచ్చినట్టగుచున్నది. మరల లోగానే మునుఁగుచున్నది. హా వచ్చెను. నిలు- నిలు అయ్యో! పోయెను. మునిఁగెను.

నా॥—సుబ్బోజీ! నేవినిన కొన్ని మాటలుచెప్పెదను, వానిని విని మిగత వార్త దెలుపుము.

సుబ్బోజి.—మంచిది! మంచిది? ఏదీ? ఏమంటిని?

నాగో॥—వినుము. నీవు ప్రారంభమున నాడినమాటలు. “మంత్రివరులారా! ఈపొడి మనరాజునకు నీటిలోఁగలిపి త్రావింతునా? పాలులో వేసి త్రావింతునా?” అనియంటివి. అవునా? ఈమాటలాడితివియా?

రామరాజు చరిత్రము.

సుబ్బోజి.—(ఏగాదిగఁజూచి) ముందు, ముందు, మఱియేమియాడితిని?

నాగోజి.—దొరగారూ! త్రావుటకు నీరు తెత్తునా? పాలు తేత్తునా? యని యాడితివి. నిజముగదా?

సుబ్బోజి.—ఏమయా! ఇదికలలోవార్తగ నగపడెడు. వెనుక యేమిజరిగెను?

నాగోజి.—దొరగారూ! కాలుసేతులేల యీరీతిఁగొట్టికొనుచున్నారని తెలిపితివి. ఇదియే నేవినినవార్త.

సుబ్బోజి.—(ఊరకవిచ్చవడినిలుచును.)

సేనానాయక.—సుబ్బోజి! ఉన్నదియున్నట్టు పలికెదవా? ఇపుడే నీ కంఠంబుద్రుంతునా?

సుబ్బోజి.—(గడగడవడఁకుచు) అయ్యో! రాజులారా! పిల్లలవానిని నన్నేలచంపెదరు? ప్రభువులమాటవినకుండిన భువిబ్రదుకుటెటుల?

సేనానాయక.—మీప్రభు వేమాటనీకుఁజెప్పెను. నీవేమొనరించితివి? తప్పుకొప్పుగించి ముప్పుదప్పించికొమ్ము.

సుబ్బోజి.—అయ్యో! నాగోజి పలికినదంతయునిజము. మన్త్రివరుండు మనరాజునకు నీటనైనను పాలుతోనైనను గలపి త్రావింపమని పొడి యొకటి యిచ్చెను. ఈవార్త వెలివడిన ననుఁ బ్రాణంబునఁదీయుదునని పలికెను. నేభయపడి యాపొడి మనరాజునకు నీటిలోఁద్రావించితిని. అది త్రావినక్షణముననే పరుపుపైఁబడి యించుక కాలుసేతులాకొట్టుకొనుచుఁబిదపఁ గదలియాడకపడెను. నేనును భీతిలి యెవరికి నీవార్త తెలుపరాదని నిద్రించితిని. రాత్రియంతయు నిద్రలోనదియే కలవరింతగనుండెను.

(అందఱును లేచి)—ఆదురాత్మునిఁ జంపవలెను- నఱకవలెను.

గోపానాయక—సోదరులారా! త్వరపడకుఁడి, మంత్రి బలసంపన్నుఁడు. సేన వానియాధీనమైనది. రామరాజు తప్ప మఱియెవరు వాని పొడవడఁగింపఁజాలరు. ఆనాఁడు మనమీదురాత్ముని పక్షమవలంబించితిమని విసికి చేయునదిలేక రామరాజు తనదేశమునకుం బోయెను నేఁడు మన మెల్లరము సాహాయ్యపడెదమని యిచ్చటిస్థితి మనము వ్రాసిపంపినచో రెండుఱెక్కలుగట్టికొని యేపటి దినంబుననే యిచ్చటికి వచ్చును. ఇప్పటిస్థితిలో రామరాజు వచ్చినాడని యీతిమ్మయ వినినంతనె వచ్చిన వానింబలె పడియుండును. ఇదినిజము. దీనికి మీరందఱు సమ్మతించెదరేని రామరాజు పేర నేననిన జాబు వ్రాసెద.

(అందఱు లేచి)—మంచిది- ఇప్పుడే వ్రాయుము.

గోపానాయకుఁడు—నే వ్రాసిపంపెదను. మనము వెళ్లుదము.

(నిష్క్రమణము.)

బ్రాహ్మణుఁడు.—(స్వగతము) నేననికొనినంతపని చేసితిని- [illegible]య్యెను.

(నిష్క్రమణము.)

పంచమరంగము.

సలకము తిమ్మయ్య మంత్రిమందిరము.

చం॥ అరయుచు నేనొనర్చిన ప్రయత్నము లెల్లను సఫలమాయెనా?
" గురుతరకష్టసాధ్యముగఁ గూర్చిన భాగ్యము [illegible]నా?
" ధరణిని నేలు ముచ్చటలు బంధనమయ్యెడి కాలమాయెనా?
" సిరి ననుఁ బాసిపోవుతఱి చేరెనా? [illegible]నా?

హా! ఎంతపని యొనర్పఁదలంచితి! అంతయు [illegible]! [illegible]సించితి-అయ్యో! నిశ్శంకతఁబూని, నిష్కళంకుఁడగు [illegible] పర్యంకమునఁ బెద్దనిదురపోవుఁగాగున విషమిప్పించితి. సామంతప్రభు

ప్రులు నాపైఁ బంతమూనిరని తెలిసి బీజాపూరుసుల్తానునకుఁ గర్ణాటక రాజ్యపట్టము గట్టి- సామంతరాజుగ నేనేల యత్నించితి. అయ్యో! ఆ తురుష్కనిర్భాగ్యుండు సమయమున రాఁడాయెను. నా పాలిటి మేడ న్రగహమేడవయిల్లు చొచ్చినటుల నా వైరి రామరాజీపట్టణము చేరెను. నన్నుఁ బట్టి పలువిధములఁ గట్టికొట్టి యవమానపఱచి నిట్టనిలువున నా చర్మ మొలిచి చంపవలెనని యత్నించినారఁట. అట్టి యవమానమును [illegible]మ్ము సహించుటకన్న నవమానము వేఱేమియున్నగలదా? స్వహస్త[illegible]మే యిట్టిసమయమున సరియని నాకుఁదోఁచెను. ఇది పాపమని [illegible]ంపవలెను? ఇహసుఖములంద నేనింతవఱకొనరించిన మ[illegible]పాతకములకంటె నిదిగొప్పపాతకమా? ఇఁక నాదారపుత్రాదుల [illegible] వారినిపుడే బీజాపూరు జేర్చెద. నా సంపద వారివెంబ[illegible]పెద. వారుసుఖముగ మనియుందురు. పిదప నేఁగోటలోఁ బ్రవేశించి, కలుపులుమూయించి, యందుండు గజాశ్వముల తోఁకలుగత్తి[illegible]ంచి- నవరత్నములను చూర్ణము చేసి నేలపై నెఱపి, కోటకంతయు [illegible]ఁ దవిలించి నాకరవాలము చేత నే నేఁజచ్చెద. పిదప నా వైరులు పాడుపడిన పట్టణము నేలనిమ్ము. ఇదికదా నానిర్ధారణము.

సీ॥ నవరత్నమణిమయ- నవ్యమందిరములు। వహ్నికీలలఁబడి వాసిఁజెడఁగ
అద్రులఁబోలెడి- భద్రగజంబులు। పాదహీనతఁజిక్కి- బాధపడఁగ
[illegible]లక్షణములఁ- బఱ్వెడుహయములు। తోఁకలల్లాడక తొట్రుపడఁగ
నిమరించుజనులెల్ల- నిట్టనిల్వుగనీల్గి। నీఱ్ఱయి నేలలో-నైలకొనంగ
నెమ్మదిగఁగన్నులారఁగ - నేనుజూచి
మేనుత్యజియింతు నిదియె - నేఁబూనుప్రతిన
ఘాతకులచేతఁ జిక్కుట రోఁతగాదె
తలచునే చిత్రవధకూరవరుఁడు జగతి?

ఇదియే నేఁజేయఁబూనినపని- ఇఁక నాలశ్యంబువలదు.

(నిష్క్రమము.)

ఉ॥ వేదములెల్లఁ గూర్చితిని వేధయనుగ్రహమొందఁ, యెన్నియో
వాదములెల్లఁ బొత్తముల వ్రాసిగ వ్రాయుచుఁ గూర్చి పేర్చితిన్।
కాదనుకార్యముల్ దెలియఁ గర్క-శతర్క-విచారగ్రంథముల్।
నీదయ నన్ని చేర్చితిని. నీఅయి పోయెను నిన్న. యక్కటా!

అత్తా! ఈవిద్యాధనంబు వార్జింప నేఁబడిన కష్టంబు దైవంబెఱుంగు. మాధవాచార్యులను రప్పించి, వారిలో నేనావహించి, వారిచే సకల గ్రంథంబులు సంస్కృతంబున వ్రాయించి యుంచితి. మరల కృష్ణదేవరాయలవారి యాస్థానమున్ జేరి పెద్దనమొదలగు కవులచే రసవంతములగు నాంధ్రగ్రంథంబు లొనరింపఁజేసితి. అదియిది యననేల? ప్రపంచంబున నెన్నివిధములగు విద్యలున్నవియో యవియన్నియుఁ గూర్చి పుస్తకభాండాగారంబునఁ జేర్చితి. "కుమ్మరి కొక యేఁడు-కోలకొక గడియ" అనినటుల కాళరాత్రి వానినెల్ల నొకరాత్రి నశింపఁజేసెను. నీవిచటఁ జేరితివని నిన్నుజూచుసాకున వచ్చి యెంతపని యొనర్చెను? ఏమిసేయుదు?

భార్గవి.—కోడలా! నీ ధనముపోయినదియే క్షేమమాయెను. నీనుండి జనులకు క్షయమే గాని మేలు రాదు కదా?

సరస్వతి.—అత్తా! ఏమి! అటుమాటలాడెదవు?

భార్గవి.—కోడలా! నామాటలం దేదోషములేదు. ఉన్నదియున్నటు లాడితి నని కోపగిల్లకు.

సరస్వతి.—మండిపడు నీమాటలకు నాకుఁ గోపమేల? నానుండి జనులకు క్షయమెటుల?

భార్గవి.—అత్తయని మర్యాదయుంచక నీవని యేకవచనంబున నాతో మాటలాడసాగితివి. కావున నేనును నిర్దాక్షిణ్యముగ మాటలాడెద. నీపుట్టుకయే దోషావహము. ఏకాక్షర ద్వ్యక్షర త్ర్యక్షరాది నిఘ-

టువు శేర్పఱచి జనులను బాధించుచున్నావు. ఏశబ్దమునకున్ననేకా ర్థంబులుగల్పించి జనులు తమయర్థంబులే సార్థకంబులని యిట్లు పంత ములాడుచుఁ గొట్లాడుదురు. శబ్దార్థవిచారంబులు పెక్కులై వేదము ల కనేకార్థంబులు గల్పించి మతములు హెచ్చించి మతద్వేషములు పెంచి జనులను కష్టసాగరంబున ముంచితివి. ఈయర్థవిచారము చే యను జనులు బాల్యావస్థ మొదలుకొని మరణావస్థవఱకు నిద్రాహార ములు వదలి దారపుత్రాదుల మోముజూడక క్షీణింతురు. కొందఱు వృద్ధులగు తలిదండ్రులను వదలి వారణాసి జేరుదురు. కొందఱు సన్న్యా సింతురు. కొందఱు బ్రహ్మచర్యాశ్రమమే మేలనియుందురు. అయ్యో! మాధవాచార్యులిహసుఖమనుభవింప నన్నెన్నిదినముల నాశ్రయిం చిరి? నేను వారిననుగ్రహించునంతలో వారియందసూయవహించి పాపము వారిని సన్న్యసించులాగొనరించితివి. పిదప వారు నన్ను స రకుసేయరైరి. ఈరీతి జనులను దురవస్థఁ బెట్టుటయే నీవిద్య. ఇంత యేకదా?

సరస్వతి.—అవునమ్మా! అత్తయని మెత్తగమాటలాడినట్లెల్ల తలతోఁక లెఱుంగక దూషింపసాగితివి. నీవీదేశంబునఁ గాలిడిన కారణంబునఁ గదా యిన్ని చిక్కులుప్పతిల్లెను? నాబాలురకు ధనము లేకున్నను వి ద్యాధనముండెను. మధ్యాహ్నమునకు దైవమిచ్చిన కందమూలాదులు భక్షించియున్నను, దేహబలమున దేవతలనైన సరకుగొనకుండిరి. నిశ్చింతయును సుఖనిద్రాది జరారాహిత్యత నెలయుచుండెను. ఎప్ప టినుండియో నీవిచ్చటికివచ్చి నాబాలురకు నవీనాభిరుచులపై నభిలా ష హెచ్చింపఁజేసితివి. దైవము పానీయమని యిచ్చిన జలముపై నుపే క్షగల్పించి మద్యమనవద్యమనిపించితివి. ధనకనకవస్తువాహనములపైఁ బేరాసఁబుట్టించి జనులను గారించితివి. తమశరీరసౌందర్యమే తమ

కాభరణములని యెన్నుచున్న యెలనాగలకు హేమాలంకారముల పై నపేక్షఁగలిగించి యందులకై భార్యాభర్తల యన్యోన్యతఁ దగ్గింపఁజేసితివి. అవియివి చేసితివననేల? నాచాలురకు ధనమదాంధతఁ గల్పించి చేయరానిపనులఁ జేయించి దేహబలంబు క్షీణింపఁజేసితివి- అయ్యో! సతుల సుశీలతయను పరిమళమునఁ బరిఢవించు పట్టణములు వారాంగనల పైపూతల వన్నెలచే వాసికెక్కెను. వేదాధ్యయనాది చింతనల మంతుకెక్కిన యువజనులు కొక్కోకకళా శాస్త్రాభ్యాసమునకై పాటుబడసాగిరి. ఇవియన్నిటికిని మూలకారణమ్ము నీవకావా! నాలుకయున్నదని మాటలాడినఁ బ్రయోజనంబేమి?

భార్గవి.—అవునే! ఎంతనిక్కి నీల్గి మాటలాడుచున్నావు! నేను రాకయున్న నీదేశీయజనులెల్లరుఁ గూటికి లేక కాటికిఁ గాలు సాచుచుండిరి కదా? అట్టివారినిఁ గాపాడితినని తలఁపక యిటులాడుట దోషముకాదా?

సరస్వతి.—ఎల్లకాలము నీవే యందఱిని రక్షించుదానవు! నీవు లేనపుడు నా జనులెల్లరు చచ్చియుండిరియా?

భార్గవి.—జీవచ్ఛవములైయుండిరి. నేవచ్చి జీవకళ నించితిని.

సరస్వతి.—జీవకళనా? కాదు- కాదు, మరణమునకు దారిఁజూపితివి.

భార్గవి.—కాదేని నీజనులెల్లరుఁ జిరంజీవులై బ్రదికియుందురు కాఁబోలు?

సరస్వతి.—ఇట్టిదుర్మరణ ప్రాప్తియుండ లేదు.

భార్గవి.—కోడలా! నీవుచిన్నదానవు- కోపించిమాటలాడెదవు. నీకు సమానముగ నే బదులిడినచో ననుఁజూచి జనులు నవ్వుదురు. కావునఁ బరస్పరనిందారోపణము మనము మాని కర్తవ్యంబు విచారింతము. పోయినదానికిఁ బొగిలినఁ బ్రయోజనమేమి? వలదు. మనయుభయులకు ననుగ్రహపాత్రుఁడైన రామరాజిపుడీపురిఁ జేరినాఁడు- వాని

మనమూవహించి కోలుపోయిన మనధనము మున్నుకన్న మిన్న గనార్జింతము. కాళరాత్రి యిచటఁగాలూది నిలువ నటుల మనము గాపింపవలెను. ఇదిసమ్మతముకదా?

సరస్వతి.—మంచిది- అత్తా! నీపలికిన పలుకులు యుక్తియుక్తములుగ నున్నవి. అటులొనరింతము. మేముకలహించుచుండిన మనజనులెటు బ్రదుకుదురు?

(నిష్క్రమణము.)

ద్వితీయాంకము—ద్వితీయరంగము.

(ఆస్థానమందిరము)—రామరాయలు- సామంతప్రభువులు.

రా॥ రా॥ ఉ॥ పాడిఁదొలంగి యీపురినిఁబాడ్పడఁ జేసెనె పాపి? యక్కటా!
చూడుడి సభ్యులార! మది స్రుక్కుడి. నెంతటిఘోరకృత్యమో?
పాడయె రాజమందిరము పావకు పాల్పడి. వీథులన్నియున్
వీడెను కాంతి. వంతలకు వీడయె మాహృదయంబులిత్తఱిన్॥

సోదరులారా! మనకీ దురవస్థ యీరీతిఁ బ్రాప్తించునని కలనైననేఁ దెలియనైతిని. అయ్యో! పాతకి తిమ్మరాజెంతటి ఘోరకృత్యమునకుఁ గారణంబయ్యెను? దీనినుండి వానికివచ్చిన ఫలమేమి? హా! అధమాధములకు ఫలమేమికావలయును? తమకేమేలునురాక యెంతటిచెడుగు తమకైనను దానినినోర్చి, పరులను బాధపెట్టుదురు దురాత్ములని భర్తృహరివచింపఁడా? అయ్యో! ఇంతటి దురవస్థ మపురికిఁ దురుష్కులనుండి వచ్చియుండిన నాకేసంతాపముండదు. వైరులు వైరులను బాధించుట యొకవిధమైన న్యాయమేను. అయ్యో! మనకు బంధువయి సామంతప్రభువయి ముఖ్యాలోచనమంత్రియై

సకలభాగ్యసమేతుఁడయిన, యీసలకము తిమ్మరాజున కిట్టిదుర్బుద్ధి పుట్టినందులకు నేఁజింతించెద. ఏమనికొనిన నేమిప్రయోజనము?

వేంకటరాజు—అన్నా! ఆదుష్టాత్ముని క్రూరకర్మంబు నోట వచింపనేల?

సీ॥ వివిధకళాక్షేత విద్వజ్జనార్జిత। పుస్తకాళిని నగ్నిపొత్తుఁగలపె.
ప్రాగ్రాజశౌర్యోపపాలితంబగు రత్న। మణులను బొడిఁ జేసి మహినిఁగలపె
నవమండలాటీక నావివేకాధిక। వణిజసంపదలను వహ్నిఁగలపె॥
వెలిపొలములు దున్ని- చెలువారు కాఁపుల। కలుములు కీలలఁ గలయఁగలపె॥

గీ॥ జననదేశాభిమానంబు గనక- వచ్చు। స్వావమానంబునైనను సరకుఁగొనక
దారపుత్రుల సుఖమును- దారవోసి। పట్టణంబెల్ల గడియలోఁ బాడుజేసె॥

అట్టిపాపాత్మునామంబు నుడువనేల?

తిమ్మప్పనాయక—అన్నా! ఇన్నిసంకటములకుఁ గారణము మేము. నాఁడు నీవు పుల్లవిఱిచినరీతిఁ బలికినపలుకులు మావీనులకు ములుకులై తోఁచెను. నాటి నీ హితవాక్యంబులకు మేము సమ్మతించియుండినఁ గట్టా! యిట్టిచెట్టలెట్లు పుట్టుచుండెను? ఉచితానుచిత జ్ఞానంబు లేక మేము కపిముష్టి న్యాయమనుసరించితిమి. ఫలమనుభవించితిమి.

చ॥ అనుచితమంచు నెన్నక, దురాత్మునిబోధకులొగ్గి, నాఁడు మే।
మనిన దురుక్తులన్నియు, మహాత్మ! క్షమింపుము. బుద్ధిజాడ్యులై
నినుఁ బరిమార్పఁజూచిన, వినీతులునీచులు వీరటంచు నీ
వనక, యనుగ్రహింపుము. దయామతి! వందనమంది ప్రోవుమా॥

(అందఱునమస్కరింతురు.)

రామరాజు.—సోదరులారా! నన్నీరీతి మీరు మన్నించితిరేయని సంతసించితి. అయిన నిది సంతోషసమయంబుకాదు. ముందు జరుగఁదగిన కార్యంబులనేకంబులున్నవి. వానిని గురించి విచారింతము.

గోపానాయకుఁడు.—సోదరా! విచారించునదేమియున్నది? ఈ దినంబుననే రామరాజు పట్టాభిషేకంబని చాటించి కర్ణాటకరాజ్య సింహాసనంబధిష్టించి రాజ్యమేలుము. ఇంతకంటె వేఱేమియున్నది?

వాజప్పనాయక.—నిజమాడితివి. నాఁడే మనమీపని సలుపవలసియుండెను.

నరవరనాయక.—నాఁడిటు మనమొనరించియుండిన నిన్నికష్టము లెటు వచ్చుచుండెను?

రామరాజు.—సోదరులారా! నాయందు మీకుఁగల ప్రేమాతిశయంబున మీరిటు పలుకుచున్నవారు. రాజునయి, రాజ్యమేలుతలంపు నాకుఁ గలనైనఁగలుగదు. రాయలవంశమున నిలిచిన పసిబాలుఁడు సదాశివరాయఁడుగదా? ఆచిన్నచిఱుత తలిదండ్రులులేనివాఁడుగదా? వానిచెట్టఁబట్టి రాజ్యమునకుఁ బట్టముఁగట్టుట లోకసమ్మతము, న్యాయసమ్మతము, శాస్త్రసమ్మతము, దైవసమ్మతము.

తిమ్మప్పనాయక.—సోదరా! నీవాడినమాటలు హితములేను. రాజు బాలుఁడగును. మరల కన్నకష్టంబు లిప్పటివలె మూఁడునని భయమయ్యెడు.

రామరాజు.—అన్నా! నీమనంబెటింగితి.

చ॥ అననిఁక నేల? యేల మనమందుఁ దలంచితినేని. రాజ్యముకాఁ
గొన నెపుడేని చిత్తమునఁ గోరితినేని. మదీయభూమి
పాలున కశుభంబు సేయ మదిలొగ్గితినేని. నఘోరరౌరవం
బను నరకంబు పాలగుదునయ్య నిజంబిది దైవసాక్షిగా॥.

గోపా॥—(అంచుఱలేచి) సోదరా! అంతటి ప్రతిన యేల? సత్యమునకు మీఱిన వచనంబు నీనోటివచ్చునే? నీయిష్టానుసారంబు నడపుము. నీయాజ్ఞానువర్తులమై మేముండెదము.

రామరాజు.—అటులయిన నీదినముననే సదాశివరాయలకుఁ బట్టాభిషేక మహోత్సవము సలుపుదము రండు.

(అందఱు) మంచిది.

నిష్క్రమము.

తృతీయరంగము.

విద్యానగరము—అంగడివీధి.

తందనానపాటలవారు. ఇఁకననేక వినోదములు సలుపువారు. పటాణి.

తందనానపాట.—రాయలచరితము రాణ వినిచెదము. రండీ జనులారా!
ఆయువుహెచ్చుచు నాపదతొలఁగును. అంతవినుడయ్యా.
సాళువబిరుదును నందిన కులమున, జనియించెను బెద్ద
సాళువనరసింగరాయఁడు భువిని, సాహసవంతుఁడు.
అతనికిఁబుట్టిరి కృష్ణరాయలు, అచ్యుతరాయలు
మతివంతులు మఱి బలసంపన్నులు. మాన్యులు ధరలోన.
కృష్ణరాయలకుఁ బట్టము గట్టిరి, కీర్తిపరుండనుచుఁ
కృష్ణవేణి తనమేరగ నేలుచు జిష్ణుఁడయ్యెభువిని.
పోర్చిగీసువా రతని పొందును గూర్చి చేరువేళ
నేర్చెను నూతనవిద్యలెల్లను నేర్పుమీఱ రహిని.
బీజాపురముననుండు తురుష్కులఁబిలుకు మార్చె రాజు
భూజనులెల్లరు పూలుచల్లుచుఁ బూజచేయఁగాను
గంగవంశజుల లొంగఁజేసె రణరంగమందు రాజు.
బంగరుపాలకినెక్కి వచ్చెఁ దాఁదుంగభద్రకడకు
చోళపాండ్య దేశముల జయించెను చోద్యముగా రాజు.

ద్వితీయాంకము.

ఆలమునందు మేలుసిరుల తామందించిరి వారు
గోలకొండను కొల్లఁగొట్టెను కోవిదుఁడు రాజు
నేలనుఁబడుచు మ్రొక్కుచు సుల్తాను నీశరణని వేఁడ
వాలమ్ములువిడి వాలము వదలుచు వానిని దయఁజూచి
మేలుమేలనుచు నభయములిచ్చుచుఁ దాలిమిఁగాపాడె
రాయచూరును చూఱఁగొనుచును రాయలు వెలయంగ
ఖోయని భామిని సుల్తాను యఱచుచుఁ బోయెను వెఱచఱచి
కలబురిగీ రాజ్యంబును నెల్లను- కలఁచి కలఁచె రాజు
కలలోనైనను నతని పేరువిన నులికిపడఁగ నరులు
సలబత్ఖానునిఁబట్టి చంపెను। కలనుకొక్కి రాజు
వెలవెలఁబారుచు నసాదుఖాను। వెడలె వెన్నుఁజూపి
తురుష్కనారుల రాణివాసఁపు దుఃఖమడఁచె రాజు
సురాపానపు మత్తునెల్లను స్రుక్కించెను రాజు
కృష్ణరాయలు కీర్తిమంతులై విష్ణుపదముఁజేర
కృష్ణవేణిని దాటిరి యవనులు, కేరుచు హిందువుల
రామునిబలె భువి నవతరించిరి రామరాజుగారు.
క్షమహిఁ దురక రక్కసులెల్లరు, నీగలవలెఁబార.
భల భల భల భల రాయచూరు వడిఁబట్టె రామరాజు.
మలకలెల్లరు తెలతెలబారఁగ మారిమసఁగినటుల॥
ముదము గదియగా ముదగలు కోటను ముట్టడించె రాజు
ఎదలుపగలఁగా యవనులు పారిరి యెవరిదిక్కు వారు
ఘటఘట పోయి భటకలు దుర్గము పట్టె రామరాజు
కుటిల తురుష్కులు కూడుగానక మటమటమాడంగ
గోలకొండకు నహమన్నగరుకుఁ గూడికఁ గల్గించి
ఆలంబున బీజాపురు వారిని నేలకుఁదప్పించె
బీజాపురు సుల్తానుకుఁదోడయి బీరమ్మున వెడలి
ఆది నహమ్మదు సుల్తానును వే గాజువాలుఁ జేసె

యవనుల కావర మెల్లఁ గూలిచి యవని నేలె రాజు
యవన యువతులు ముసుకులు విడిచిహిందువుల సేవసేయ
రామరాజన సామాన్యుఁడే యా రామరాజు కాఁడే?
భూమినింతటి పుణ్యపురుషుఁడు పుట్టఁబోఁడు వినుఁడీ
యవనరాక్షసుల పాలియముఁడుగా నవతరించె రాజు
భువిలోఁ గీర్తిఁ బడసి మించెను- పూజ్యుఁడు రామరాజు
భలె భలె భలె భలె రామరాజును- బ్రస్తుతింప వలదె?
యిలఁగల జనులు మేలు మేలని- నిలిచి కొలువవలదె?
సై సై సైయని రామరాజును- సకలజనులు గూడి
వాసిగఁ బాటలఁ బాడుచు మనుఁడీ- వసుధను జనులార!
బీదల సాదల సాదరతను గని- బిక్షమియ్యుఁడయ్యా!
మేదిని నిలుచును శాశ్వతంబుగ- మీకీర్తి మిగుల.

ఈరీతి నంగడివీధిలో వినోదములు జరుగుచుండును.

(పైపాటవినుచుండిన యొక పటాణి పండ్లు కొఱకుచు.)

పటాణి.—ఏమీ! ఈ దేశంబునందుండు తురుష్కులు హిందువులచే నీరీతిఁ బరి భవింపఁబడుచున్నవారా? ఎంతటి యవమానుషంబిది! మహమ్మదీయ మతస్థులు, మదించిన మాతంగములు రసాలదండముల ఖండించు చందంబున, హిందువులను నఱకుచుందురని ముందుచరిత్రకారులు వ్రాసిరికదా! అట్టిపరాక్రమవంతులేల యీహిందువులకులొగ్గి మాన ప్రాణ ధనంబులు గోల్పోవుచున్నవారో తెలియదయ్యో? గోవానుండి రామేశ్వరమువఱకు నెవరితో సంభాషించినను రామరాజు యొక్క కీర్తివర్ణనమేగాని వేఱొకమాట వినఁబడదుకదా? ఈ తందనానపాటలవారు హిందూ రాజులను మితిమీరి నుతించుచుఁ దురకల నతి హేయముగఁ గేరుచుఁ బాడినపాటలు

నాహృదయశల్యములై నాటెను. ఏమిసేయుదును! ....

ఆలోచనలేల? నాతల్లిచెప్పినరీతి నీపట్టణంబుననే యీరాజువద్దనే నేఁజేరెద. దేదీప్యమానంబగు దీపికాంచలములఁ జలింపఁజేయు పవనునిమాడ్కిఁగొన్ని దినంబులుండి ఝుంఝూమారుతంబుబలె విజృంభించి వానిని నశింపఁజేసెద. ప్రపంచంబెల్ల నేకాహుతిగఁ గొనఁజాలు హుతాశనుండొక దారువునందుఁ దనపరాక్రమమెల్ల నడఁచికొని మఱుఁగుపడినటుల నేనును నీదేశమునందుండి సమయము వచ్చినపుడు సమవర్తిబలె నటించి యీరాజ్యము క్షీణింపంజేసెద. వారాశిప్రావృతమేదినీవలయ సామ్రాజ్యంబు పారశీకుల పాలొనరించి ప్రాణంబులు త్యజించెద. తురుష్కకర కృపాణధారలచే గర్ణాటకాంధ్ర భూపతుల దేహములనుండి రక్తము స్రవించి ప్రవాహములై కృష్ణ తుంగభద్ర నదులలోఁగూడి పారునంతవఱకు నాకు నిదురపట్టునా? ఇదికదా పఠాణీయగు నాపౌరుషము!

సీ. భర్మాంచలోజ్జ్వల భాసితధ్వజముల నేలఁగూల్పక నేను నెగడఁగలనె?
సర్వభక్షకురీతిఁ బర్వి యీపురినెల్ల భస్మంబుచేయక బ్రదుకఁగలనె?
పన్నగంబునుబట్టు పక్షీంద్రుకైవడి జనులఁగారింపక మనఁగఁగలనె?
స్వర్భానుఁడొదిగి భాస్వరు మ్రింగుచందాన నుర్వీశు మ్రింగక యోర్వఁగలనె?
ప్రళయపావకు రీతినేఁ బ్రజ్వలించి
యాంధ్ర కర్ణాటకాఖ్యుల నాజినోర్చి
యేరులై వారిరక్తము పారఁగనక
యిలఁ బఠాణిగ మేనున నిలువఁగలనె?॥

ఇట్టిదికదా నాప్రతిజ్ఞ? ఇదిచెల్లింపనేని నీభువి నాబ్రదుకు వ్యర్థము ఇచట జరుగు విశేషచమత్కృతులఁ జూచుచు సమయమువేచి రాజుదర్శనంబు జేసెద.

నిష్క్రమము.

రామరాజు చరిత్రము.

తృతీయరంగము.

ఆస్థానము.

రామరాజు- పటాణి- సేనాని- ఆషాబి- తిరుమలాంబ.

రామరాజు.—(స్వగతము). ఆహా! భామినీ సుల్తానులను కీలుబొమ్మల నుఁజేసి సూత్రధారుఁడు బొమ్మలనాడించురీతి నాడించుచున్నాఁడను. అహమ్మన్నగరు గోలకొండ నబాబులకు నైకమత్యతఁగల్పించి గర్వోద్రేకుఁడైన బీజాపూరు సుల్తానుపై దండెత్తులాగున ప్రోత్సాహపఱచితిని. భీతిలి చీకాకుపడి సుల్తాను మగ్గినతఱిఁగాచి రాయచూరు కోటను సాధించితి. బీజాపూరు సుల్తాను నాశరణాగతుఁడైన తోడనే వానికి సాహాయ్యపడి వానికి బోధించి గోలకొండ నబాబగు కూలీకుతుబ్షాపైన దండెత్తు లాగొనరించి వానినోడింపఁజేసితి. మరలవానినిఁ బ్రోత్సాహపఱచి యహమ్మన్నగరుపై దండెత్తులాగొనరించి సాహాయ్యముగ నా సేననిచ్చి హుశ్శైని నిజాముషా నోడించితి. వానిచేఁదనివందక తురుష్క దేవాలయములఁగూల్చి ప్రార్థన మందిరములందు గుఱ్ఱములఁ గట్టించితి. రాణివాసస్త్రీల నేకులకు మోముముసుఁగుల బాధఁదప్పించి నానగరములోనియు నవాబుల బానిసలగానుండ నియమించితి. హిందూ మానినీమణుల నవమానపఱచిన ద్రోహులు మని నంతకాలమును మఱవనటులఁ జేసి కృతార్థుఁడనైతిని. ఇంత చేసినను నాకింకను సంతసము కలుగదాయెను. [illegible] రూపుమాపి ధరిత్రికిఁ బవిత్రతఁగల్పించెద. అటు [illegible] ప్రవిష్టుఁడు.

సీ॥ పారసీకులనెల్లఁ బారఁద్రోలినఁగాని। ప్రాణము నిలుచునే భద్రముగను?
యవనులగుమినెల్ల- నవనిక్రిందప్పింప కున్ననీరాజ్యము సన్నగిలదె?
చంద్రధ్వజులనెల్లఁ జంపక వదలిన। వాసికెక్కునె చంద్రవంశమిలను?
అల తురుష్కులఁబట్టి నిలఁ గూల్పకున్నను। రామరాజ్యంబెట్లు రహికినెక్కు?
తొల్లి సుల్తానులను నేలఁద్రొక్కి పిదప
భామినీరాజ్యమే లెద భవ్యముగను
రాజ్యతంత్ర ప్రవీణత రహికినెక్కి
దిశలనెల్లెడ నాంధ్రుల యశమునిండ॥

ఇదికదా నాప్రతిన. తురుష్కులనేకులు నా సేవకులోఁబడిరి. తురుష్కనారులనేకులు నాదానిసలయిరి. ముదగల్లు నబాబు మదించి నను ధిక్కరించిన కారణంబున వానిని జయించి కోటకొల్లఁగొట్టి యా నబాబు బిబ్బీలలో నొకతెనుఁబట్టి తెచ్చులాగున సేనానికి నాజ్ఞయొసంగియుంటిని. వాఁడటులొనరించితిననిన్ని యొకసుందరీమణినిఁ బట్టితెననిన్ని వ్రాసినాఁడు. వాఁడు రాఁదగినదీ దినమేకదా? ఎందు కురాక తడసి యుండునుకో?

పటాణి.—మహాప్రభూ! ముదగల్లుకుఁ బోయిన సేనాని నబాబును బారఁద్రోలి పట్టణము నిట్టునఁగూల్చి నీటుఁగులెక్కుడీ పాటలాధర నొకతెను చెఱఁగొని తెచ్చితమదర్శనంబునకు వేచియున్నవాఁడు.

రామరాజు.—రానిమ్ము.

సేనాని.— ఆషాబీని వెంటనిడికొని ప్రవేశము).
మహాప్రభూ! వందనమ్ములు. మీయాజ్ఞ శిరసావహించి చేయునది తయుఁ గోరంత కొఱంత లేనటులఁజేసి యీచేడియను చెఱఁబట్టి తెచ్చితిని. తమయానతి వేచినవాఁడను.

రామరాజు.—సేనానీ! ఈమానిని మోమునకు ముసుఁగుల దొసఁగు లేల? వదలింపుము.

(పటాణి లోలోఁబండ్లు కొఱుకుచుండును.)

సేనాని.—(ముసుఁగుఁదీయును.)

ఆషాభి. మ॥ ఖల! దుష్టాత్మక! నీచకర్మ! యిటులన్ గంజాక్షులన్ మానినీ
యల మానంబులు బాప నీకు నగునే? హా! పాతకీ! భూమికిన్
బలువై పుట్టితివీవు. మంచిది. భలా! నిర్భాగ్య! నాయశ్రువుల్
జలధిన్ బోలుచు ముంచు నీకులము రాజ్యంబంతయున్ నమ్ముమా॥

రామరాజు.—ఏమీ! ఈహీనజాతి మాయలాడి శంకవీడి, కడుదుడుకు తనమున మాటలాడుచున్న యది?

ఆషాభి.—ఓరీ దుష్కులాధమా! నేహీనజాతి దాననా? ఏమికూసెదవు? మాననీయమైన మహమ్మదీయన్ గులజురాలను గానా? నబాబు వంశమునఁబుట్టిన దానను గానా? నీవొకమానవుఁడని నేనెంచియున్నఁగదా మాటలాడను సందేహింతును? ఇఁకదుడుకు మాటలాడితివని నీవిటులుడికెదవా? మానిని మఱుఁగువడి యుండునంతవఱకుఁగదా దాని మాననీత్వము? ముసుగువిడి ముందఱికి వచ్చిన పురుష నీయట్టిమూర్ఖుని లక్ష్యపెట్టునా? గద్దరువచ్చినటుల నీకేండ్లువచ్చెనుగాని బుద్ధిరాదాయె. ఓరీ క్షత్రియవంశ పాంశనా! నీయంతఃపురనారీ మణులను పరులుపట్టి బాధించిన తఱి వారి మానసంబులెటులుండునో నీవాలోచింపవైతివిగదా? ఛీ, ఛీ, నీముఖముజూచినఁ బాపంబగు. నీచెఱకుంజిక్కిన దానను. నాప్రాణంబుఁ దీయుదువో? బానిసనుచేసెదవో? బంధించెదవో? చేయునదెల్లను జేయుము. నీబుద్ధిజాడ్యత వెలి వేసికొనుము.

దాసి.—(ప్రవేశించి) మహాప్రభూ! అమ్మగారు తమతో సంభాషింప వచ్చి కాచి యున్నవారు.

రామరాజు.—(స్వగ) ఈకాలంబున రాఁగారణం బేమి యయుండునుః (ప్రకా దాసింజూచి) రానిమ్ము (సేనాని పటాణుల్ఁ జూచి) మంచిది. మీరిపుడు వెళ్ళి నేఁబిలిపించినపుడు రండు.

(పటాణి సేనానులనిష్క్రమము).

(తిరుమలాంబ ప్రవేశము).

రామరాజు.—(భార్యంజూచి) దేవీ! నీరాకకుఁగతం బేమిః

తిరుమలాంబ.—నాథా! నేటిదినంబు నావ్యసనంబునకుఁ బారంబులేక యున్నది. ఏమి సేయుదుః

రామరాజు.—దేవీ! కారణం బేమిః

తిరుమలాంబ.—(నలుదిక్కులుఁజూచి ఆహొబీనిగాంచి) నాథా! ఈస్త్రీ యెవ తెః

రామరాజు.—నాతీ! ముదుగల్లు నవాబు వంశజురాలు. నేఁబట్టి తెప్పించితిని.

తిరుమలాంబ.— నాథా! ఈబిబ్బీకవతికి బిబ్బీలముసుఁగుండ వలెను గదాః తీయించినవారెవరుః

రామరాజు.—రమణీ! నేనేను.

తిరుమలాంబ.—నాథా! నేఁజెడితి చెడితి. నిన్నటి కల సార్థక మయ్యె అయ్యో! ఎంతటికారణం బొసఁగెనుః

రామరాజు.—నాతీ! నీకలతీరేమి పలుకుమాః

తిరుమలాంబ.—నాథా! ఏమని నేఁబలుకుదును? దృష్టాంతముగ నేఁడి చట సంభవించినదంతయు నేనిన్నరేయి కలఁగంటిని.

రామరాజు.—(ఉలికిపడి) ఏమీ! ఏమీ! ఈదినంబున నగు కార్యం బంతయు నిన్నరాత్రియే కలలోఁగంటివియా?

తిరుమలాంబ.—అంతయేగాదు. ఈరాజ్యంబునకు సంభవించు విపత్తు సైతము నేఁగంటిని.

రామరాజు.—నాతీ! కలలో వార్తలు నిజమగునా? ఇట్టిస్వల్ప విషయములు విపత్తునకుఁ గారణంబగునా? పిచ్చిదానవు నీవు. అన్నియు నమ్మెదవు (ఆషాబీనిఁజూచి) ఓసీ! వగలాడీ! నాపట్టణమందలి వేశ్యాంగనకు దాసివైయుండుము. నీకావరమపుడుకదా యడఁగిపోవును.

తిరుమలాంబ.—నాథా! ఆస్త్రీవిషయంబున నీవేకట్టడిపలుకులు పలుకకు. ఆనారి నాపరివారములో నొకతెగ నుండనిమ్ము.

రామరాజు.—దేవీ! సకలదేశంబులు నేనేలినను నన్ను నీవేలుచున్నావు. ఇదికదా స్త్రీల మాయామహిమ. మంచిది. అటులనే చేయును. నాకుఁ గార్యమున్నది. పోయివచ్చెద.

తిరుమలాంబ.—మంచిది. నాథా! పోయిరమ్ము.

(రామరాజు నిష్క్రమము)

(ఆషాబీనిఁజూచి) బిడ్డా! నీవెవరిసుతవు?

ఆషాబీ. గీ॥ పృథివిఁ బాతకులని యెన్నఁబడెడివారి
లోన నే నగ్రగణ్యనే లోలనేత్ర॥
ఏల నాతల్లిదండ్రుల జోలి నీకు?
దైవగతులను దప్పింపఁదరమె మనకు?

అమ్మా! నన్నేమియు నడుగకు. నాకీశరీరము భారముగనున్నది. బ్రదుకు వెతయని తోఁచినది.

తిరుమలాంబ.—అమ్మా! ఇంతచిన్నవయసున నీకింతటి వెగుప పుట్టుటకుఁ గారణంబేమి?

ఆషాబి.—తలవ్రాఁతయే కారణము.

తిరుమలాంబ.—తల్లీ! నీవిపుడు వ్యసనమున మునిఁగినరీతిఁదోఁచెదు. అంతటి వెసనమ్మునకుఁ గారణంబేమి? నీతలిదండ్రులనుండి నినుఁబాపిరనియా? పరులు నిను జెఱఁబట్టిరనియా?

ఆషాబీ.—జననీ! వైరులుగ్రమీఱి పరులపై దండెత్తి ప్రాణంబులు తీయుట సహజమేను. దానికిదుఃఖమేల? అట్టిసమయమ్మున బాంధవవియోగమ్ము నైజము, దానికి వెసనమేల? తరుణులను జెఱపట్టుట మావారుచూపిన దారియె. దానికిఁజింత యేల?

తిరుమలాంబ.— బిడ్డా! మఱియేల యీచింత?

ఆషాబి. ఉ॥ మానిని! ఆడువారికిని మానముగాదె సమస్తసంపదల్?
మానమువీడి యీమహిని మానినులుండఁగఁ బోలునే సతీ?
మానక నీదు భర్త యవమానమొకింతయు మానసంబునన్
గానక, నాయకుంగు వెలిగాఁబడవైచి వచించె హీనతన్॥

అమ్మా! మహమ్మదీయన్మతములో మోము ముసుఁగుఁదీసి పురుషులను జూచిన తరుణీమణికిఁ బుణ్యగతులు లేవని విధులున్నవి. ఆ నారీమణిని దురుష్కులు నిరాకరింతురు. కావున నేనిహపరములకు రెంటికినిఁ జెడితిని, అట్టియునికి భువినుండనేమి? పండనేమి?

తిరుమలాంబ.—

చ॥ తరుణిరో! నీదువాక్యములు ధర్మములేయగు, మందిరంబులం
దిరముగనెల్ల సౌఖ్యములఁదీరిన నారులకుం. బరావనీ
నరు లరులై యురుల్బఱచి నారులఁ బట్టినవేళఁగల్గునే
దురితములెందు? నిక్కమిది. దుఃఖము మానుమ. తోయజాననా!

బిడ్డా! నీశీలత నినుఁగాపాడును వెసనమేల? బలవంతులు బలవంతమ్ముగ నబలలఁబట్టినపుడు పొడమినపాపములకు భాగరులు పురుషులగుదురుగాని తరుణులుగారు. ఇదినిజము. శాస్త్రసమ్మతము. దీనికిఁ గుందవలదు. నామందిరంబున సుఖమ్ముగనుండుము. మంచిసమయము వచ్చినపుడు నిను నీతలిదండ్రుల వశపఱచి నీవన్నివిధంబుల సుఖంబు లనుభవించునటుల నేనొనరించెద. నావిభుఁడు నీకేయపకృతి యొనరించియుండినను క్షమింపుము.

ఆషాబి.—తల్లీ! దిక్కులేనిదీనురాలి పాలిటి దైవముగ నీవు ప్రసన్నురాలయి ననుఁగాపాడితివి. అటుకాదేని వారాంగనాపరిచారికరాలనై దురితకర్మములెన్నియో యాచరింపవలసినదిగనుండెను. నీవే యికనాపాలిటితల్లివి. నీసరసనుండెద.

తిరుమలాంబ.—అటుచేయుము. నీవు బలుబడలితివి. కొంచెమువిశ్రమించుకొందువు రమ్ము.

(నిష్క్రమము.)

ద్వితీయాంకము—పంచమరంగము.

(విద్యానగరములో నొకతోఁట.)

ఆషాబి—పటాణి.

ఆషాబి.—(ఏకతముగఁగూర్చుండి చింతచేయును).

సీ॥ నేలపై నడవఁగనేల? నీపదములు మాయునంచను తల్లి మాటవినక॥
" ముద్దుల ననుజేరి మోదాశ్రువులుగార్చి మమతనుగను తండ్రిమాటవినక
" ఏమికావలెనమ్మ యొఱిఁగింపవే? యని మందలించెడియన్న మాటవినక॥
" బంగారు గౌనముల సింగారవతియని సాటివారనియెడి మాటవినక॥
" ఎన్నిదినములుగడచనె! నేమి సేయు
" దాన? పరగృహవాసంబు తప్పదయ్యె
" దైవమా! యేమి పాపము దలఁచి నన్ను
" భువినిఁబుట్టించితివి యాఁడుపుట్టువుగను?

(చింతించుచు) అయ్యో! ఎంతటి విపదబ్ధిని నేమునింగితి! నా వ్యసనంబుపశమింపఁజేయ నాపతివ్రతాశిరోమణి తిరుమలాంబ యెన్నెన్ని విధంబులఁ బ్రయత్నించినను నాకా సతీమణి మాటలు ములుకులై నాటుచున్నయవి. రామరాజను పేరు నావీనులఁబడినప్పుడంతయు మొనగలసూదులతో నా దేహమెల్లఁ గ్రుచ్చినట్లగుచున్నయవి. వానిపాడువడఁజేయు శూరవరుండీ ధారుణినొకఁడైన లేడాయెనా? అద్వితీయుండగునట్టి వీరాగ్రణికి నేద్వితీయఁగనుండ నపేక్షించెద. అట్టి బలశాలి నన్ను యిల్లాలుగఁజేకొన నొల్లఁడేని వానికిదాసినైయుండ

దనుగాని నోరున్నదని బీరములు మేర మీఱులాగునఁబలుకుచు మూరె డుమీసములు వేత్వేఁబఱచి నవ్వుచు కార్యభాగమ్మున భీరువులైన పందల మోమైనఁ జూడఁగలనా?...... హా హా. ఆనాఁడాస్థానంబున నన్నవమానపఱచినపు డొక శూరుఁడు పండ్లుగిటుగిటు గొఱుకుచు తనకత్తిపైఁ గేలుసాచి మరలవదలి మోమువంచికొనెను. వాఁడు నాహీనస్థితిఁజూడనోపక దానిని మాననోపక బాధపడినవాని రీతినాకునగపడెను. వానిని మరలఁ జూడను సమయము తటస్థింపదయ్యె. వాఁడెవఁడో తెలియదాయె. చూడసుందరుఁడు. వీరవరుఁడు గానగపడెడు. వాఁడిపుడెచటనుండునో?

పటాణి.—(స్వగ) హా. ఆచెలినిఁజూడక యీయిల నేనిలువంజాల.

ఉ॥ ముద్దులుగుల్కు మోమువస ముంచెను మోహపు నీరధి న్నటా!
నిద్దుర రాదుకన్నులకు నిక్కము గా, మఱివచ్చెనేనియున్
ముద్దియరూపు స్వప్నమున ముంగిటనిల్చినలాగుదోఁచెడిన్
సుద్దులికేల? యాసుదతిఁ జూడక కూడక నిల్వ నేభువిన్ ॥

అయ్యో! ఆయింతిని జూచు టెటుల? చూచితినిపో, ఆరామామణి ననుఁబల్కరించునో, అబల నవమానపఱచిన తఱిఁజూడనోపిన నిర్భాగ్యుఁడని నను నిరాకరించునో? హా! హాస్త్రమా! ఆనాఁడు నీసామర్థ్యంబు వీడి నిశ్చేతనపదార్థంబురీతి స్తంభించితివేల? ఎత్తినకృపాణంబును మరల వరలోఁ దూర్చితివేల? ఆదురాత్ముని శిరము ఖండింపక కరుణదాల్చితివేల?... (నిట్టూర్పు విడుచుచు) ఒకవేళ త్వరపడి యనాలోచితంబుగ వానిశిరము దుఱిమియుంటినిపో ఫలితమేమగుచుండెను? ఆమానినీమణికి నవమానంబుదప్పుచుండెనా? నాప్రాణంబులు దక్కుచుండెనా? అవివేకుఁడని పేరొకటివచ్చుచుండెను. నాపూ

నిజప్రతిజ్ఞకు భంగము కలుగుచుండెను. ఇంతయేకదా? ఆనాఁడీమణి యీతోఁటలోఁ దూఁటినదని సెలవిచ్చెను. ఇదిసమయము, దానినిఁ బలుకరించెద. ఆనాఁడు నేఁబూనిన తాలిమికిఁదగిన కారణంబులు తెలిపెద.

(ముందటికిఁబోయి దూరమునుండి ఆసాబినిఁజూచి).

సీ॥ అందమై మన్మనోనందమై నెలతేని చందమై చెన్నొందు సకియమోము।
సుధాష్టమీచంద్రశుభబింబమునుబోలు బంగారుఫలకమీఫాలతలము।
గొప్పలై పూలఱుఁగొనసాగి రెప్పల కప్పాలనొప్పారు కలికికనులు।
ఇంచుకకొనవంచియుంచిన యపరంజి ననఁదీరు నునుపారు నాతినాస॥

గీ॥ శౌరశృంగారసౌష్ఠవం బౌర! యిచట।
ధాతనిర్మాణనిపుణతఁదగె నయారె!
కవుల యుపమలు సాలవు కలికిఁబొగడ।
నాతరమె? చాలు పోయెద నాతికడకు॥

తోయజాననా! ఈతోఁటనొంటరిగ నుంటకుఁ గారణంబేమి?

ఆసాబి.—(దిగ్గున లేచి) అయ్యో! స్త్రీలొంటరిగనుండు తఱిఁ బురుషులు వారిసరసఁజేరుట యీరాజ్యములోఁ జెల్లు మర్యాద కాఁబోలు?

పటాణి.—సారసానన! నేనేరీతి నీసరసఁజేరినది నీకు విరసమని తోఁచెనేని యీతఱి నేఁబోయి మరల నీయాజ్ఞయైన సమయమున వచ్చెద.

ఆసాబి.—(తలయూఁచి) అయ్యో! నీవెవఁడవు?

పటాణి.—సాధ్వీ! జోతయనక యీరాజును సేవించు సేనానులలో నేనొకఁడను.

ఆసాబి.—నీవేకులస్థుఁడవు?

పటాణి.— పూజనీయమైన మహమ్మదీయకులస్థుఁడను. అందునఁబఠాణిని.

ఆషాబి.— ఏమీ! మహమ్మదీయకులస్థుఁడవా? కావుననే యాకులమునకింతటి వ్యాకులతఁగలిగె.

పటాణి.— నారీమణీ! ఏమి యీరీతి నిరాకరించి పలికెదవు?

ఆషాబి.— అయ్యా! ఆస్థానమున నాఁడాదురాత్ముఁడు పఱచినభంగపాటును గనులారఁజూచుచుండిన మనుజుఁడవునీవు గావా?

పటాణి.— (నిట్టూర్పువిడుచుచు) నీరజాననా! ఆనిర్భాగ్యుఁడను నేనేనేను. ఏమిసేయుదును? యత్నములేక యూఱకయుంటిని. త్వరపడియుంటినేని నంతకంటె హెచ్చుపరిభవము నాకంటియెదుట నీకగుచుండెను. నాప్రాణము లెపుడోపోయియుండెను. నేఁబూనినశపథము వ్యర్థమగుచుండెను.

ఆషాబి.— అయ్యా! నీతండ్రి యేకులస్థుఁడు? హిందువుగనుండును. కానిచో రోషావేశకాలంబున నింతటిదీర్ఘాలోచనాయతమతి తురుష్కులకుఁగలుగునా? ఆమాటలిపుడేల? నీపూనిన ప్రతినయేమి?

పటాణి.— అతివా! అది యతిరహస్యంబు. దానిని నాప్రాణంబునకంటె హెచ్చుగఁగాపాడవలెను.

ఆషాబి.— అటులయిన నీప్రాణంబునకంటె హెచ్చుగనుండు వారికే నీరహస్యంబుఁ దెలుపుము.

పటాణి.— రమణీ! నాప్రాణంబునకంటె హెచ్చు నీవనికాదా యిన్నిదినంబులు నీదారిఁగాచి యీదినంబున నిన్నుఁగాంచి ధన్యుఁడనైతినని తెలిపితి?

ఉ॥ కామిని! కోపమేల? నినుఁగాదని దాఁచెడి మంతనమ్ము నా
కేమియునుండునే? మరునియేవుల కోపక స్రుక్కి సోలుచున్
నే మనుదారి నిక్కముగ నీవని నెమ్మది నమ్మి నేఁడహో!
భామిని? నిన్నుఁజేరితి నబద్ధముగాదిది. నమ్ముమా మదిన్॥

భామామణీ! భావంబున నిట్టితలంపును బూని నినుజేరినవానికి నీకుం దెలుపని తలంపు మఱియొకటియుండునా? నాదారవయి నీవు మించితివేని నారహస్యంబు నీకునెఱింగింపక మఱియేరికిఁదెలుపఁగలవాఁడను?

ఆషాబి.—పురుషవర్యా! స్త్రీలు స్వతంత్రలా? అది నీవెఱుఁగవా?

పటాణి.—రక్షించుకర్త లేనితఱి వారిజాక్షులు స్వతంత్రలుకారా?

ఆషాబి.—శూరాగ్రణీ! ననురక్షించుకర్తలు కలుగు సమయము రాదా? ఈదుష్టులు పడఁద్రోయు కష్టవారిధిలోనే నేమునింగి పోదునా?

పటాణి.—వారిజాక్షీ! అట్టిదారి నేఁగోరుదునా? అదితప్పించుటకు నేనొనరించుయత్నమే నానుడివిన రహస్యము,

ఆషాబి.—అంతటిసంతోష సమయంబున నీకు సంతసమ్ము గూర్పనని నీకు సందియమా? అంతటికృతఘ్నురాలనా? దైవము నీయుద్యమంబునకుఁ దోడయి యీరాజ్యమునుండి ననుఁ దొలఁగించితివేని ననుసార్వకాలము రక్షించుకర్త నీవని నీవశముననుండెద. ఇది ముమ్మాటికి నిజము.

పటాణి.—రమణీమణీ! మనోహరమ్ములగు నీవాక్యజాలమ్ములు నావీనులకు నమృతపు సోనలు నించినవి. ఈరాజ్యమునుండి నినుఁ దొలఁగించునది నాపౌరుషంబున కొకవిషయమ్ముకాదు. ఈహిందూరాజ్యమునే నేఁదొలఁగింప యత్నించుచున్న వాఁడను,

ఆషాబి.—హా! హా! అంతటి సంతోషసమయమ్ము తటస్థించునా?

మహారాణి.—అంతయొనరించినకదా నాకు సంతసమ్మగు. మనకులమునకో సంతసమ్ముకలుగు.

(లోనుండి ఆపాబియను శబ్దము వినవచ్చును.)

ఆపాబి.—నాపేరనెవరో పిలుచుచున్నవారు. నేఁబోయివచ్చెద. సమయము చిక్కినపుడెల్ల నీవిచటికివచ్చి మాటలాడిపొమ్ము. నేవెళ్లెద.

(నిష్క్రమము.)

పఠాని.—(స్వగ॥) నేఁడుగదా నేధన్యుఁడనైతి. నాకోరినకోరికలీరిక లెత్తైను. ఇఁకఫలమునకు మూలము నాప్రయత్నమే...భామినీసుల్తానులు పౌరుషంబువిడి భామలంబలె నసూయాపరులై శుష్కకలహములచేఁ దమతమరాజ్యములను దామే శుష్కింపఁ జేయుచున్నవారు. ఆకారణంబునఁగదా యీహిందూరాజు మాయావింబోలి మాయలుపన్ని వారిఁ బరిపరివిధములఁ బరిభవించుచున్నవాఁడు. వారిలోనైకమత్యముండిన నీహిందూరాజ్యమెపుడో పోయియుండెను. ఇపుడేమూయెను! ఎటులనయిన నొకసందర్భము గలిగించుకొని బీజాపురమునకువెళ్లి సుల్తానులకు నైకమత్యతఁగల్పింపఁజేసి యుద్ధమునకుఁ గలిగినప్రుడు హిందువులలో సమ్మోహకలహములు పెంచి యుభయులపాలిమృత్యువునయ్యెద.... హా! ననుఁజూడ నిచ్ఛయించి నాతల్లి బీజాపూరుకురమ్మని జాబువ్రాసినదిగదా? ...పోవలెను. ఈ రామరాజు నాపైఁగోపమున మాటలాడినపుడు నాతండ్రి తురుష్కుఁడుకాఁడని పొడిచివచించెను. నాతండ్రివిషయంబున నాతల్లిని జేనపుడెల్లఁ గన్నీరువిడుచుచుండెనుగాని యథార్థమెఱిఁగింపదు

య్యో. నాపుట్టుకనుగుఱించి యెద్దియో యొకరహస్యమున్నది. నాతల్లికిఁ దెలిసి యుండవలెను. కఠినతవహించి యామెను బ్రశ్నించి వాస్తవము దెలిసికొనియెద. నాచర్య నాతల్లి మనంబున కించుక క్లేశకరముగనుండును. ఎటులకానీ నావార్త నేఁ దెలియకతీరదు. నిన్నటి దినమాస్థానమునకువచ్చిన సంగీతపాఠకునకు సంభావన తానియ్యక యీరామరాజు బీజాపూరు సుల్తానుకుఁ గాగిదము వ్రాసెను. ఆపాఠకునిఁబిలిచికొని నేఁబోయి యీరెండురాజ్యములకు వైరముపెంచెద. చేయునదంతయుఁ జేసెద. రామరాజువద్దకుఁ బోయెద.

(నిష్క్రమము.)

రామరాజ చరిత్రము

తృతీయాంకము.—ప్రథమరంగము.

(౦)

బీజాపూరు.—కాళరాత్రి.

కాళరాత్రి.—

ఉ. [illegible] నీ తురుష్కులకు సాయముసేయఁగ నెంతజూచినన్
[illegible] మూర్ఖబుద్ధి, మతివంతులుగారు, స్వదేశనాశనం
[illegible] చింతలేక కలహింతురు, హిందువులుబ్బినవ్వఁగా!
[illegible] హీనతకేసెటులోపగానగున్?

[illegible] సహాయసంపదఁగలిగింప నేఁబడు ప్రయాస మంతయు [illegible]. మచ్చరమ్ము పెచ్చుపెఱిగి వీరు తమలోఁదాము కల [illegible] స్వదేశనాశనమునకు వైరులకు దారిఁ జూపుచున్నవారు. హిందువులు [illegible] నా వైరులగు సరస్వతీ భార్గవుల పాలనచే [illegible]న్నవారు. ఇది నేఁగన్నులారఁగాంచి యోర్వఁగలనే? ఈ [illegible] నైకమత్యతఁగల్పించి హిందువులపై మతద్వేషంబుఁ [illegible] నాకు వైరిశుద్ధికి దారి కలుఁగదు. అట్టితఱి [illegible] నాపరాక్రమము! విద్యాధనము తనకున్నదని [illegible] సరస్వతి నన్నెన్నిమాటలాడెను! ధనసంపద తనకున్న [illegible] భార్గవి యెక్కయనిమైన నను గౌరవింపక [illegible] మాటలాడెను! కొన్నిదినంబులు వీరు నిక్కనీల్గి [illegible]. [illegible] మీసరమ్ములు తుదకుఁదేటతెల్లమగు. ఇప్పు [illegible] బాధించి యీదేశమునుండి తఱుమకున్న నా [illegible]! నా పౌరుషనామము కాళరాత్రియా! కాళ [illegible] మూఁడు కందురుగాక.

(నిష్క్రమము.)

తృతీయాంకము.—ద్వితీయరంగము.

బీజాపూరు.

ఏదిల్‌షా, కుతుబ్షా, మంత్రులు, పటాణి, సంగీత పాఠకులు.

ఏదిల్‌షా.—(కుతుబ్షానుఁజూచి) మిత్రమా! చిరకాలవైరియైన హుసేను నిజాంషాను జయించి మించితినను సంతసంబు నామానసంబున కించుకయైనఁ గలుగదుగదా? మన మతమునకే జన్మవిరోధియయిన రామరాజు సాహాయ్యమునఁగదా నేజయముగంటిని. అట్టిజయము మన రాష్ట్రక్షయమునకుఁ గారణంబని యనయము చింతించుచున్నాడను. అయ్యో! ఆహిందూరాజు తనకుఁ జయముగలిగెనని మదించి మనమతమందిరములలోఁ గారానిపనులన్నియుఁ గావించెనని వింటిని. కన్నులారఁగంటిని. మిన్నకయుంటిని. ఏమిసేయుదును? ముదగల్లు నవాబు సుతను చెఱఁబట్టి తనయాస్థానమున మోముముసుఁగుఁదప్పించి యవమానపఱచెనఁట. అకటా! ఖామినీ సుల్తానుల దుర్దశ కెంత చింతించినను తీరకయున్నది.

చ॥ కటకట! మిత్రమా! కఠినకాలము ప్రాప్తిలె మాకు నిత్తఱిన్
కుటిలవిచారులై మిగుల కుట్రలు పన్నుచు హిందువుల్ మహో
త్కటపదవిన్ వహించి యధికారము మాపయిఁ జేయుచుందు ర
న్నిటమనకున్ విరుద్ధముగ. నేనెటు కన్నులఁ జూచి యోర్చుదున్?

కుతుబ్షా.—మిత్రమా! గతమునకు వెతయేల? ఇన్ని విపత్తులకుఁ గారణంబు నీవుగదా? చక్కఁగ నాలోచింపుము. అహమన్నగరు వారిపై నిర్నిమిత్త విరుద్ధంబుఁ బెంచినది నీవుకావా? నిష్కారణమ్ముగ నాపై రణమొనరింప సమకట్టినది నీవుకావా? ఆహిందువుల మందిరమునకుఁబోయి యవ

మానపడియయినను వారిసాహాయ్యము వేఁడినది నీవుకావా? భామినీ సుల్తానులకిన్ని యమానుషంబులు సంభవింపఁజేసినది నీవుకావా? వ్రేలు సూపిన హస్తము మ్రింగఁ జాలిన హిందువులు నిన్నింతటితో వదలుదురా? ఇప్పుడైనను నీమచ్చరమతి మాని నీమతమువారితో నైకమత్యముగల్పించికొని హిందువులపై మతయుద్ధంబు సేసితివేని వారి గర్వమించుక యడఁగునని నాకుందోఁచెడు.

ఏడిల్‌షా.—మిత్రమా! నీపలికినపలుకులు వీనులకు ములుకులై తోఁచినను నిజము విచారింప నవియన్నియు యథార్థములు, కార్యముమీరినది. కర్తవ్యంబుగదా ప్రస్తుతమాలోచనీయంబు?

కుతుబ్షా.—మిత్రమా! నీవు నాహితము వింటివేని మనకోరికలెల్ల ఫలించు, అటుకాదేని భామినీ సుల్తానులెల్లరు విజయనగరాధిపుని పాదసేవ చేయుదాసులై యుండ వలసినకాలమువచ్చు.

ఏడిల్‌షా.—నీహితమెద్ది?

కుతుబ్షా.—మిత్రమా! అహమన్నగరు, బీడరు, బెలగాము సుల్తానులతో నీవుమైత్రి యొనరింపవలయును.

ఏడిల్‌షా.—సఖా! బీడరు- బెలగాము సుల్తానులు ననునమ్మెదురు. అహమన్నగరు సుల్తానెటునమ్మును?

కుతుబ్షా.—నిజము- నిజము- వట్టిమాటలతో నతఁడు నినునమ్మఁడు, మీయుభయ రాజ్యంబులు వివాహబాంధవ్యములను పాశంబులఁగట్టఁబడవలెను,

ఏడిల్‌షా.—అదియెటుల?

కుతుబ్షా.—హుశ్శేను నిజాంషా కొమార్తెయగు చాందుబీబి నీరాణిగా గైకొనవలయును.

ఏడిల్షా.—ఆహా! సంతోషముగా నొనరింతును. అంతటి సుందరీమణి, యంతటి వివేకఖని నామానినిఁజేయు భాగ్యంబునకంటె హెచ్చుభాగ్యంబు వేఱొకటికలదా?

కుతుబ్షా.—మఱియొకటి. నీచెల్లెలును హుశ్శేను నిజాంషా కొమారుఁడగు ముర్తిజాకిచ్చి పరిణయంబొనరింపవలయు.

ఏడిల్షా.—అదియెటులొనఁగూడును? నాసోదరి నేనెటులయిన ఢిల్లీపాదుషా కొమారునకిచ్చి వారితోసంబంధములు గల్పించుకొనవలెనని యత్నించుచున్నాడను.

కుతుబ్షా.—అనవరతము నీవిట్టి దురాలోచనలు చేయుచుందువు కావున నిన్నెవ్వరునమ్మరు. పాదుషా సంబంధము, భామినీ సుల్తానుల స్వాతంత్ర్యముపాలి బంధనముగాదా? పాదుషా యీదేశమునఁ బాదముంచినచో భామినీ సుల్తానులకు నధికార్తియగునుగాని యధికారముండునా?

ఏడిల్షా.—నిజము - నిజము - నీవు దూరాలోచన పరుఁడవు? నీయిష్టము రీతిఁగానిమ్ము! అహమ్మదు నిజాంషా నీయభీష్టంబునకు సమ్మతించునా?

కుతుబ్షా.—ఆపని నెరవేర్చుట నాపని - నేనింతకుమున్నె వారినెల్లరఁ గని హిందూరాజ్యనాశన కారణంబు లాలోచించినాను. నాయాలోచనలకు నెల్లరు సమ్మతించినారు.

ఏడిల్‌షా.—మిత్రమా! నీహితమవశ్యానుసరణీయంబు. ఇఁక నాల
శ్యంబుచేయక చేయఁదగిన కార్యంబెల్లఁ గావింపుము. మిత్రమా!
ఆహింమారాజుతో వైరమునకుఁ గారణముఁ గనిపెట్టవలెనుగదా!

కుతుబ్షా.—దానికేలయాలోచన?

(ద్వారపాలకుండొకఁడువచ్చి వందనంబులిడి.)

ద్వారపాలకుఁడు.—మహాప్రభూ! విజయనగరమునుండి సేనానియొకఁ
డు తమదర్శనంబునకై ద్వారమ్మునఁ గాచియున్నాఁడు.

ఏడిల్‌షా.—రానిమ్ము.

(ద్వారపాలకుని నిష్క్రమము.)

(కుతుబ్షానుజూచి) మిత్రమా! విజయనగరము సేనాని యేల వచ్చి
యుండును?

కుతుబ్షా.—మఱేమియుండును? నీకెద్దియయిన నొకయాజ్ఞ యొసఁగు
టకు వచ్చియుండును. మనమందఱము తనపదదాసులనిక చా యతఁ
డెంచియున్నాఁడు.

(పటాణిప్రవేశము)

పటాణి.—మహాప్రభూ! వందనంబులు.

ఏడిల్‌షా.—సేనానీ! మీయేలికకు క్షేమమా?

పటాణి.—మహాప్రభూ! ప్రబలారివార నిబిడాంధకార నివారకప్రచం
డకర తీక్ష్ణభానులు, విపులాభిమానతజాత భూజాతనిర్మూలనకరబ్ర
హ్మాభానులు. ఘోరవైరి నారిజనముఖకమలవినాశకర హిమభాను
లగు భామినీ సుల్తానులు కృష్ణపక్ష చంద్రునిఁబలె దినదినము క్షీ

యించుచుండ మాయేలిక క్షేమంబునకుఁ గొఱంతయేల కలుగును?

కుతుబ్షా.—(సేనానింజూచి) సేనానీ - నీవు యథార్థము వచించితివి. యత్నముతప్పి యుదరపోషణార్థమై నీవా హిందువులను సేవించిన ను పుట్టుకనుండివచ్చిన మతాభిమానంబు మఱచుట సాధ్యమా? సేనానీ! నీరాకకుఁ గతంబేమి?

పటాణి.—ప్రభువులారా! మారాజసభకొక సంగీతపాఠకుఁడు వచ్చి పాడెను. దానికి మారాజుమెచ్చి వానికిఁదగిన బహుమానము వీరితో నిప్పించులాగు నాకాజ్ఞయొసఁగెను. ఇదియే నారాకకుఁగతంబు.

ఏదిల్షా.—ఏమీ! తనసభను పాడిన పాఠకునకు బహుమానంబు నేఁ జేయుదునని మీరాజు తలఁచెనా?

పటాణి.—మహాప్రభూ! నేనించుక సందియింప మారాజు కోపగించుకొని యాడినమాటలీసభను నేను వచింపనలవికాదు.

ఏదిల్షా.—సేనానీ! నీకేభయమువలదు, నీరాజాడిన పలుకులేవి?

పటాణి.—మహాప్రభూ! ఆమాటలు సేవకుఁడుగానున్న నాకే సర్వాసహ్యాముగనుండ మీరెటులోర్తురు?

ఏదిల్షా.—సేనానీ! మీరాజుసలిపిన కృత్యంబులన్నియు నోర్చిన నేని పుడామాటలకుఁ గినియను. ఆలస్యంబుసేయక పలుకుము.

పటాణి.—ప్రభూ! తాను కాలుముచ్చెతో చూపినపని ఖామినీ సుల్తానులు తలతోఁజేయుదురని నిండుసభను బలికెను. నేనది సహింపక యెదిరించితి. నన్నుసైతమవమానపఱచి సంగీతపాఠకునిఁ బిలిచికొని నీవేపొమ్మని నాకాజ్ఞయిడెను. మహమ్మదీయనుల కింతటి దురవస్థ కలిగనేయని కుందుచు వచ్చితిని.

ఏదిల్‌షా.—(మండిపడి) సేనానీ! అవమానాగ్నిం బడి నీవు తపించు చున్నావని నీ ముఖభావంబు దెలిపెడు. ఆరాజు సేవమాని నీవిచట నాసేనానిగ నుండుము.

కుతుబ్షా.—(సేనానింజూచి) నిజము- సేనానీ! నీవచటి స్థితిగతులు చక్కఁగఁ దెలిసినవాఁడవు. సమయము వచ్చినపుడు మాజయమునకు సాహాయ్యుఁడుగా నుండుము. పటాణివై హిందూరాజును గొలుచుటకంటె నవమానంబు వేఱొకటికలదా?

పటాణి.— మహాప్రభూ! నేనీదేశపువాఁడను. నాతల్లి యిపుడీపురి నున్నది. కావున నేనెచట నిలిచినను నామానసము నాప్రభువులయిన సుల్తానుల రాజ్యాభివృద్ధిఁ గోరుచుండును. ఇదినిక్కపుమాట. ఆహిందూరాజును నేఁ గొలిచినను దన్నాశనంబునకే నేదారివెదకుచుందును. అందులకుఁ గారణంబున్నది. మీరీరీతి నిర్వీర్యులై కుందుటఁజూచి చేయునది లేక యత్నముమీఱి యచట నిలిచినాఁడను.

ఏదిల్‌షా.—సేనానీ! నీయభిప్రాయంబు దెలిసితి. అంతటి సమయము వచ్చినపుడు వైరిమండలములలోనున్న నీవు మావాఁడుగా నుండువని వాగ్దానమిచ్చినచో హిందూరాజ్య నాశనమునకుఁదగిన మార్గంబు వెదకెద.

పటాణి.—మహాప్రభూ: మీమతదాసునుండి వాగ్దానమా? వలయునని న నాచేయుప్రతిన వినుఁడు.

సీ॥ క్షీరనీరన్యాయ మారసి వారిలోఁ గలసియుందుదుఁ గొంతకాలమునఘ
సమ్మోహకలహంబు సంఘటిల్లఁగఁజేసి। సంక్షోభమొనరింతు సమరమునను.
కలనులోఁ దెగటారి బలము పైఁబడనెన్నఁ గార్యము చెడునని కలఁచి కలఁతె
సంకులయూథంబు సంభవించిన తఱి వేచిరాజు శిరంబు దూఁచివైతు॥

అదియు నిదియును జేయుదుననుచుంటిఁ గే
నేల? కర్ణాటకాంధ్ర భూమిక సార్వ
భౌమపదవిని నీడ్చి మీ పాదకమల
ములను జేర్చెద నిక్కము ముదముగనుఁడి॥

ఏడిల్‌షా.—సేనానీ! ముదమందితి. మనమతస్థులందఱిట్టి మతాభిమానులై యుండినచోఁ బ్రపంచంబున వేఱొకమతము బుట్టియుండునా? సేనానీ! నీవెంబడించిన సంగీతపాఠకుఁ డెచటయున్నవాఁడు? పిలిపింపుము. ఆహిందూరాజుతోఁ గలహంబున కీవిషయంబే మూల కారణంబొనరించెద.

పటాణి.—మహాప్రభూ! చిత్తము. అతనినిఁబిలిచి కొనివచ్చెద.
(పటాణిపోయి వెలినున్న సంగీతపాఠకుని పిలిచికొనివచ్చును.)
మహాప్రభూ! ఇతఁడే నావచించిన సంగీతపాఠకుఁడు.

ఏడిల్‌షా.—అయ్యా: ఏదీ నీ సంగీతప్రజ్ఞ వెల్లడింపుము

సం॥ పా॥ మహాప్రభూ! మంచిది. (ఏదోయొక కృతిపాడును.)

ఏడిల్‌షా.—పాపము- ఈపాఠకుఁడు దేశదేశపు నీరుద్రావిన కారణంబున వణుకుడు వాయువులేచినది. చికిత్సచేయింపవలెను. తత్కారణంబుననే రామరాజిచటికిఁ బంపియుండును (ఏవడురా సేవకుఁడు! అని పిలుచును.)

(సేవకుని ప్రవేశము.)

సేవకుఁడు.—మహాప్రభూ: సేవకుఁడు వచ్చినాడను.

ఏడిల్‌షా.—ఇనుపగరిటెలు రెండుఁగాఁచి యీపాఠకుని గొంతువెనుక రెండు వాఁతలు వేయుము.

పాఠకుఁడు.—మహారాజా: నాకువాయువు లేదు. వాఁతలువలదు.

ఏడిల్‌షా.—అయ్యా! నీవు భయపడవలదు. త్వరలో గుణమగును. నీ పాటలు నీవు పాడుచుండుము.

(పాఠకుఁడు పాటలుపాడుచుండును.)

సేవకుఁడు.—(రెండు గరిటెలు తెచ్చి వెనుకనుండి వాఁతలు వేయును.)

పాఠకుఁడు.—హా! హా! యనియఱచి లేచి గంతులు వేయును.

ఏడిల్‌షా.—అయ్యా! నీకు రోగము గుణమైనది.

పాఠకుఁడు.—ప్రభూ! నాప్రాణము పోయినది.

ఏడిల్‌షా.—అయ్యా! నీప్రాణము పోయినను బోనిమ్ము. నీకిట్టిరోగము మరలరాదు.

పాఠకుఁడు.—అగ్నిపుటము పెట్టిన మీదట రోగమువచ్చునా?

ఏడిల్‌షా.—అయ్యా! నీ వివాహమునకన్నియు బహుమానమ్ముగనిచ్చి పంపవలెనని మీ రాజుగారు మందలించినారు. ఇచ్చటనే మీవివాహం బుచేయించెద (సేవకునిఁజూచి) సేవకా! ఒకమతంగకన్యనుఁబట్టి తెమ్ము. ఈబ్రాహ్మణ వరునకిచ్చి పెండ్లిచేయింతము.

పాఠకుఁడు.—ప్రభూ! అట్టిపెండ్లి నాకేల? ఊఱకవదలిన నాదారినేఁ బోయెద.

ఏడిల్‌షా.—దారినడచుటకు నీకు వాహనము వలదా? నీకది నవీన వాహనముగనుండవలెను గదా? (సేవకునిఁజూచి)

సేవకా! బాగామదించిన చాకలింటి గాడిదపై నీ పాఠకుని యెక్కించి ముఖముపై మూడునామములుంచి విజయనగరపు రాజునగరమున వీనిని వదలిరమ్ము.

పటాణి.—ఏమండీ సుల్తానుగారూ! విజయనగరపు రాజునకుఁ జేయు మర్యాద యిదియేనా? అతనిసాహాయ్యమున మీరందిన మేలు మఱచితిరా! ఇచటజరిగిన యవమానవార్తలు వారికి నేఁ దెలుపనని తలఁచితిరియా?? ఇంతటి యమానుషకృత్యమా?

పీడిల్‌షా.—సేనానీ? హిందూరాజునకు మహమ్మదీయక్ సుల్తానులు చేయు మర్యాద లింతకంటె హెచ్చులేవు. నీవు వైళమ్మె వెళ్ళి మానుండి మీరాజపురుషులు గొనిన ప్రదేశములెల్ల మాకు మరల నిడి మాశరణాగతుఁడయి యుండినచో మేమతని సామంతరాజుగా భావింతుము. కాదని కలహంబునకు వచ్చినచో వానిదేశమెల్లఁగాల్చి బూడిదచేయుదుము. ఈవార్త రామరాజునకుఁదెలిపి బదులువ్రాయించుము. నీవు వెడలిపొమ్ము.

పటాణి.—ప్రభూ: బాగుగసన్మానించితిరి, ఇచటిమాటలు ప్రాణముండువఱకు మఱవను. పోయివచ్చెదను.

పారకుఁడు.—ప్రభూ! పోయివచ్చెదను.

పీడిల్‌షా.—అయ్యా: నాసేవకుఁడు నీకేయాయాసంబు గాకిక ఖరవాహనముపైఁ బిలిచికొని పోవును. ఈపట్టణమున నెక్కించి విజయనగరాధీశ్వరుని యాస్థానమున దించును. క్షేమముగఁబోయిరమ్ము.

సేవకుఁడు.—రావయ్యా! రా! అని పిలుచుకొని పోవును

పార॥—(స్వగ॥) ఇది స్వాకర్మ. ఇన్నిదినంబులు సంగీతవిద్య నేర్చినందుకు ఫలము.

(నిష్క్రమము.)

పీడిల్‌షా.—(కుతుబ్షానుఁజూచి) మిత్రమా! హిందూరాజుతోఁ గల

హాంబునకుఁ గాలుద్రొవ్వితిమి: ఇఁక మనలో నైకమత్యము గలిగించునది నీ భారము.

కుతుబ్షా.—సఖా! ఆవిషయంబున నే సందియము లేదు. ఇది కాలహరణంబునకుఁ గాలంబుగాదు. శైళమే వెళ్ళుదము.

ఏదిల్షా.—మంచిది. (నిష్క్రమము);

తృతీయాంకము.—తృతీయరంగము.

—(*) పటాణి. అతనితల్లి మహాబూబుబీ. (*)—

పటాణి శా॥ తల్లీ! యేమికతంబు నీవిటులవంతన్ జిక్కి యేమాట రం
జిల్లన్బల్కక, మోమువంచెదవు? హా నిశ్శ్వాసి. నాపల్కులన్
జెల్లన్ బో! యహితంబులుండునె? యశశ్రీయుక్తుఁడౌ పుత్రు రా
గిల్లన్ జేయక మానమూనఁదగునే! గేయంబె? మాటాడవే.

మాతా: నాపలుకులకు మాఱుపలుకక కన్నీరు గార్చుచు మోము వంచితివేల? నేనడిగిన ప్రశ్నయందుఁ దప్పేమి? సుతుఁడు తనతండ్రి కులనామములు, స్థితిగతులు, తెలిసికొనుట తప్పా? ఎన్నిమారులు నేనా విషయమున నిన్నడిగినను నీవు వ్యసనంబు సూచించుచు మౌనము వహించెదవేల? ఎవరయినను నీ తండ్రిపేరేమని నన్నడిగిన నేనేమి బదులిడుదు?

మహాబూబుబీ.—(నిట్టూర్పు విడుచుచు) కుమారా! నీవు పలుమారు నన్నీరితిఁ బ్రశ్నించుచువచ్చితివి. అక్కాలమునందెల్ల నాకు మితిలేని వ్యాకులత సంభవించుచుండెను. అదికని నీవు నన్నీ విషయంబునఁ బ్రశ్నింపమానితివి. మానితివని సంతసమందియుంటిని. మరల నీ

తూరి కుచ్చి క్రుచ్చి యడుగఁజొచ్చితివి. వలదనినను వినవు. నీ తండ్రియునికి నీకుఁదెలియనిదే మేలు.

పటాణి.—మాతా! జనకుని కులనామములఁ దెలియని సుతుని జన్మ మేల? అదిమెఱింగింప సంకోచంబు నీకేల?

మహబూబునీ.—కుమారా! అది తెలిసినచో నీకువచ్చు లాభ మేమి?

పటాణి.—తల్లీ! అప్పుడుగదా నాజననౌన్నత్య హీనతలు నాకుఁదెలియును.

మహ॥—(చింతించుచు) కుమారా! మొఱకుపట్టు పట్టి యీరీతి ననుబాధించుట ధర్మముగాదు. ఆమాట లిఁకఁజాలింపుము. పుత్రా! నిన్నేలు రామరాజు సుఖమున నున్నవాఁడా? నీయందు ప్రేమ తప్పదుగదా?

పటాణి.—తల్లీ! ఆ రామరాజు సుఖంబునకే లోపంబులేదు. అతఁడు నా విషయంబున మిక్కిలి ప్రేమఁజూపుచున్నాడు.

మహ॥—కుమారా! నీవతని భయభక్తులతో సేవించుచున్నావా?

పటాణి.—అమ్మా! అది యేమోకాని నేనతనిఁ జూచినప్పటినుండి యెప్పుడెపుడు వానింబట్టి చంపుదునాయను తలంపుగలుచున్నది.

మహ॥—(నిట్టూర్పు విడుచుచు మోమువంచికొని) కుమారా! ఏలినవానిపై నీవట్టిద్రోహములఁ దలఁచుట న్యాయమా?

పటాణి.—తల్లీ! అది ధర్మముకాదని యెన్నిమారులు నేఁదలఁచినను వాఁడు మన మతస్థులనుంచు బాధలను జూచినపుడెల్ల నాకాతలంపు మరల నిమ్మడించుచున్నయది.

మహ॥.—కుమారా! హిందూరాజులకు మనమతముపై దాక్షిణ్యముండునా? మనమతమువారికి హిందువులపై నభిమానముండునా?

పటాణి.— మహమ్మదీయకులమునబుట్టిన నేనట్టి హింసలు చూచి యోర్వఁగలనా? అయ్యో! పోయిన సంవత్సరమున ముదగల్లున బాబు బిడ్డను బట్టి తెచ్చి యాస్థానమున నవమాన పఱచి మోము ముసుఁగుఁ దీయించెను.

మహ॥—ఏమీ! ఈదుర్గుణమును నతడింకను వదలలేదా?

పటాణి.—తల్లీ! “ఇంకనూ వదలలేదా” యనుకారణంబేమి?

మహ.—కుమారా! చిన్ననాటినుండి యీ రామరాజునకిట్టి దుర్గుణంబులు గలవనియంటిని,

పటాణి.—అమ్మా! అదినీ కెటుల తెలియును?

మహ.—(ఆలోచించి) వినకలిచే.

పటాణి.—తల్లీ! అట్టి దుర్గుణాధికుండు వాఁడనికదా నేను వానిఁజంప బ్రతిజ్ఞ చేసినాఁడను.

మహ.—కుమారా! ఇట్టిబుద్ధి నీకుఁ దగదు. ఏలినవానిపై ద్రోహంబు తలఁచుట తనతండ్రిపై ద్రోహంబు తలఁచుట కాదా?

పటాణి.—తల్లీ! దుర్మార్గుఁడు తండ్రి యయిననేమి? మఱియెవఁడైననేమిఁ శిక్షార్హుఁడే కాఁడా?

మహ. మ॥ తనయా! భూరిదయామయాత్ముఁడసుమా దన్నేలు భూమీశు దు
ర్గుణముల్ దాసునకెన్నఁగానగునె? యాద్రోహంబు నిన్మంపదే?
చనదే చెడ్డతలంపు మానుమిఁక? వంశక్షీణమీ కార్య మె
వ్వనికైనన్ దగునేర? చేటగును యావజ్జీవ, మాలింపరా!

పటాణి.—తల్లి! పరమతస్థుని బాధించుట దోహమా? ఎవరిది ద్రోహ ము? ఎవనికిఁ జేటగును?

సీ॥ రాణించి పైదు పటాణి యాదిగఁగల
మనమతస్థులు హెచ్చి మనుదురమ్మ.
భామినీరాజుల - నామము జనులకు
దండనతంత్రమై యుండునమ్మ.
యవననారీగణ - మవమానకీలలఁ
జిక్కక మాన్యతఁజెలఁగునమ్మ.
విగ్రహపూజ స - మగ్రము లయమయి
యేకమతమ్మిల నెసఁగునమ్మ.

గీ॥ నీదుపుత్రుని సత్కీర్తి నిండునమ్మ.
ఇందుఁబాతక మెద్దియుఁ బొందదమ్మ
నిందరాదమ్మ మతముపెంపొందునమ్మ
కుందవలదమ్మ సంతసమందవమ్మ.

తల్లీ! ఇట్టికార్యములనుండి పాతకమువచ్చునా? మనమతమును వృద్ధిపఱచుట తప్పా? అది శ్రేయోభివృద్ధికి ముప్పగునా?

మహాబూబుబీ.—(చింతించుచు. స్వగతము) (వీనిమార్గము వేఱయినది. ఎట్టులనైన మరలింపవలెను.) తనయా! ఆ రామరాజు నీకేద్రోహం బొనర్చెను? అతని విషయంబున నింతకఠినత వహింపనేల? నీవచటఁజేరిన కొన్నిదినంబులలో నీకు సేనాధిపత్యమిచ్చి కరుణించెనుగదా? నీయెడలఁ బుత్రవాత్సల్యము జూపుచున్నవాఁడుగదా?

పటాణి.—తల్లీ! అతఁడు నాకే మేలొనర్చినను నాకది కీడుగం దోఁచుచుండును. తల్లీ! అతని విషయంబున నీకేల యింత యభిమానము?

మహ.—(ఆలోచించి) తనయా! వాని పేరనిన నాశరీరము నిట్టనిల్వుగ మండుచున్నది. అయినను వాఁడు నీతండ్రియని నీకింతదూరము నీకిఁ దెలిపితి.

పటాణి.—(ఉలిక్కిపడి) తల్లీ! ఆ దురాత్ముఁడు నాజనకుండెటుల?

మహబూబుబీ.—తనయా! నన్నీరీతిఁ బ్రశ్నింపఁదగదు. చిన్ననాఁడు నాభర్త వాని బాధలకు గురియయ్యెను. నేఁజెఱఁజిక్కితి. నాభర్త మడసెను. ఆ రామరాజు నా యిలువాసిఁజెఱచెను. నే నినుఁగని యీపురిఁజేరితి. కొన్ని దినంబులు నినుఁబెంచి సంరక్షణాధికారి యతఁడనియెంచి యతనివద్దకు నినుఁబంపితి. ఇఁక నన్నె ప్రశ్న లడుగకుము. నాకు దేహమెల్ల వడకుచు నేలఁబడురీతినున్నది. నేను లోపల వెళ్ళి యించుక విశ్రమించికొనియెద.

(నిష్క్రమము.)

పటాణి.—(చింతించుచు) నామనంబెంతటి వ్యాకులతకు నాకరంబయ్యెను? ఈ యడుగరాని ప్రశ్న నాతల్లిని నేనేలయడిగితిని? నాతల్లివలదనినను నేనేల మొఱకుపట్టు పట్టితిని? రెండువిధముల సంకటము నాకుఁ బ్రాప్తించెనుగదా! ఏమిచేయుదు? నాపట్టుదల సాధింపఁబట్టు పట్టితి నేని పితృఘాతకుఁడయ్యెద. వదలితినేని నాప్రతీనకు భంగము కలుగు. ఆ బీబ్బోకవతి యెదుట యెన్నెన్నియో బీరములు పలికితి. భామినీ సుల్తానులకు జయము గలిగించెదనని నేఁడుగదా యీ సుల్తానుగారి యెదుట మాట యిచ్చివచ్చితి. ఇవియన్నియు నారడిపాల్పాఱచి నే భువిమనుటెటుల? ...... (తలయూఁచి) ఏమీ! నా తల్లియిమి పలికెను? ఆ రామరాజు పేరనినఁ దనశరీరము నిట్ట ని

ల్పైన మంచుననికదా పలికెను. నాతల్లిని నెంతబాధపెట్టి యవ
మానపఱచెనోగదా! అయ్యో! నాతండ్రిని వీఁడెంత బాధపెట్టె
నో! వీనిదౌష్ట్యమునకుఁ దుదికలిగింపక వదలితినేని మహిలో మహ
మ్మదీయుల మతమే యడుగంటులాగొనరించునుగదా. ఇట్టియుద్యో
మంబున నోడితినేని నాకగు నష్టమేమి? నాశరీరక్షయమా? అందులకు
నే సరకుసేయను. నాతల్లి వ్యసనమా? ఈఘువి నామె బ్రదుకు గ
డియలపై నున్నది. అది యొక విషయములోనిది కాదు. ఇక నా
వలచిన నారీమణి విషయమా? నాయనంతర మెవనికే గతినందిన
నేమి? ఒకవేళ నాయత్నము ఫలించెనేని నెంతసంతసము నాకుఁగ
లుగు! ఆయువతి నాచెంతఁజేరును. నేనొక నబాబుగా దేశమేలుదు.
నాజననమూల మెవరికిఁ దెలియు? అదిరహస్యముగ నుండినం జా
లు. నాయుద్యమంబునకీయుదంతంబు ఱెక్కలు కట్టెను. చూపె
ద నాపరాక్రమము,

ఉ॥ ఆజిని, రామరాజుఁ దెగటార్చి యశంబునమించి నామతం
బోజనుఁ బెంచి యాంధ్రవిభులోటిలి సత్వమువీడి దాసులై
బీజపురాధినేత పదపీఠమె మాబ్రదుకంచు నెన్నఁగా
యీజనులెల్ల నన్నునుతియింపఁగఁజేయుదు నన్నిరీతులన్.

ఇదినా నిర్ధారణము, ఇఁకనిందుండి కాలంబుగడపనేల? నాతల్లి నూ
ఱడించి బీజపురిఁ జేరెద. ;

(నిష్క్రమణము.)

రామరాజు చరిత్రము.

—* తురీయాంకము. ప్రథమరంగము. *—

విద్యానగరము, అంతఃపురము, రామరాజు, తిరుమలాంబ,

కమలాక్షి. (సఖి.)

తిరుమలాంబ.—(తల్పమునఁ బరుండి యదరి దిగ్గున లేచును.)

కమలాక్షి.—అమ్మా! అటులేల భీతిలి లేచితివి? దేహమంతయు వడకుచున్నదియే! కారణంబేమి? కన్నీరేలగార్చెదవు?

తిరుమలాంబ.—కమలాక్షీ! నాకేమియో భయమయ్యెడి. ఎన్నడును లేక యీనాఁడు పగటిపూట నిద్రవచ్చెను. నిద్రలో నేఁ బడరాని కష్టములనుభవించితి. మనరాజ్యవైభవమొకదినములో నీటంగలసిపోయెను. నేనపుడు పడినకష్టంబు నోటనుడువనలవికాదు. అందుల [illegible] స్వప్నాంతముగ నాశరీరమంతయు నపశకునములకు నాలవాలమైనది. ఇదిగో చూడు. నాకుడికన్ను మిడిసిపోవునట్లదరుచున్నది. నాకుడిభుజ మెగాదిగ నెగురుచున్నది. నాకుడితొడ చెదరుచున్నది. అయ్యో! సఖీ!

సీ॥ ఎంతటి విపత్తి నెదురీద సమకట్టి దరిగానరైతి నిత్తఱినిఁ దరుణి!
ప్రాణేశు శిరమునుబట్టి త్రొక్కెను గటా! కరుణయించుక లేక కాళరాత్రి!
[illegible]మైన మంగళసూత్రము తెంచె జ్యేష్ఠాదేవి తెంపుమిగుల!
[illegible] వాహనములఁ గాలిచి వెడలించె పురినుండి [illegible]!

గీ॥ నిట్టనిల్పునఁగాలెను పట్టణమ్ము।
చెట్టుగుట్టల పాలయి చెదరిపోతి।
సొంపుచెడి కాళ్లుసేతులు సొమ్మసిల్లె।
నిలను గూలితిఁ బాపిష్ఠి కలనుఁగంటి॥

చెలీ! కమలాక్షి! నాకేమియును దోఁచకయున్నది.

కమలాక్షి.—అమ్మా! ఇంచుక యూఱడిల్లుము. అది యేమియోగాని యిప్పటికిఁగొన్నిదినములుగ నీముఖవికాసమే తగ్గిపోయినది. బ్రాహ్మణులను బిలిపించి శాంతిచేయింపవలెను. పట్టణదేవతయైన యెల్లమ్మకు బలులిచ్చి యుత్సవము సల్పుము. ఇందునుండి నీకే యపాయములు గలుగకుండును. చింతించినఁ బ్రయోజనమ్ములేదు.

(రామరాజు ప్రవేశము. కమలాక్షి నిష్క్రమణము.)

తిరుమలాంబ.—(లేచి రామరాజు కూర్చున్న పిమ్మటఁ జింతించుచుఁ దలవంచికొని కూర్చునియుండును.)

రామరాజు.—ప్రేయసీ! నాతోఁ బ్రియములాడక చింతకు దలవంచుకొని కూర్చుంటివేల? నారణోత్సాహంబునకు నీక్రేఁగంటి చూపేగదా ప్రోత్సాహశక్తి? ఇంచుక నాదిక్కు చూడుమా? నీకింతటిదుఃఖంబునకు నెద్దికారణంబై పరిణమించె. చాలా! ఆతురక మొఱకులను రణరంగమునఁ బిలుకుమార్చు వఱకు నాకు సుఖములేదు గదా! ఆ పని నిష్పాదనరింప సమయము వచ్చినది. రేపటిదినంబుననే యుద్ధసన్నద్ధుఁడై నేవెడలుటకు సిద్ధపడి యున్నాడను. నీయనుమతి వేఁడ వచ్చినాడను.

తిరుమలాంబ.—(దిగ్గున లేచి) ప్రాణేశ్వరా! నన్ను మన్నించి యీతూరి నీరణసన్నాహములు నిలుపుము. ఆ మలకలతో కలయిక నెఱపుము.

నన్నుమన్నింపుము. క్షత్రియతరుణి యీరీతి రణోత్సాహ భంగము కలిగించుట యనుచితమనునది నాకుం దెలుసును. అయిన నీతఱి నేనట్టి యుత్సాహంపు మాటలాడుటకు నోరు లేకున్నది.

రామరాజు.—నారీమణీ! ఏమి యచ్చెరువిది? ఏమి విపరీతంబిది? ఈ బుద్ధి నీకెపుడలవాటాయెను? శస్త్ర జీవికులగు క్షత్రియులు భీరువులై పోరువదలుదురా? నాతీ! యీరీతి భీతిం జెందుటకుం గారణంబేమి?

తిరుమలాంబ.—ప్రాణనాథా! అదియేమియో కనులు మూసినతోడనె చెడుకలలు వడుచున్నవి. మనజనులందఱు నైశ్వర్యముతోఁ గోలుపోయినట్లు కలగంటిని. ముఖ్యము నామాంగల్యమునకే చాంచల్యము సంభవించినట్లయ్యెను. ఇదిగో నా దక్షిణశరీరభాగమంతయు నవశకునముల కాలవాలమాయెను. ఏమిసేయుదును?

రామరాజు.—కలనాడా! ఇట్టికలలా నిన్నుగలంతపఱచెను? కోకిలాలాపా! ఈ యపశకునములా నారణోత్సాహ భంగసూచకములు? వలజా! వలదీపలుకులు.

తిరుమలాంబ.—

చ॥ వదలుము నాథ! యిట్టితఱి నైరము; వేఁడెదనిన్ను; మానుమా
కదనము. కాలదేశములు గాంచుము; యెంచుము నాదు వాక్యముల్
ముదమని పోరఁబూనినను మూఁడును చేటొక కాలమందు; నీ
పదిమదినెన్నుమా; సుగములందుము; నాహితమాలకింపుమా॥

ప్రాణనాథా! ఎటులనయినను నామాటలుమన్నించి యీతూరి పోరుమాని యీ మలకలతోఁగలసి యుండుదురని ప్రార్థించుచున్నదానను. మీపదములపైఁ బడుదానను.

రామరాజు.—దేవీ! లెమ్ము. ఏటిమాటలివి?

చ॥ కలనకు నెక్కి పోటు మలకల్ గని నవ్వఁగ నింటనుండఁగాఁ
గల్గునె? మృగేంద్రుఁడౌ శత్రునిఁ గాంచిఁ దొలంగుచుఁ భీతిడాఁ గునే
కలభము వచ్చునంచు? మదిఁ గానవుగా! జగతీతలంబునన్
బలుకొర యుద్ధభీరువని భండనశూరులు నన్నుఁ జూడగన్?

కామినీమణీ! తురకలు మితిమీరి కేరి నను మాటలాడిరఁట. ఆమాటలు దుస్సహములైనవి. వారిని నామావశిష్టులం జేయక భూమిపై నేమన నేమి? చన నేమి? నాయుద్యమంబునకుఁ బ్రతి పలుకవలదు. ఫాలాక్షుఁడు సాక్షాత్కరించి ప్రాణభీతిఁ గెడిపినను భండనమ్మునఁ బ్రాణమ్ములు నీల్గుదునుగాని యెదపై శత్రువులనిడికొని యింటనుండఁజాలం. ఇదియె నాసంకల్పము.

తిరుమలాంబ.—ప్రాణనాథా! తమపట్టుదల యిట్టిదయియుండ నేనెంత వేఁడికొనిన నేమి ప్రయోజనము? మంచిది. తమకు జయమగుఁగాత.

రామరాజు.—దేవీ! నేఁజేయందగిన కార్యంబు హెచ్చుగనున్నది. పోయివచ్చెద.

(రామరాజు నిష్క్రమణము.)

తిరుమలాంబ.—దైవమా! నీభక్తురాలిపైఁ బ్రేమము అవశ్యముంచి, నా ప్రాణభర్తను రక్షించు భారము నీయది.

(నిష్క్రమణము.)

తురీయాంకము.—ద్వితీయరంగము.

పురివనము.

పటాణి.—ఆషాబి.

పటాణి.—నిట్టూర్పు విడుచుచుఁ గూర్చుని మరలలేచి.)

సీ॥ సేవకధర్మంబు భావింప, స్వామికి దొసఁగులెన్నితి నేని ద్రోహినగుదు।
మతవిధిభావింప, మాననీయుఁడనాదు హిందువులను బట్టి హింసఁగెడప।
జననముభావింప, జనకునిఁజంపుట పాడికాదు. దురాప పాపమగును।
మానినికిచ్చిన మాటలుభావింప, దొలఁగరాదిది బలుదురితమనుచు॥

గీ॥ ఏమిదోఁచకయున్నది. యేమిసేయు
వాఁడనక్కట! హృదయము వాడువాఱె
కలఁతఁజెందెను జ్వాలమాలలనుజిక్కి
వేఁగువిధమున! నెంతటివెడఁగునైతి॥

హా! నామానసము కర్తవ్యాకర్తవ్యతవిచారంబుమాని స్తంభించినది. ఏమిసేయుదు? నేను సేవకుఁడను! రామరాజా! నాస్వామి. స్వామినిఁ జంపుటెటుల? స్వామి ద్రోహినగుదుఁగదా!......అది యెటుల? స్వామిభృత్య సంబంధంబు స్వోదరపోషణంబునకై నేఁదెచ్చికొనినది. విధికృతంబుగాదు. ఈగడియనే యావృత్తి వదలనగు. ఇదికష్టముకాదు! వదలఁదగినదియు, వదలవలెను. ఇందునుండి పాపము రాదు. పాతకము లేదు. మతవిధినిఁబట్టి మాననీయుఁడనౌదు! ఏమీ! ఏమియాలోచనయిది? నాబుద్ధి పెడతలఁ బట్టెను. పెడదారి దూఱెను. వెడఁగునైతిని. ఈద్రోహంబెవనిపైన నేఁజేయంబూనితి? నాతండ్రిపైన గదా? ఇదితగవా? ఇది వినినజనులు నగరా? పితృఘాతకియను సడి నాయెడలుండువఱకు నను వెంబడింపదా? అదిదురా

వ పాపముకదా? దానినేనెటులోపుదు? ఇదితలంచితినేని నావెలఁ దికినిచ్చిన వచనమ్మునకు వెలియగుదునుకదా? అటులైతినేని యాకు టిలాలక నేనొకమూసినని ననుఁదలయెత్తి యైనఁజూచునా? చూ డకున్న నే మనుదునా? మనఁగలనా? ఆచిగురుఁబోఁడి వ్రీడావిలాస దరహాసలీలాపాంగావలోకనమునఁగదా నాకీలోకము స్వర్గలోకమై చూపట్టెడు? ఆవాలుగంటి వాఁడివాలారుచూపులు నాధైర్యంబె ల్ల రూపుమాపె......ఏమీ! ధీరుఁడని పేరుగాంచి యొకనారికై పౌరుషమంతయుఁ దనస్వామినిఁ దనకన్నమిడెడిదాతనుఁ బైఁగా తనతండ్రినిఁ జంపుటయందు వినియోగింపఁ జెల్లునా? .... హా! హా! నామానసము ఝంఝూనిలవిచలితజలధిమాలికలపై వికలంబగు కల్లోలంబుకైవడిఁ గలఁతఁజెందినది.

ఆషాబి.—స్వగ. (దూరమునసిలిచి) ఎన్నరాని పన్నములంబడి సన్న గిలిన శరీరమా! నీవిఁకసంతుష్టి పొందుము, కలకాలము కిలికిలలం బడి క్రాలుమానసమా! యింకేమదమందుము, ఘోషాఘూషామ ణివై భాసిల్లిన ఆషాబీ! యింకనీవ్యసనము నిశ్శేషముగ మానుము. అమందవైభవానందమున మునిఁగితేలు హిందూరాజ్యమా! ఇఁక నీవు చెందరాని వెతలఁజెందెదవు. సకలజనసమ్మతసంభావ నీయమగు మహమ్మదీయమతమా! నీవిఁక సకలప్రపంచంబు వ్యాపించి సంపూజ్యవగుము..........ఏమీ! నాప్రియమిత్రుఁడింక నురాక తడిసెనేల? వచ్చును, రాకయుండునా? ఈ హిందూరాజు మహమ్మదీయులపై రేపటిదినంబునఁగదా దండెత్తునది? మంచిది. నాప్రియుఁడు తానాడినమాట దక్కించుకొనఁ జూడఁడా? జయమా ర్జింప నలవికానియెడల రామరాజు శిరమేయుపాయముననైన ఖం డించెదనని నాకేలుపైఁగేలిడి మాటయిచ్చెను! రామరాజు ప్రేత

రాజయినపిదప హిందూరాజ్య మనఁగనేమి? నామావశిష్టముగ సుం డునుగదా ? (అనుచు ముందఱికింబోయి తలవంచికొని కూర్చునిన పటాణినిఁజూచి) ప్రియతమా! ఏమియిది? యుద్ధసన్నద్ధుఁడవై విజృం భించు కాలమున నాలోచనాధీనమానసుఁడవై తలవంచికొని యు న్నావు? ఱిచ్చవడి కూర్చుండితి వేల? నీప్రతాపాగ్ని చల్లారెనా? నీధై ర్యపర్వతము చూర్ణీభూతమాయెనా ? నీసాహసము గుహలుదూరె నా? నీసత్యవాగ్ధురీణత సముద్రమున మునిఁగెనా ? నీమతాభిమాన ము చితిఁగలసిపోయెనా? (సమీపించి వెన్నుపైఁ జేరిడి) ఏమియచ్చెరు విది? ప్రియతమా! నీకు నాపైఁగల ప్రేమ నీటిబుగ్గనుబోలినదని నేటి దినము నిర్ధరించితివిగదా ?

పటాణి.— (లేచి) మోహనాంగీ! ఎంతటిమాటలాడితివి? నాకు నీ యందలిప్రేమ నీటిబుగ్గసామ్యంబయ్యెనని తలంచితివియా ?

చ॥ కులగిరులెల్లఁ జంచలతఁగుంభినిఁ గూలినఁ; గుండలీశుఁడా
కులతనుజెంది భోగములఁగ్రుంగినఁ; గుందినఘోణి; కుంభులున్
నిలుకడదప్పి ఱిచ్చవడి నిట్టనిల్గినఁ; వార్ధులింకినన్;
గలికరో! నాదు ప్రేమకును గల్గునె చాంచలమెన్నఁడేనియున్ ?

వనితామణీ! దినదినప్రవర్ధమానమగునను రాగంబెపుడెపుడు నీభో గాభోగత నందునోయని యువ్విళ్లూరుచున్నయది, ఇట్టి నీదాసుని నీరీతిఁజులకనగా మాటలాడనగునా ?

ఆహాబి.— మోహనాంగా ! అటులయిన నీవీరీతిఁ జింతాక్రాంతుఁడవై యున్న కారణంబేమి? సేనానులందఱు తమతమ సేనలతో యుద్ధము నకు వెళ్ళుచున్నవారుకదా? నీవేల యూరక నిలిచితివి ?

పటాణి.— మోహనాంగీ! యుద్ధమనిన నామన మేలొకో కళవళపడుచు న్నయది.

ఆషాబి.—ఏమీ! అంతలోనే యింతపిఱికివైతివియా? నీవి యుత్తర కుమారుని పౌరుషంబులనితోఁచెను.

పటాణి—(కినిసి) ప్రాణప్రియా! ఎంతటి కఠినవాక్యంబుపలికితివి? పటాణి పౌరుషమువదలునా?

చ॥ రవిశశిమండలంబులు ధరన్ బడి ఖండములైనఁ, దారకా
నివహము తేజమేదినను, నింగిహతాత్తుగఁ గ్రుంగ వ్రాలినన్,
బవనము వీచకుండినను, బావకతేజ మడంగిపోయినన్,
భువినిఁదురుష్క ధీరుఁడెదఁ బొందునె భీతి యరాతిజాతికిన్?

మోహనాంగీ! అహరహ మాహవమునకుఁ గాలుద్రవ్వు నాకుఁ బౌరుషముపోవునా?

ఆషాబి.—హృదయేశ్వరా! అటులయిన నీయంతటి ధీరునిఁగలంచు కారణంబెద్ది? నాకుఁ దెలుపరానదియా! నీకుందెలుపఁగరాని రహస్యమెద్దియులేదని నాఁడుపల్కితివిగదా! నేఁడదిమఱచితివియా?

పటాణి.—ఎలనాగా! ఏలనన్ను గ్రుచ్చిగ్రుచ్చియడిగెదవు? ఆవిషయము తలఁచినట్టెల్ల మనముకలఁతఁ జెందుచున్నయది.

ఆషాబి.—(సమీపించి పటాణి సరసఁగూర్చుండి కేలుబట్టుకొని) మోహనాంగా! అంతటి మహత్కారణంబేది? నేవినఁగూడనిదియా?

పటాణి.—ప్రాణప్రియా! ఆకారణంబు నేనే వినఁగూడనిది. మూర్ఖుఁడనై నాతల్లిని దురంతసంతాపాగ్నినిఁ బడఁద్రోసి యావర్తమానంబు వింటిని.

ఆషాబి.—(లేచి యించుకదూరమున నిలిచి) స్వగ॥ (ఇదియేమో గొప్పకారణమున్నది తెలుసుకొనవలెను వదలరాదు) (ప్రకాశముగా) నాథా? నీతల్లిని నీవేమియడిగితివి?

పటాణి.—కోమలాంగీ! ఆవిషయమ్ము నన్నడుగకు. నినువేఁడికొనియెద.

ఆసాబి.—ప్రాణప్రియా! ఇదివఱకు మనశరీరములు వేఱయి యున్నను మానసమొకటియే యని తలంచియుంటిని. దానికి నీవిపుడు వేఱుదారిఁ గల్పించితివి.

పటాణి.—(చింతించుచు) నాతీ! ఆరీతిఁ దలఁపకుము. అవమానకరంబగు విషయంబు రహస్యంబుగ నుంచుట మేలని తలంచితి.

ఆసాబి.—నాథా! నీకగునవమానంబు నాకుఁ గాదా? నిన్నుఁ గాదని నాదలంచు విషయం బేమైన నున్నదియా?

పటాణి.—ప్రాణప్రియా! నే నేమని దెలుపుదును?...నాపుట్టుకకే దురాత్ముఁడు రామరాజు కారణ......

ఆసాబి.—నాథా! ఇఁకవలదు. తెలిసితి. "అయ్యో! దురాత్మా! రామరాజా! నీవెన్ని సత్కులములకుఁ గళంకంబుఁ దెచ్చితివి? ఎందఱికెందఱి పలుమార్లుంచితివి? ఎందఱి కెన్ని విపత్తులు సంభవింపఁజేసితివి? ఎందఱి కన్నీరను మున్నీటిలో మునిఁగితివి? ఇఁక నీవు బ్రదికినచో నెన్ని యగ్గికుంపట్లెందఱి యిండ్లలోఁ బెట్టఁ దలంతువో?" (పటాణిం జూచి) ధీరోత్తమా! ఇట్టి దురాత్ముని బట్టి యిలకు బలిపెట్టక యిన్నిదినంబులు గాంచితివే? నీయోర్పు హెచ్చు. లెమ్ము, లెమ్ము, ఇదిగో! ఈయిలపై సోమరిగఁ బడిన నీకృపాణమ్ము గొమ్ము (అనుచుఁ గత్తి చేతికిచ్చి వాని మెడపైఁ గేలుసాచి) మోహనాంగా! ఆఖలుని కంఠరక్తమునం దవగాహంబొనర్చిన యీకరవాలం బెపుడు మరల నాకేలునం దిడుదువో యాదినముగదా నాకు శుభదినము! నాథా! నీవు నన్ను పరిణయమగునెడల యోలియను కన్యాశుల్కమిచ్చుట విధికదా! నేఁ గోరినకన్యాశుల్కమా ఖలుని కంఠరక్తసిక్తకరవాలము. అదియిత్తువుగదా?

పటాణి.—నాతీ! నాకేమియుఁ దోపకయున్నది. పితృఘాతకుఁడను సడినిఁ బడఁజాల.

ఆషాబి.—(దిగ్గున లేచి) ఏమీ! ధీరాగ్రణీ! వాఁడు నీతండ్రియా? అది యెటుల? నీతల్లి మతహితముగ వానిని వివాహమాడ సమ్మతించినదియా? లేదుకదా? వివాహమైనదియా? లేదుకదా? వాఁడు మహమ్మదు మతావలంబుకుఁడా? కాడుకదా? నీతల్లి హిందువైనదియా? లేదుకదా? పోని, నీతల్లిని సరసనుంచికొని యిదివఱకు రక్షించినాఁడా? లేదుకదా? నిన్ను నాబాల్యముగఁ బోషించినాఁడా? లేదుకదా? నిన్ను తనసుతుఁడని యెన్నఁడేని విచారించినాఁడా? లేదుకదా: నీతల్లిగతి యేమయినదని యరసినాఁడా? అరయఁడుకదా? ఇట్టివానినిఁ దండ్రియని యెటుభావించితివి? వదలుము నీతలంపు.

పటాణి.—నాతీ! ఏదియెటులుండని, నాజననమునకుఁ గారణభూతుఁడు వాఁడుకదా?

ఆషాబి.—కాదు-కాదు - దైవము. కాదేని నీతల్లి దురదృష్టము, కాదేని యాఖిలుని దౌష్ట్యము. అవియుఁగాదేని నీపురాకృత కర్మము, మోహనాంగా! ఈమాటలికనాడకు.

పటాణి.—ప్రాణేశ్వరీ! మనమేమో కలఁతఁజెందుచున్నయది. నీపలికిన పలుకులు లోకసమ్మతముగనున్నను మానససమ్మతములు గాకయున్నవి.

ఆషాబి.—నాథా! నీమానస సమ్మతముగఁ గారణంబులు పలుక నేను తర్కము చదివినదానను గాను. మోహనాంగా! బీజాపూరునందు నిండుసభలో సుల్తానులకేమో మాటయిచ్చి వచ్చితినని పలికితివే? ఆవాగ్దానం బెటు సమర్థించుకొందువు? అనృతదోషంబు రాదా? పౌరుషముగల ధీరుల నృతంబులాడనగునని విధియున్నదియా? నాకునిచ్చిన వాగ్దానము మోహాతిరేకంబున నిచ్చినదని యనికొందము, పురుషులున్మాదావస్థలోఁ దరుణలకెట్టి బెట్టిదమైన వాగ్దానము

లైనం జేయుచుందురు, దానినుడువనేల ? నీవు నందునొకండవు. అయ్యో ! తల్లి పరిభవ మెఱుంగవైతివి. నీవార్ధానపోషణ తెలియ వైతివి. అకటా! ఏమీతెలియని యబలను నాశగల్పించి దౌర్భాగ్య వతిగ నిన్నిదినంబులు మనంజేసితివి. నాండాఖలుని సభలో నందఱుం జూడ నా మోము ముసుంగునీడ్చిన దినముననే చావక నేమనిన ఫల మనుభవించితి... హా - నేండేమాయెను? నాండుండిన జలపూరి తకూపంబు నేండు పూడిపోయెనా? పోనిమ్ము. నాండుండిన తుంగ భద్ర నేండింగిజేరెనా ? చేరనిమ్ము. నాండు చిక్కుచుండిన కృపా ణమ్మునకు ధార నేండుచెడెనా ? చెడనిమ్ము. నాండు చిక్కుచున్న యురిత్రాడు నేండు దొరకదా? దొరకకపోనిమ్ము. ప్రాణాపహా రియై నాండుండిన విషమున కమృతగుణమ్ము నేండు కలుగునా ? కలుగనిమ్ము. ఎల్లకాలము నేమఱక నాశరీరము శీతాతపవర్షము లనుండి కాపాడిన నాచీరచెఱుగు లేదా? అది నాచేతికిరాదా ? నాకంఠముచుట్టదా ?

(అనుచుం జెఱుంగు పేర్చి కంఠమునం జుట్టంబోవును.)

పఠాణి.—(డిగ్గునలేచి) మోహనాంగీ! యెంతటిసాహసమిది ? వల దు - వలదు - నిన్నుంగాదని నేనీ భువి ననుభవించునదేమి ? నాకె వరున్నారు ? నీమన్ననలందనుగదా నేనిన్ని పన్నములంబడుచున్నా ను ? నీవులేని నాకీభువి యేమిప్రయోజనము ? నామానసము గలం చిన తలంపులన్నియును నీమాటల పోటులచేం బటాపంచలైపోయె ను. ఇంక నే నీయధీనము. నీయానతి మీఱను.

ఆషాబి.—నాథా! అబలలు చంచలస్వభావము గలవారని కోవిదులా డుదురు. నిజముగం బురుషులే చంచలులు కావున నీమాటలు నేన మ్మంజాలను.

పటాణి.—మానినీమణీ ! నామాటలునమ్ముము. సత్యము.

ఉ ॥ వారిధిమేరతప్పిననుఁ; వాసవవజ్రము ధారదప్పినన్;
వారిజనాభుచక్రమున వాడియుఁదప్పిన; వారివాహుఁడు [illegible]
వారియనీక తప్పినను; వాయుసఖార్చుల వేడిఁదప్పినన్;
ధారణి నావచస్థితికిఁ దథ్యముతప్పనె యెన్నఁడేనియున్ ?

మానినీమణీ ! ఈనాశపథమునకుఁ జ్యుతికలుగదు. నమ్ముము.

ఆషాబి.—(పటాణిని౯ కౌగలించుకొని) నాథా ! నా[illegible] [illegible] లక్ష్యమున కెదురుచూచుచుండెదను. వైళంబ యిచ్చటకురా [illegible]

పటాణి.—ప్రాణేశ్వరి ! సందియంబులేదు. ఇపుడే వేగ [illegible] నేఁ బోయివచ్చెద. సెలువిచ్చెదవా ? (అనుచు ఆషాబి [illegible] కొనును.)

ఆషాబి.—నాథా ! మంచిది నీవు పోయిరమ్ము.

(పటాణి నిష్క్రమించును.)

అఖిలుఁడు నన్నవమానపఱచిన ఫలమిపుడనుభ[illegible].

(నిష్క్రమించును.)

చతుర్థాంకము—తృతీయరంగము.

రామరాజు.—సేనానాయకులు. పటాణి.

రామరాజు.—

చ ॥ అలరి తురుష్కజాతి యధికారుల కావర[illegible]
గలనికిసిద్ధులైరెయధికారులు ? వెళ్లెనెసేన ? తమ్ముఁడా !
వేం॥ రా॥ నిలువఁగశక్యమే ముదలనీఁగుచు నెంతటివానికైన [illegible]
యిల ? నదిచెప్పనేల ? తఱియేలచనన్వె[illegible] ? [illegible] !

రామరాజు.—తమ్ముఁడా ! నీమాటలు నన్ను హ[illegible]

(సభాసములంజూచి) సేనానులారా : మొఱకులై యెఱుకతప్పి తురకలు మీముమించి పెచ్చుపెఱిగిన మతమచ్చరంబున మనతోఁ బోరాడ సమకట్టినారఁట. కానిండు, కర్ణాటకక్ష్మాతలేశులచేతి కృపాణధార, మర్త్యదాంధారిప్రకరక్ష్మాధర వజ్రధారయనునది మఱచిరి కాబోలు.

తిమ్మప్పనాయక.—రామరాజుగారూ ! ఆమలకలు కలనిలో మమ్ముఁ గలసి పెనఁగుట ప్రళయకాలాభీలఫాలలోచనలోచనానలశతంబుపై మిడతలు దండెత్తి పెనఁగిన లాగగును గదా ?

గోపానాయక.—నిజము - నిజము, పద్మినీషండంబు పద్మాకరంబున మదగజనికరమ్ముచేఁ బెకలింపఁబడినరీతి నాపారశీకులు పోరున మాచేవికలులై పటాపంచలై పంచతనొందుదురు.

నరవరనాయక.—సత్యము - సత్యము, దురమునఁ గాఠిన్యాపహాసిత భీమరమును బోలు మనతరవారము, తురుష్క-శిరోనిర్ఘాతపాతము గునపుడుగదా మనలం దలంచుచు వారు జమునివీటి యతిథులై యుందురు.

పటాణి.—

ఉ॥ వందులమాడ్కి నింట మనవారిపరాక్రమమేమె మాటలిం
పొందఁగనాడియుబ్బినను బోరజయించినవారవారాదుమే ?
క్రిందెటులౌను? మోటమియొ? కాక జయంబో?యెవండెఱుంగు? నా
చందము దక్కఁగాఁదెలిసి సల్పుము కార్యము దీర్ఘదర్శివై.

స్వామీ ! అన్యమతస్థుఁడు నేనని మీరేమనిన ననికొననిండు, మొగమిచ్చకఁపుమాటలు నాకలవాటుగ లేవు. నేనా తురుష్క-జాతివాఁడ నయినను హిందూరాజుల యుప్పునేఁ బెఱిగినాడను. వారికొంకింత ముప్పుమూడెనేని నేఁజూడఁజాలను. ఈతూరి తురుష్కులాడునది

మతయుద్ధము. ఖామినీ సుల్తానులెల్లరు నైకమత్యముచేఁ దమప్రాణంబులు తృణప్రాయములుజేసి రణరంగమున నిల్తురు, కావున నిర్భీతిని వారి నెదిరింప నిదితఱికాదు. వారు మనదేశముఁ జొఱనటులొనరించినఁ జాలును.

రామరాజు.—(సేనానులంజూచి) సేనానులారా! ఈ పటాణి వయసునఁ జిన్నవాఁడయినను బుద్ధినిగొప్పవాఁడు, దీర్ఘాలోచనపరుఁడు, పటుపరాక్రమశాలి. కావున నీయుదారపరాక్రముని హితవాక్యజాలంబవశ్యాను సరణీయంబు. నాకొకయుపాయంబు దోఁచినది. నా పెద్దతమ్ముఁడైన తిరుమలదేవరాయఁడు లక్షసైన్యమును నిరువైవేల హయములను ఏనూరుగజములను దీసికొనిపోయి కృష్ణానదిని శత్రువులు దాటిరాకుండ రేవులన్నిటిని గాచికొనియుండనిండు. మిగతసేనకంతటికిని మనపటాణి సేనాధిపతియై నావెంటరానిండు. కృష్ణాతీరమునకుంబోయి కర్తవ్యంబు విచారింతము, ఇది మీకు సమ్మతముగదా ?

తిమ్మప్పనాయక.—

అవనిని నెప్పుడేనిఁ గనులారఁగ నాజినిఁజూడనట్టి యీ
యవనకులాధముఁ డ్శిశువునౌనని సేనకునెల్లఁబెద్దగా
బవరమునర్పఁబంపఁగనుపాడియె? క్షత్రియశూరులెవ్వరీ
యవమతిఁజొర్తురయ్య? తగదయ్య విచారములేనికార్యముల్ ॥

పక్షి! రామరాజుగారూ! ఇంతటి యవమానమా మీరు మాకొనరించునది? తురుకవాని సేనాధిపత్యమునకు మేమందఱము లొగ్గియుండవలెనా? అమానుషంబన్న నింతకంటె హెచ్చుగలదా ?

(మిగతవారులేచి) ఎంత సిగ్గులచేటిది ? తురుకవాఁడొకటియేకాదు చాలుఁడు. నిన్నబుట్టి నేఁడు కన్నుతెఱచిన కూనకా సకలదిగ్రాజుల

జయించిన వీరాధివీరులు క్షత్రియులు లోఁబడుదురు? ఇది యొప్పఁ దగినదికాదు.

రామరాజు.—సేనానులారా! ఇంచుక యోపికపట్టుఁడు. మీ పరాక్రమంబున కేకొఱంతయును లేదు. మీయశంబు భూనభోంతరాళంబు వ్యాపించి తాండవమాడుచున్నయది. పఠాణి బాలుఁడు కావుననే యశస్కాముఁడై యున్నవాఁడు. దానికి మనము మార్గమిచ్చుట మాననీయముగాదా?

సేనానులు.—నిజము - నిజము. చక్కఁగవచించితిరి. అనేకయుద్ధములందారితేఱి మనమపుడే యశోభరితులమై యున్నవారము నిజము.

ఇపుడు వయసు చెల్లినవారమైతిమి; కావున వయోవంతులు యశోవంతులగుట యపేక్షణీయము. పఠాణి సేనాధిపత్యమునకు మేమెల్లరు సమ్మతించితిమి.

రామరాజు.—అటులయిన నేటిదినంబుననే మీ మీసేనతో వెళ్లుఁడి. (పఠాణింజూచి) బాలకా! నీపరాక్రమంబుఁ జూపి యశమార్జించుటకుఁ దటి తటస్థించినది. ఎటులొనరించెదవో చూడుము.

పఠాణి.—

చ॥ కలనికిఁజొచ్చువేళ భటకాండము నన్గొనియాడఁజేసెదన్
తెలియనె నీకుమారకుఁడ నేనయి సర్వము? యుద్ధభూమిలోఁ
దెలియఁగ నాఁగదా? యిపుడు తెల్పఁగనేమిప్రయోజనమ్ము? నీ
కలఁతఁదొలంచి శాశ్వత సుఖంబొనఁగూర్చెద మీకు నమ్ముమీ॥

మహాప్రభూ! మీరు నాకుజనకులుగానెంచి రణావనియందు నాశక్తి యంతయును దారపోసెద. 'నిస్సందేహమిది.'

రామరాజు.—తటిమీరవచ్చినది. వెళ్లుదము.

(నిష్క్రమణము.)

రామరాజు చరిత్రము.

పంచమాంకము.—ప్రథమరంగము.

పార్వతీదేవాలయము.

తిరుమలాంబ, తురకసేన, ఆపాబి.

తిరుమలాంబ.—(దుర్గకుం బూజసల్పి ప్రార్థించును.)

సీ॥ మధుకైటభాసుర మరణైకకారణ! మహిషరక్షోవిరమథనలోల!
శుంభనిశుంభనిస్తంభమోహనదేహ! చండముండాసుర రుండమాల!
రక్తబీజాసుర రక్తబీజప్రస్ర రక్తాపహారిణి రక్తనయన!
అపవర్గమార్గద! యార్య! కాత్యాయని! నిర్గతదుర్గతివర్గదుర్గ!

గీ॥ సర్వకల్యాణి! జగదంబ! సర్వశక్తి!
దీనజనకల్పవల్లి! సాధ్వీమతల్లి!
తల్లి! నామ్రోల నిలువవే! తనయ నాకు
నైదువతనంబు నియ్యవే! యంబ! రావే॥

నతివృత్తము.—

శ్రీవరవాగీశనుతే, శ్రీశివసహితే, శ్రితదేవగణాకలితే!
సేవకలోకావన సౌశీల్యసువసతే స్థిరభక్తసుమహితే!
భావుకదే దేహిశుభం భావజవినుతే భగవత్యయిలలితే!
శ్రీవరదే దేవిమహాసేనజననితే శివదేనతిరయితే॥

దండకము.—

శ్రీమన్మహాభారతీస్తుత్యకీర్తిప్రచారా! స్ఫురద్దివ్యవిద్యావిచారా! లస
ద్రత్నహారా! యుదన్వద్గభీరా! సుమేరోరుధీరా! వినీలాహి
వేణీ! చలద్భృఙ్గితైణీ! సుధాస్నిగ్ధవాణీ! కనత్పద్మపాణీ! మహే
శానురాణీ! సతేంద్రాణీ! నారాయణీ! యోపురాణీ! ధరానాథ
పుత్రీ! తటిచ్చారుగాత్రీ! నమద్భక్తమైత్రీ! జగజ్జాలకర్త్రీ! నిను
స్తోత్రముం జేయఁగాఁ బత్రిపత్రాధి దేవప్రభుల్ [illegible]

నన్బోలు స్త్రీయెట్టులన్నేర్చునోయమ్మ తల్లీ! సాధ్వీమతల్లీ! నినున్ నేను వర్ణింపఁగాఁజాల నీపాదపద్మంబులందున్ ద్విరేఫంబురీతిన్ సదావ్రాలి నేమందునమ్మా ననున్ వీడగా న్యాయమేమమ్మ! రక్షింపవమ్మా! గతిన్ గాననమ్మా! వరబ్రహ్మగౌరీ ! పురారాతినారీ ! సురారాతిమారీ ! శివా! శాంకరీ! శాంభవీ ! గౌరి ! శాకంబరీ! నీకునున్ భక్తిచే మ్రొక్కెదన్ మ్రొక్కెదన్ మ్రొక్కెదన్.

అంబా ! భక్తపరాధీనురాలవను నీబిరుదు త్వదీయ పాదాంబుజంబులే శరణమ్మని నమ్మిననాయందు సార్థకపఱచిరక్షింపవే ! నిన్నటి రాత్రినాకుం గలిగిన దుస్స్వప్నదోషంబు నన్ను బాధింపనటు లొనరింపవే !

తురకసేన.—(దీన్. దీన్. అనుచువచ్చి తిరుమలాంబను బట్టఁబోవును)

తిరుమలాంబ.—(వారింజూచి) అయ్యా! మీరెవరు? ఇటకేలవచ్చితిరి? రాణివాసమునసుండు రాజస్త్రీవద్దకు రాఁజెల్లునే ?

తురకసేనలో నొకఁడు.—ఏమీ! రాణివాసమా ? రాజస్త్రీయా? రాజెవరు? రామరాజా? మూఁడుదినముల క్రిందట శిరముత్రుంపఁబడి జమునిప్రోలనుండు రామరాజునకు రాణివాసస్త్రీ యొకతియా ?

తిరుమలాంబ.—(హా! హా! యనుచుఁ గ్రిందఁబడి నిట్టూర్పువిడిచి లేచి

ఉ॥ హా! జగదేకమోహన ! శ్రితావన! పావన ! సాధుజీవనా !
యీజముఁడాఁగియాకటిని నాకట నీదగు పెంపుమ్రింగెనే ?
నీజవసత్వసంపదలు నిన్నెడఁబాసెనె ? నీవె నీఁగితే ?
రాజకులాభిరామ ! యెటురాపడిపోయితొ వీడియంతయున్ ?

ప్రాణనాథా ! పాపభూయిష్ఠంబైనభువినిఁ బుణ్యమూర్తులుండఁ దగదని జీవంబువిడిచితివియా? నాథా! అలనాఁడు నాకలవార్త నీకున్ దెలిపితి, కటకటబడితి. ఈతూరి కలను వలదని వేఁడితి, వినవైతివి,

ఇపుడీకటికలకు నీకుట్టిలాలక నొప్పగించి పోయితివియా? అనాథనైన నాచెలి విడిపించువారెవరు? అయ్యో!

తురకసేనలో నొకఁడు.—ఏమేమీ! వినవా! నీచెలి నెవరు విడిపింతురు? ఎవరాపనిఁ బూనుదురు? ఎవరాపనిఁ బూనఁగలరు? మారాజు ఆసీ ఆడిల్షావద్దకువచ్చి యతని శరణుఁజొచ్చి నీమొఱ వినుపింపుము. లెమ్ము, వేగమ్మెరమ్ము. కాదేని పట్టి యీడ్చెదము.

తిరుమలాంబ.—అయ్యో! రాణివాసస్త్రీపైన నింత దుడుకుతనంబు పేలాని వలదు.

తురకసేన.—హా! హా! ఎన్నినీతులు గుమ్మరించుచున్నది?! ఈబుద్ధి తనపెనిమిటికిఁ గఱపియుండిన బాగుగనుండెను. ఆనాఁడు ముదగల్లు నవాబు బిడ్డనుఁ జెఱబట్టి యవమానపఱచినప్పుడు మా మానసంబెటు తప్తమయ్యెనో? ఆమాటలిపుడేల? లెమ్ము. (అనుచుఁ గేలుపట్ట)

(ఆషాబీ ప్రవేశము.)

ఆషాబి.—హా! హా! పురుషాధములారా! ఆమానిని కేలువిడుతురా? మీకరము లీకృపాణమునఁ దెగనఱకుదునా? ఓరీ! మహనీయమైన మహమ్మదీయకులమునఁబుట్టి పరమానినుల నందున రాణివాస మానినుల నవమానపఱచుట యగునా? అదితగునా? వలదు విడుఁడి.

తురుకసేన.—వదలి అమ్మా! ఈరీతిమాకు నాజ్ఞనొసంగెదవు నీవుయెవరు?

ఆషాబి.—ఓరీ! ముదగల్లునవాబుబిడ్డను. ఆషాబీని. మీరీ నారినివదలి మీసుల్తానుకు నిచ్చటజరిగిన వార్తఁదెలుపుఁడు. అతఁడు మరలఁగొని తెండని యాజ్ఞనొసంగెనేని రండు.

తురుకసేన.—(ఒకరిమోమునొకరుచూచుకొనుచు) మంచిదమ్మా! అటులనే యొనరింతుము. మానవాబు కామలాపురమున నున్నవాఁడు అచటికిఁ బోయివత్తుము. (తురకలు నిష్క్రమణము)

తిరుమలాంబ.—హా! ఆషాబీ! యిన్నిదినంబులు మానమర్యాదలు వదలక బ్రదికి తుదకు నేఁజెడితి.

శా॥ వీరక్షత్రియవంశజాతనయి గర్వీభూతభూపావళీ
దారప్రాతముగొల్వఁజింతయును శబ్దంబైన నావీనులన్
దారన్ జేర్పక సర్వసౌఖ్యముల నానందించు నామానసం
బీరీతిన్ వ్యసనాగ్నిఁ ద్రోయఁబడెనే యింతీ! యింతగా ధారణిన్?

బిడ్డా! ఆషాబీ! ఇఁక నేమన నేమి ప్రయోజనము? మానముగ నేఁ బ్రాణంబుఁ ద్యజించుమార్గమ్ము నాకున్ జూపవే? నీయుపకారమ్ము నే మఱవ?

ఆషాబి.—తల్లీ! ఆనాఁడు నాకు నీవొనరించిన యుపకృతిని ప్రాణముండువఱకు నేమఱతునా? మాతా! నీవీరీతిఁ జింతిలిన ప్రయోజనమ్ము లేదు.

మ॥ తగునే యీగతి నేలపాల? వలదే తల్లీ! మనంబిరతగా
వగలన్ వేఁచుట యేల? యోఱడిలుమా వామాక్షి! నీభర్త యీ
జగతిన్ గూడునె నిన్నుఁజింతిలిన? నీచందంబు నింద్యంబగున్
మగువా! లెమ్ము గతమ్ము నెన్నకుము సుమ్మా మించుఁగార్యమ్ముఁ గన్.

తల్లీ! నీవు వ్యసనవార్ధిలో మునింగినఁ గార్యమ్ము మీఱును. మీవారందఱు వారివారిదారి వారు చూచుకొని తురకలకుఁ జిక్కక పరుగిడిరి. నీపెద్దమఱఁది తిరుమలదేవరాయఁడు పెనుగొండకుఁబాఱెను. నీవును త్వరపడి వేఱుమార్గమునఁ బెనుగొండ జేరుము. కాదేని, తురుష్కులు మొఱకులై నిన్నవమానపఱతురు. వ్యసనమ్మునకు సమయమ్ముగాదు. గతమునకు వెతచెందుటతగదు. అదిగో తురకల కలకలము! నావెంటరమ్ము, నీకేబాధగలుగనటుల యీపురినుండి దాటించెద. లెమ్ము. (అనుచుఁ బిలుచుకొనిపోవును)

ద్వితీయరంగము.

(౦)

విజయనగరము.

కాళరాత్రి - సరస్వతి - భార్గవి.

కాళరాత్రి.—(చిందులుద్రొక్కుచు) ఇదికదా నామహిమ ! విద్యానగరంబఁట, సరస్వతీస్థానంబఁట, కర్ణాటక రాజ్యంబఁట. లక్ష్మీనిలయంబఁట, ప్రపంచంబునం దెల్లెడ ప్రఖ్యాతికెక్కిన పట్టణంబిది యొకటఁటయఁట, నవరత్నఖచితమందిరంబులఁట. స్వర్ణమయ దేవాలయములఁట, రజితమయ గోపురములఁట. ఏవీ? అవి యీదినంబున నెచటఁ బోయెను? అడుగంటెనా? ఇచ్చట జనులేరీ? నిర్జనప్రదేశమా యిది? ఇదియంతయును నామహిమ. ఇట్టిమహిమగల శక్తిని నన్ను నిరాకరించి, హిందువులు సరస్వతీ భార్గవుల నాదరించిరని కదా యింతపని యొనర్చితిని! హిందూరాజులేమయిరి?

* వినోదవృత్తము ॥ నట్టులఁ గొట్టులఁ జెట్టులఁ
రట్టులఁ బెట్టితిఁ బాఠినిఁ
కట్టనే బట్టలే కెట్టులో
మెట్టిరా పర్వతాగ్రంబులఁ ॥

(చిందులుద్రొక్కుచు దూరంబున నిలిచియుండును.)

(సరస్వతి - భార్గవుల - ప్రవేశము.)

సరస్వతి.—స్వగ. అకటకటా ! నాసిరియంతయు మరల నశించెనా?

(భార్గవింజూచి)

సీ॥ పెనుమిన్నుకొనలన్ని పెక్కుపొత్తములను గావించియుంచిన కలిమి పోయె
వెలలేనికబ్బముల్ వేల్పుబాసనువ్రాసి కూర్చినవన్నియుఁ గాలి పోయె
తెనుఁగుబాసనుదేట తెల్లముగాఁదీర్చి పేర్చినకబ్బము లేర్చిపోయె
తొలిపలుకులనెల్ల కలయఁగూరిచినేను వెలయఁజేసినసిరి వెల్లఁ బోయె

---

* ఇది నవమఛ్ఛందంబగు బృహతియందు 147 వ వృత్తము.

గీ॥ కబ్బములవీడు నేఁ జూడఁగాలి పోయె
నిబ్బరము రాదు నాసిరి నీటఁబోయె
కటికనీయక్కయెన్ని పోకడలఁ బోయె
నిలువరాదాయెఁ బుట్టుక నేల పోయె

(అనుచు దూరంబుననుండు కాళరాత్రింజూచి కినిసి)

ఓసీ! కాళరాత్రీ! జగజంతా!

క॥ జగజంత! యెంతపని నీ
వగునని చేసితివె? యకట! యాంధ్రావనికిన్
తెగుతెంపరి! ఛీ! నీవా
మగువవె? నీబ్రదుకుబ్రదుకె? మననేలయిఁకన్.

ఛీ - పలువా! నీమోముఁజూచిన జనులకు దుఃఖములుమూఁడు.

భార్గవి.—కాళరాత్రీ! హాలాహలంబుమాడ్కి నీవు నాకులంబునఁ బుట్టితివి. చిన్ననాటినుండి యసూయాపరులలో మిన్నవైతివి.

క॥ అక్కయని గారవించిన
కుక్కఁగఁగొఱ్ఱికోదవు నీవు కొమ్మవె? నిన్నున్
జక్కాడిన సఘు మేమియు
రక్కానదే రంకులాడి! రాయిడి రాగా!

ఛీ! నీదర్శనంబు దారిద్ర్యమూలంబు. నీమోముఁ జూడనోప.

కాళరాత్రి.—(కోపమున) బాజారివెలఁదులారా! మీరాననెన్నంచునది? ఔరా! కాలమహిమ? ఏమీ. సరస్వతీ! నేను రంకులాడినా? నిజము. లంజనుదూఱిన లంజరికముఁరాదా? మగనినోటనిలిచి నమ్మికపుట్టించి ప్రపంచంబునఁ గన్నవారికెల్లరకు నన్నెన్నవారికిఁ గూడుదానను నేనేను! ఇఁక నీభార్గవియో! త్రిజగంబులను దనమాయ చేనించి, మాయలకాలవాలమై యున్నమగండు, దీనిమాయలు దెలియంజాలక తనహృదయాంతరంబున నహర్నిశములుంచికొని, జాగరూకతతోఁ గాచినను, వానిని మాయగించి, తావలచువారినిం గూడు

మాయలాడి. ఇట్టివారలా నన్ను నిందించునది? ఛీ! [illegible] మీరిఁక 'నాదేశంబు వదలి వెడలుడు. కాదేని నాప్ర[illegible] పడరాని హింసల మిముఁ గెడిపెదను. ఇపుడే వెళ్ళుఁడు.

భార్గవి.—(సరస్వతిం జూచి) కోడలా! మన మిచ్చట నిలువఁ[illegible]. దుష్టులం జూచిన దూరమ్మున నుండవలెను. మనపుత్రులం[illegible] ర్యులై, చేయునది లేక, దిక్కుకొకరు పోయిరి. ప్రత్యే[illegible] మన మిచ్చటఁ జేయున దేమి? శ్వేతద్వీపముం జేరుదము. [illegible] కు మనమహిమం జూపి విద్యాసంపదలఁ గూర్చి వారి[illegible] త్తము. అపుడుగదా యీక్రొవ్వులాడి ధూర్తత్వము [illegible] ని పుత్రు లెటు రాజ్యమేలుదురో గందము. కొన్ని దినంబు[illegible] విఱ్ఱవీగనిమ్ము. మన మిచట నిఁక నిలువం జనదు. ఈ[illegible] ణంబు కనులఁ జూడఁ జనదు. ఈజగజంతపొంతఁ జేరం జనదు. [illegible]

సరస్వతి.—(కన్నీరుఁ గార్చుచు.) అయ్యో!

సీ॥ కర్నాటకావనీ! కటికలపాలయి పోయితే? సెలవిమ్ము పోయివత్తు
తరుణి! నీవిభవము తురకలపాలయి పోయెనే? సెలవిమ్ము పోయివత్తు
వెలఁది! నీకళలెల్ల మలకలపాలయి పోయెనే? సెలవిమ్ము పోయివత్తు
నెలఁత! నీసిరులెల్ల నీచులపాలయి పోయెనే? సెలవిమ్ము పోయివత్తు॥

గీ॥ కన్నులారఁగ నీకడగండ్లు జూచి
సొగలఁజాలను సెలవిమ్ము పోయివత్తు
ఆంధ్రకర్నాటకావనీ! అకట! నిన్ను
వదలుదును నేఁడు. మఱవను మదిని. జనని!

(సరస్వతీ భార్గవులు నిష్క్రమింతురు.)

కాళరాత్రి.—నాకుఁ బట్టిన శనివీడెను. నాపంతము [illegible] జ్యమిఁక నాపుత్రులు దక్కించుకొను భారము వారిది. [illegible] నేను వారికి సాయము చేయఁగలను.

(నిష్క్రమించును.)

పంచమాంకము.—తృతీయరంగము.

—(౦)—

—కామలాపురము.—

1. బీజాపూరు సుల్తాను. ఆలీఆడిల్షా.
2. అహమ్మదనగరు సుల్తాను. హుశ్శేను నిజాంషా.
3. గోలకొండ నవాబు. కూలీకుతుబ్షా.
4. బీదరు నవాబు. ఆలిబరీదుషా.

} భామినీ సుల్తానులు.

వీరి సేన. పురజనులు.

కూలీకుతుబ్షా.—మిత్రులారా! కంటిరే యైకమత్యము మహిమ! ఎట్టి పరరాజులనైనను కట్టిడులై దిట్టతనంబున ముట్టడించి పరిభవించు కర్ణాటకాంధ్రరాజులు నేఁడేమైరి? నీల్గూరిగదా? అందులకుఁ గారణంబు మీయైకమత్యముగదా?

సీ॥ హాయనత్రిశతంబు మాయనిమహిమచే వెలసినపురి నేఁడు విపినమయ్యె
భామినీప్రభువుల బందాలుగాఁజేయు నాంధ్రభూవిభులెల్ల నవనిఁబడిరి
మలకలంచని మన్నుఁజాలకనఁజూచిన కర్ణాటకేశులు జీర్ణులయిరి
బొమ్మలాడించిన పోలిక మమునేఁచు రామరాజు శిరంబు భూమిఁబడియె॥

గీ॥ ఐకమత్యముకాదె యీయవనియందు
నెట్టిపనులనుసాధించు నెట్టిశక్తి?
ఐకమత్యముకాదె జయంబుమనకుఁ
గూర్చి సంతోషమును బేర్చెఁ గూర్చెఖిలాల?

ఇట్టియైకమత్యమును వీడి మనఘోషమును పోరాడి హిందువులకుఁ గ్రిందై మందభాగ్యులమై యుంటిమిగదా?

ఆలీఆడిల్షా.—మిత్రమా! అసూయాపిశాచావేశనిరతులమై, దురాశాపన్నిపాతకగ్రస్తులమై, యహంకారాంధకారావృతులమై, దుర్గర్వఘురభిమానపూరితశరీరులమై, మమ్ము మేమెఱుఁగక మహాసీయమగు

మతవిధులను మన్నింపక యీహిందువులకు లొగ్గియుంటిమి. నీహి
తబోధనలువిని మరలనింతటి జయశీలురమైతిమి.

హుశ్శేను నిజాంషా.—మిత్రులారా! ఇంకఁగదా మనమతమీ హిందూ
స్థానమెల్లెడఁ దాండవమాడుచుండును.

ఖరీదుషా.—ఇంతటినుండి మన మన దేశములందుండు ముల్లాలును
ఖాజీలును బిలిపించి వారినిఁగర్ణాటక రాజ్యంబెల్లెడ సంచరించులా
గొనరింతము. హిందువులనెల్ల సమ్మతినో, యసమ్మతినో, మనమతా
వలంబకులుగఁజేయుదము. హిందూదేవాలయములనెల్ల లయము
గురీతి సల్పుదము.

ఆడిల్షా.—నిజము నిజము. అటులొనరింప వలయును(సేనప్రవేశించును.)

సేనలోనొకఁడు.—భూమినీ సుల్తానులారా! హిందూరాజ మదాంధ
కార ఖరకరులారా! మీభటుల వందనంబులందుడి. (అందఱు వండ
నమ్ములిడుదురు.)

హుశ్శేనునిజాంషా.—సైనికులారా! మీకు నియమించిన పనులన్నియు
ను గొదవలేక యొనర్చితిరికదా?

భటుఁడొకఁడు.—దేవా! నాపరిజనులంగూడి నాగలాపురము ప్రవే
శించి యందున్న ధనకనకవస్తు వాహనముల వశపఱచికొని కోట
బుఱ్ఱద్దలు కొట్టితిమి. కృష్ణదేవరాయఁడు తనభార్యకై కట్టించిన
నవరత్నఖచిత మందిరంబును నేలసమముగావించి చిచ్చుదవిల్చితి
మి. అచ్చటినుండి వచ్చుమార్గమున ముచ్చటలుగులుకుచున్న యనం
తశయనునిగుడి గోపురములు బడఁగొట్టితిమి. విగ్రహమును ఖండమ
లుగఁ ద్రుంచివైచితిమి. మరల మార్గమునన్న మలపన్నగుడిని నగ్ని
నాహుతియిచ్చితిమి. ఇదిగో మేముదెచ్చిన ధనరాసి.

రెండవభటుఁడు.—దేవా! తమయానతిరీతిని గంపిలానగరముఁగాల్చి
వచ్చుమార్గమునఁ జిత్రవైచిత్ర్యమునమించిన విఠలరాయని దేవా

యపు వన్నెపనులన్నియును మన్నుఁగలపి గోపురములు చెఱిపి స్తంభములు పడఁదన్ని ఱాతితేరును రోఁతఁగెడపి విగ్రహములు సమగ్రముగాఁ జీల్చితిమి. వచ్చుమార్గమునఁ దుంగభద్రాతీరమునందున్న కోటిలింగములలోఁ జిక్కినవి కొన్ని భంజించి రూపుమాపితిమి.

మూఁడవభటుఁడు.—ప్రభువులారా! మీయనుజ్ఞచొప్పున విజయవాటిక రాజమందిరము సేనఁగూడి ప్రవేశించునంతలోఁ బాఱివచ్చిన రాకుమరులు మాకన్నమున్నుగ నగరముఁబ్రవేశించి ధనరాశినంతయును సింహాసనముతోసైతము తీసుకొని పెనుగొండకుఁ బఱుగిడిరఁట. మేము మూఁడుదినములా పురియందుండు రాజస్థానములు గొన్ని పడఁగొట్టితిమి. ఏనుఁగులశాలలు గుఱ్ఱపుశాలలు గాల్చితిమి. హజారరాముని దేవాలయముననున్న విగ్రహముల రూపుమాపితిమి.

నాల్గవభటుఁడు.—సుల్తానులారా! నేనాఖలుని రామరాజుని యంతఃపురంబుఁ బ్రవేశించితి. అందు నామరాత్ముని భార్యతిరుమలాంబ యంబికార్చన చేయుచుండెను. ఆదేవాలయము పడఁగెడపి యాదేవినిఁబట్టి యీడ్చుచుండ మనముదగల్లు నవాబుగారిబిడ్డ ఆషాబీ వచ్చి మముదండించి యామెను జెఱవిడిపించెను. మన సుల్తానులతో మానినులయెడ మనమతవిధులం దెలుపుమనియాడెను. చేయునదేమియు లేక యిచ్చటికివచ్చితిమి. ఆయంబికాదేవి సామీప్యమున నీకోడిగుడ్డు వెలుఁగుచుండెను. దీనికాంతికి నివ్వెఱపడి దానినిచటకిందెచ్చితిమి. ఇదిగో యాకోడిగ్రుడ్డు! (అనుచు దానినచటనుంతురు.)

సుల్తానులు. (అందఱులేచి యొకఱుచూచుచుండ, "ఏదీ యిటుదెమ్ము చూచెద" అనిమిగతవారనుచుందురు).

షిల్లా.—మిత్రులారా! ఇంతటిగొప్పవజ్రము ప్రపంచములోనున్నదని నేవినియెఱుఁగ, ఈహిందూరాజున కిది యెటులభించియుండునో?

ఇతరులు.—నిజము నిజము. మేము నెఱుగము. ...
వద్ద నుండఁదగినది.

(పురిజనుల ప్రవేశము. వారిమొఱ.)

బ్రాహ్మణుఁడు. (సుల్తానులకు సల్లాములు చేయును.)

బరీదుషా.—ఎవఁడురా నీవు?

బ్రాహ్మణుఁడు.—(స్వ॥ గ॥ ఇది నా గ్రహచారము) ...
దంబులభ్యసించి శాస్త్రింబులుచదివి యనేకయ...
యజ్ఞసోమయాజియని నా పేరు.

బరీదుషా.—ఏమీ! యజ్ఞంబు లొనరించితివా? ...

బ్రాహ్మణు.—అయ్యా! నూరుయజ్ఞంబు లొనరించినాను.

బరీదుషా.—ఏమీ! నూరు మేఁకలుకోసి తింటివియా?

బ్రాహ్మ.—రామరామ! (అనుచుఁ గేలఁ జెవులుమూసి...)
అటుచెప్పకుము. మేఁకను తినుపనిమాదికాదు.

బరీదుషా.—ఏమోయి! క్రొవ్వికూసెదవు! యజ్ఞములో ...
ను దినరా? మంచిది. మాముల్లాలు రానిమ్ము. మీరిద్ద...
నంతటి యభ్యాసము చేయించెదము.

అహమ్మదు.—అయ్యా! ముసలీ! నీవిచ్చటికేల వచ్చితివి?

బ్రాహ్మణుఁడు.—అయ్యా!

కం॥ తరతరముగ నార్జించిన
గురుతరమగు సిరి హరించి కాల్చిరి గృహముల్
ధరణీశ! వగవదానికిఁ
దరుణిఁ గొని చనెను సేన. తగునే చెపుమా!

సుల్తానులారా! బహుదినములుగ నార్జించినధనము ...
నిచ్చి తెచ్చికొనిన భార్యను నీసేనలో నొకండు ...

యింకను చిన్నపిల్ల. దానిని నాకు మరల నిప్పింప వేఁడెదను.

బరీదుషా.—అయ్యా! తలవణికెడు ముసలివే నీవు! నీభార్యయెన్ని యేండ్లది?

బ్రాహ్మణుఁడు.—అయ్యా! అది యైదేండ్లది. ఏమీ తెలియని పాప. ఆడు కొనుచుండు పిల్ల.

బరీదుషా.—అట్టిపిల్లను దెచ్చికొనుటకు నీవేమియిచ్చితివి?

బ్రాహ్మ.—అయ్యా! ఐదు వేల వరహాలిచ్చితిని?

బరీదుషా.—అట్టి చిన్నపిల్లనీకేల?

బ్రాహ్మ.—అగ్నిహోత్రమునకయా! కర్మశూన్యులు మీకదియెటుల తెలియును?

బరీదుషా.—నీవు చచ్చినవెనుక నిన్నుగాల్చు నగ్నిలో నాపిల్లనువేసి కాల్చవలెననికదా?

బ్రాహ్మ.—కాదయా కాదు! బ్రతికినపుడే యగ్నిహోత్రమునకుఁ గావలెను.

అహమ్మదు.—(కినిసి) ఛీ దుర్మార్గ బ్రాహ్మణుఁడా! గద్దవలె నేండ్లువచ్చియు నీకుబుద్ధిరాలేదు. మూడుకాళ్ల ముదసలివై యాఁడిఁగొను పిల్లనుకొని తెచ్చి జీవించియుండఁగనే యాపిల్లనుజిచ్చులోఁ బడవైచి కాల్చెదవా? ఛీ! దుర్మార్గుఁడా! నీకాపిల్ల నిప్పింపము. వెడలిపొమ్ము! (ఓరీభటా!) ఈపాపిని మెడఁబట్టిత్రోయుము.

భటుఁడు.—(పట్టిత్రోయును.)

బ్రాహ్మణుఁడు.—అయ్యో! హిందూరాజులతో విప్రులశక్తి సైతముడుగంటెనే? హా హా! వృద్ధాప్యములో నన్నిటనేఁ జెడితిని.

(నిష్క్రమము).

ఆడిల్షా.—ఏకరముగనైన నుండిసను నీవదివైశ్యస్మై వెడలింపుము.

వైశ్యుఁడు.—అయ్యా! ఇప్పటికి మూడువందలయేఁబది సంవత్సరముల క్రిందట విద్యారణ్యులనుఋషులిచటనుండిరఁట. వారు తమ మహిమచే బంగారువాన తెప్పించిరఁట. అపుడీవజ్రము భూమిపైఁబడెనఁట. అదియొక మాదిగకు దొరికెనఁట. అదిదొరికినదినమే యామాదిగ యామాటయనెనఁట. పిదప వాని భార్య దానిని మాపెద్దలకిచ్చెనఁట. ఆదినమునుండి మనయింటి విధవలసంఖ్య హెచ్చుచుండెను. పురుషులసంఖ్య తగ్గుచుండె. దీనిని నేఁగని యావజ్రమున దోషమున్నదనియెంచి మూడుకోట్ల వరహాలకు మాప్రభువుగారికి విక్రయించితిని. వారు నేఁడాధనమిచ్చెదనని తెలిపియుండిరి. వారు స్వర్గము జేరిరి. వారిరాణిగారాధనమిత్తురని యనికొనియుంటిని. వారును పెనుగొండకువెళ్ళి పోయిరఁట. నాకాధనం బెవరిత్తురు? అంతధనంబుఁగోల్పోయి నేమని యేమిప్రయోజనము?

అహమ్మదుషా.
కుతుబ్షా.
బరీదుషా.
ఏమీ! ఆవజ్రమునందంతటి దోషమున్నదియా? అటులయిన మాకదివలదు, వలదు.

ఆడిల్షా.—ఓరీ! కోమటీ! ద్రోహీ! స్వామిద్రోహీ! దోషమున్నదని తెలిసియు మీరాజునకట్టిదియిచ్చి యింతటిముప్పుదెచ్చితివియా? నీవుబ్రదికిన మఱియెవరికేమి దెచ్చెదవో? (భటులారా) వీనినిఁగొనిపోయి చర్మము వలువుడు?

వైశ్యుఁడు.—అయ్యా! నాకుధనము వలదు. వజ్రము వలదు. నేనడుగను. అమ్మవారుతోడు. అడుగను.

(భటులు ద్రోసికొని పోవుదురు.)

(కొందఱుభటులు పఱుగిడి యలసి సుల్తానులవద్ద సాగిలఁబడుదురు.)

అడిల్షా.—సేనలారా! ఏమియిది యచ్చెరువు? మిమునెవరేమి చేసిరి?

భటుఁడు.—(లేచి ముందువచ్చి) బ్రతికితిమి బ్రతికితిమి. అబ్బా! బ్రతికితిమి!

ఆడిల్షా.—ఓరీ! ఎవరినుండి మీకీయవస్థవచ్చెను? వివరంబుగఁ దెలుపుడు.

భటుఁడు.—అయ్యలారా! ఇంచుకనిలువుఁడి. విశ్రమించుకొని తెలిపెదను? (అనుచు విశ్రమించుకొనిన వాని లాగొనరించి) స్వాములారా! తమయానతిరీతినిఁ బంపానగరంబుచేరి పట్టణంబుఁ గొల్లగొట్టితిమి, ధనముదోచితిమి, ఇండ్లుపడఁగొడపితిమి, ఎదిరించినవారినిఁ జంపితిమి. ఆపట్టణంబున హేమకూటమను కొండనానికొని తుంగభద్రకు దక్షిణతీరంబున నొక పెద్దదేవాలయముండినది. దానిలో ద్రవ్య మధికముగనున్నదని విని దానిఁదోచుటకు నుద్యమించి విఠ్ఠప్పయ్య గోపురమని ప్రసిద్ధికెక్కిన యొకపెద్ద గోపురద్వారంబునఁ గాలిడితిమి. వెంటనే కాలాగ్నిబలెఁ బెనుమంటలు లోనుండివెడలెను. బెచ్చువడి నిలిచితిమి. ఆమంటలోనుండి యొకపురుషుఁడు కృపాణధారియై లేచి “వీరభద్రావతారమని తెలియదా” యని విజృంభించి మాపైఁబడవెడలెను. మేము పరుగిడితిమి. మమ్ముఁదఱుముచు వాఁడు మావెన్నంటెను. చస్తిమని కాళ్ళకు బుద్ధిచెప్పి తురతకాలువ దాఁటువఱకు పఱుగిడితిమి. అచట వాఁడు నిలిచెను. ఇదియు మాసమాచారంబు. అంతటి భయంకరాకారంబు మేమీ ప్రపంచబున వినియెఱుఁగము.

ఆడిల్షా.—మిత్రులారా! ఇదియేమి యచ్చెరువు?

మిగతవారు.—ఉదంతంబు భయంకరమ్ముగ నున్నయది.

ఆడిల్షా.—మిత్రులారా! మనము మననగరములు వదలి బహుకాలమైనది. పోవలయును. ఇచ్చటికార్యంబులు మనకే జయమార్జింపఁజేసిన పటాణి రుస్తుం జూచుకొనుచుండును. ఈరాజ్యవిభజనను గుఱించి మనము వెనుకనుండి యాలోచింపనగును. మీకిది సమ్మతముగదా?

అహమ్మదుషా.—అటులొనరింతము. భామినీ సుల్తానులీ కాములాపురమునందుఁ గూడియుండిరని కలకాలంబు దెలియుటకై యొకగుర్తుంపవలెను.

కుతుబ్షా.—ఇచటనొక కట్టడముఁగట్టించి దానిచుట్టునుండు ప్రదేశములందు చెట్లువేయింప నాజ్ఞయిత్తము.

అందఱు. ఇది సమ్మతము. సమ్మతము. (నిష్క్రమణము.)

పంచమాంకము.—తురీయరంగము.

—(౦)—

—※ విజయనగరము. పటాణి. ఆహాబి. ※—

పటాణి.—(నిట్టూర్పులు సారించుచు.)

చం॥ కనులకుఁగావరం బెగయఁగప్పఁగ, మిన్నను మన్నఁగానకీ
యనుపమఘోరకృత్యముకటా! యొనరించితి సంగరావనిన్
ఘనమగు గౌరవంబునను గాచి దయన్ గనిపెట్టిస్వామికిన్
జనకునకయ్యొ? ఘాతకుఁడ. సల్పితి నాతలపాపకంబులన్.

అయ్యో! పంచమహాపాతకులలో నేనొకఁడనుగాఁ జేరితి. హా! హా! పరదేశమునుండి బిక్షుకునిమాడ్కి వచ్చి యీ మహానుభావుని సందర్శనంబు జేసికొనిననాఁడా ఘనుఁడు నన్నేమి యడిగెను? నీతలిదండ్రు లెవరనికదా? నాతల్లి పేరునుడివి తండ్రిపేరు తెలియదని నేనాతనితోడన గన్నీరుగార్చి ననుగారవించి గారాముగాఁ జేరఁదీసి

తనయా! నాపరసనుండును నీకు సేనాధిపత్యమిచ్చెదనని యాదరించెను, అటులొనరించెను. మమతతోఁ బెంచెను. గౌరవము లభించు పదులన్నిటికి నను నియమించెను ఆకృతిఘ్నులొనరించిన యేలికపు సేవలొనరించిన ప్రత్యుపకృతి యిద్ది? యుద్ధావనిని నతని విజృంభణము నిరోధించి బాధించి శిరము దెగనఱకినదికదా! అయ్యో! ఎంతటిపాతకిని! సంపూర్ణవిశ్వాసంబు నాపైనుంచి కరుణించి మన్నించిన యేలికను క్రూరతరముగఁ గంతముదెంచి మిన్నందించిన ఘోరపాపిని, యనిర్వచనీయ కలుషాత్మకుని, దుశ్చరితరూపకుని, దుర్ధరదుష్కర్మవినిందితకల్మషమానసుని, యమోఘవిపులాఘ ఘనవహ్నిసంతప్తుని నన్ను దైవమా! యేల మన్నించి మననిచ్చికాచెదవు? నిర్నిమిత్త విరోధంబు బెంచి, రోషాగ్నిరవుల వృథా మన్వ్యథా సంయుతనయి, పాపాయత్త దుర్వృత్తికిఁ జిత్తంబుఁ బొత్తించిన మత్తుని - యున్మత్తుని - నన్ను దశదిశాధిపతులారా! యేల రక్షించి యీక్షితిని నుంచితిరి? క్రౌర్యవివర్ధమాన విపులౌద్ధత్యంబు నిష్కారణమ్ముగఁ జాటించి పాలకుఁడని యెన్నక, విశ్వసించినఘనుఁడని తలఁపక యనేకవిధముల గౌరవించిన ప్రభువని లెక్కింపక, యన్నమిడిన దాతయని సేవింపక, తుదకు జనకుఁడని మనముంచక, కన్నతల్లి హితబోధ వినక, నీతివిధులుగనక, మిన్నుమన్నుఁగానక, వెనుకముందు నాలోచింపక, యహంకారాహిదష్టుఁడైననన్ను సూర్యచంద్రులారా! చంపక మానితిరేల? అహికచ్ఛపకిటికిరటులారా! దుర్దాంతమనంతదుస్తరగంభీరకఠోరకల్మషదావానలమ్మునఁ బడఁద్రోసి కాల్చి భూభారము దింపరేల? వివేకపథహీనతచే నకర్తవ్యకర్తవ్యతావిచారంబు మాని కాఠిన్యమూని యఘోరకలుషాంబునిధినిమునింగినను, జావక నిలిచిన యీ దురితాత్ముని, ప్రళయపవనసప్తకములారా! సప్తకులాచలములం దెత్తి యొక్కపెట్టున శిరముపైఁద్రోసి తుదముట్టింపక నిలిపితిరేల?

ఇట్టిస్వామిద్రోహిని, యిట్టి విశ్వాసఘాతకుని, యిట్టి పితృహంతను, భూదేవీ! అధోలోకాధమునిగా నుండుమని యడుగంటఁ ద్రొక్కక సైఁచెదవేల? కలుషాత్మకుఁడు భూభారమనునది మఱచితివో?... హా! దుర్భరము-దుర్భరము.....(ఇంచుక నిలిచి పిచ్చియెత్తి) ఏమీ! నాతల్లి యిచటికి వచ్చెనేల? నన్నూఱడింపనా? అమ్మా! కన్నీరుగార్చెదవేల? నామోముఁ జూడవేల? ముద్దింపవేల? నీహితము వినలేదని కోపమా? తల్లీ! నన్నాదరింపక పోయెదవేల? కొడుకొనరించిన తప్పు తల్లి మన్నింపదా? ఏమి! ఇది మన్నింపరాని పాతకమనియెదవా?...తల్లీ! పోవలదు. పోవలదు. హా! పోయెనా?...ఏమీ! ఇచట వచ్చునదెవరు? ఏమి ఘోరాకారమిది? శిరములేదే? హా! నాతండ్రి రామరాజు రూపంబిది. ఏదీ నేఁడెంచినశిరము? మరల నతనికప్పగించి పాదంబుల పైఁబడి వేఁడెద. తండ్రీ! చింతిలవలదని యభయహస్త మెత్తెదవా? అయ్యో! ఎంతటిది నీదయ! చిరంజీవిగనుండుమని కేలెత్తి యాశీర్వదించెదవా? వలదు - వలదు. తండ్రీ! వలదు. ఇఁక నేను నను. మననిచ్ఛయింపను. మననేరను (అనుచుఁ గ్రిందఁబడి.....మరలలేచి) ఏదీ! నాతండ్రి యాకారంబెటుపోయెను? నేనెంత కృతఘ్నుఁడనైతి. ఉపకారస్మరణ మించుకైనను లేదాయెనే? నేనెంత క్రూరకర్మ మొనరించియుండిన నవియన్నియును మఱచి నన్నాదివించిన దయామయుని మహామహిమ యెంతకొనియాడినను దీరదుగదా? చేయునదంతయుఁ జేసి తండ్రిసిఁజంపి కర్ణాటకరాజ్యలక్ష్మి నిఁదెంపి యిపుడు పశ్చాత్తాపమొందిన నేమిప్రయోజనము? అయ్యో! ఇంతటి తెంపరితనమున్నకానారి యామహామారి కారణమాయెగా? అయ్యో! పురుషుల గుణశీలములను ధ్మాధరములకు వజ్రధారలగునుగదా నారులవీక్షణాంచలములు? యశస్కాములగు రాజుల కీర్తిబాలానిలవ్యాళమై పరిణమించునుగదా తరుణుల కీళ్లడక?

అకటకటా! మానవుల వివేకపాకసుకృతవ్యాపారసాంగ శౌర్యా లములుగావా జవ్వనుల రూపమ్ములు? అరిషడ్వర్గప్రధానసాధనములుగావా వనితల వలపులు? అవివేకులపాలి యజ్ఞానపావకేంధనములుగావా యువతుల బయకారిచేఁతలు పురుషుల భవకర్మజాలవర్ధనములుగావా స్త్రీలవిభ్రమ వికారములు? పురుషుల పుణ్యమార్గావరోధనములుగావా కరియానల గమనములు? పురుషుల విద్యార్థార్జన సాధన నిగళబంధనములుగావా మత్తకాశినుల చిత్తవృత్తులు? అకటకటా! ఇవియన్నియు నెఱింగియు మదాంధుఁడనై యపరిమిత దౌర్గత్యాంధతమసపటలింబడి దారిగాననివాఁడనైతిని. ఏమిసేయుదును! మరణంబురాదే? సమస్త జీవకాండములను ఖండించి దండించు యమదండమా! ఈపాపాత్ముని దండ రా వెఱచితివియా? సమస్త జీవాళిపాలి కాలానలమగు హరశూలమా! పాపాలవాలమైన నాశరీరము గ్రుచ్చిగ్రుచ్చి హింసింపవేల? సురారాతివ్రాతజీవనవిపాటనదక్షమగు వజ్రాయుధమా! ఈక్రూరకర్మునిఁ గని యోర్చితివేల? అనలచంద్రార్కధనదతీక్ష్ణతమశస్త్రాస్త్రములారా! మీకు నేనే యుపకృతియొనర్చితి? నాపై నింతటి దయఁబూనితిరే? హా! హా! ఏమిచేయుదు? నన్నెవరుజంపరే? పాపికళేబరమునంటఁ గూడదను భీతిఁగాఁబోలు. నేనిలువంజాల. లోకంబెల్ల బంగరమురీతి గిరగిరఁదిరిగెడు. మిన్నుపైఁబడినట్టియ్యెడు. అయ్యో! దేహమంతయు దావానలజ్వాలల దందహ్యమానమై నిలిచినచోట నిలువనియ్యదుగదా? ఉదరమునఁ బమను ములుకులకొట్టునిడి తిప్పినట్లు కడుసంకటమయ్యెడు. ప్రళయకాలాభీల దుర్దాంతదుర్వారవహ్నిజ్వాలల సైఁపనగునుగాని యీబాధ దుర్భరము. నిష్ఠురనిర్ఘాతసంఘాతపాతజాతవేదన సైఁపనగునుగాని యీనాబాధ దుస్సహము. కల్పాంతసమయావిర్భూత ఫాలలోచన ఫాలభాగానలసహస్రమునైన ధరింపనగునుగాని యీనాబాధ

మర్ధరము. కాకోదరలోకేశ ఘోరఫూత్కారసముద్భవ తీక్ష్ణకాకోలకీలాశతంబులు మ్రింగి సైఁపనగును గాని యీసాబాధ దుర్వహము, ఆహా! ఎటుసైఁపుదు (అనుచు దేహమంతయుఁ బట్టి చీల్చికొనువానిరీతి నటించి క్రిందఁబడును.)

అహోబి.—

కం॥ అలకయు బలె, నిల నిర్జర
నిలయము బలె, సంపదాళి నిక్కుచును హయాల్
గులుకుచు వెలసిన విద్యా
నిలయము లయమయ్యె నొక్క నిమిషములోనన్.

మహాత్మ్యదీయుక్తులనుగని మలకలని యెగతాళిగఁ బలుకుచున్న హిందువుల కులుకిప్పుడుగదా తుదిముట్టెను! క్షేత్రంబులలో నీవిద్యారణ్యక్షేత్రమంట యుత్తమోత్తమము, నగరంబులలో నీవిద్యానగరంబంట యుత్తమోత్తమము. విద్యాస్థానములలో నీవిద్యా పట్టణంబంట యుత్తమము. రాజులలో నీవిద్యానగరాధీశుఁడంట యుత్తమోత్తముఁడు. ఔరా! ఈహిందువుల పొగురుపోతుతనము! ఇంచుక కలిమి వచ్చినతోడన గర్వించి కన్నులుగానక తిరుగువారు కదా యీహిందువులు? మానినీత్వమున నించిన మానినిని నన్ను సభలో నవమానపఱచిన ఖలుఁడేడీనేఁడు? శిరము పుడమిపైఁ దెగఁబడిపోయెనుగదా? ఇంతయొనరించితినిగదా యబలనగు నేను! జనకుఁడనియైనను సరకుసేయక నాకైయింత ఘోరకృత్యము నొనరించిన సాహసునిఁగని పొగడి పరిరంభణ సుఖంబునిచ్చి ప్రశంసింపవలదా? ఆధీరుని మాటలాడించెద (అనుచుఁ గ్రిందఁబడియున్న పఠాణివద్దకుం బోయి వానింజూచి భీతినటించి)...ఏమీ! వీనిసౌందర్యాకారంబు సంపూర్ణంబుగ మాఱిపోయినది? ఈధీరునకింతటి వికారాకారంబెటు సమకూరె? దేహమేల యింతగఁదాఱినది? (అను

చుమేనంటి.) ఏమీ! అగ్నిజ్వాలలంబడి మండుచున్న దేహమింకే యు మరుగుచున్నదియే? అచ్చెరువుగ నున్నయది.

(పఠాణి మూర్ఛదేఱి లేచి నలుదిక్కుల దృష్టిసారించి ఆషాబీనిం జూచి)

పఠాణి.— దుర్వారదురితవ్రాతనితాంతతాంతయగు భూదేవి శిరోభారంబు తగ్గింప నారీరూపంబున ధరకువచ్చిన యమపరావతార మారీ! నాశరీరమెల్ల నేకాహుతిగ దిగ్ర్మింగుము. రమ్ము. నిఖిల భూలోకవ్యాపక కలుషవాతూలానలమై యిలను గలికిరూపంబున సంచరించు మాఱటమహామారీ! ఈకల్మష శరీరుని నిట్టనిలువున నిలువెల్లఁగాల్చి బూడిదచేయుము. దురాశాపిశాచావేశనివాస శరీరముల నాహారముగఁ దినుటకై నాతిరూపంబున వసుమతి సంచరించు పెనుభూతమా! ఈనా తనువుఁ దనివితీరఁదిని సుఖమొందుము. దూరమున నిలిచెదవేల?

ఆషాబి.— స్వగ. (ఏమియిది! వీఁడు నాప్రాణప్రియుఁడైన పఠాణి యుండునా? కాక భండనమ్మునఁ బ్రాణమ్ము వదలి భూతరూపమ్మున భువిసంచరించు పురుషభూతమా? నేధైర్యంబు వదలక పలుకరించెద. (ప్రకాశముగ) ప్రాణకాంతా! ఏమి యటుమాటలాడెదవు? నేను నీప్రాణప్రియ ఆషాబీని కాదా? అంతలో మఱచితివియా? ఏమి యీ యాకారవికారము?

పఠాణి.—(హెచ్చరికఁదెచ్చికొని కోపమున.) ఓ హద్దుమీరిన గట్టువాయి పలురాగా! మగవారి డెందములు బల్వగలఁ బొగలఁజేయు జగరాగా! ఓ మండూకస్వనఘణీ! అంకెకురానిజంకెతా! ఓ రచ్చలకెక్కిన మచ్చరము పెచ్చుపెఱిగిన పచ్చిరకసీ! ఏల నా సరసఁజేరితివి? వెడలిపొమ్ము. మఱి యేరాజ్యము మూలముట్ట దహింప నెసరుఁబెట్టఁ జూచెదవు? కామాతిలోలుపుఁడనై, మ[illegible] [illegible]లోలుఁడనై, పంచశరశరపరంపరాహత విశీర్ణస్వాంతుఁడ

నై, లజ్జాభయ ధర్మంబులు విడిచి మరల నీచసంకలితవాక్కులు వింపనని తలంచితివియా? అటులెన్నటికిని దలఁపను. వివేకవిభ్రష్టుండనై తరుణీరూపంబున నగపడిన బంధురతృణపరివృతాగాధకూపంబునఁబడితి. మరలనటులఁ గెడపఁజూచెదవా? అటులెన్నటికిని బడను. "పొలఁతిదావవహ్ని పురుషుఁడాజ్యఘటంబను" పెద్దల నుడి పెడఁజెవినిఁబెట్టిన ఫలమిప్పు డనుభవించుచున్నాఁడను. అపారిత సంతాపశోకకర్శితుండనైతిని. నీనుండికదా నాకిన్నిసంకటములు సంభవించె? నీమాటలు వినికదా నాజనకుని కంఠంబు నాచేతులార నేదెగనఱకితి? నీనుండికదా యాకర్ణాటకలక్ష్మికిన్ని పదరాని యిడుములు వాటిల్లె?

ఆషాబి.—ఏమీ! పురుషవర్యా! ననునిందింప సాగితివి? వెనుక జరిగిన దంతయు మఱచితివో? వివరంబుగఁ దెలుప నేల? తత్వమైన యొక మాటవినిచెద. నీవు నన్నుపవనంబున దర్శించినపుడేమియాడితివి? ప్రథమమున సుమా? మహమ్మదీయ లోకకంటకుఁడుగనున్న యీరామరాజును జంపెదనని ప్రతినపట్టినానని నీవు పలుకవా? అది రహస్యమని నీవు నుడువవా? భామినీ సుల్తానులవద్ద ప్రమాణముచేసి వచ్చితినని నీవు పలుకవా? ప్రారంభమున నీవీభంగిఁ బ్రతిజ్ఞ చేయుమని నేనిన్నుఁ బేరేచితినా? నన్నేల దూషించెదవు? నీ మానసకుండమున రవిలినవహ్నికి నేఁగొన్నియింధనములు చేర్చితి. అంతకంటె హెచ్చునే నేమొనరించితి? ఆలోచింపుము. [illegible] నీవు దూషించుకొమ్ము. నీబుద్ధిని నీవు నిందింపుము. నీకర్మమును నీవు దెగడుము. నన్నేల దూషించెదవు?

పఠాణి.—(ఇంచుక యాలోచించి) భామా? నిజమాడితివి స్వార్థాపర విచారంబుమాని పలువిధముల నినుదూషించి మం[illegible]ర్చితి. ఈపాపబుద్ధి నాహృదయంబుననే యుద్భవిం[illegible]

యంమలకు నీవు కారణముకాదు. (ఇంచుకసరసంజేరి.) మగవా ! బల్వగలన్ బొగలుచున్నయది నామానసము. అయ్యో! మొగమేల యటుద్రిప్పితివి ? విశ్వాసఘాతకుని, స్వామిద్రోహిని పితృహంతను జూడరాదను కారణముననా ? అయ్యో! నేనేమిచేయుదు ? నాకెవరుదిక్కు ? ఆదరంబున నన్ముంగని పలుకరించువారెవరు? జనన భూమి వదలితి. జననిని వ్యసనమునఁ గెడపి చంపితి. జనకుని కంఠంబు నాచేతులార నేనే తెంచితి. ఇట్టి నాజననంబు గనిన వారెవరు నన్నాదరింతురు?

ఆషాబి.—(స్వగ వీనిని దారికిదించితి) ప్రాణకాంతా ! పలువిధముల నీవేల యిటుపలికెదవు ? ప్రారంభముననుండియు నీవు పొరఁబడు చున్నవాఁడవు ? ఆ రామరాజు నీతండ్రికాడు. ఎన్నటికిని కాడు. కష్ట కర్ముఁలు విభ్రష్టవివేకులై దుష్టానమున నబలలను బలాత్కరించిన మాత్రమునఁ దత్ఫలానుభవులు స్త్రీలగుదురా ? ఇది శాస్త్రసమ్మత మా? ప్రాజ్ఞులనుమతమా ? ఇఁక మహమ్మదీయుల మతమునఁ బెఱిగిన శూరునకు విగ్రహారాధకుని భంజించుట మతవిధికాదా ? శత్రువుల చతుర్విధోపాయమ్ముల సంహరించుట తప్పా ? ప్రపంచ సమ్మతంబగు మనమతమునకు మహదుపకారంబొనర్చి పౌరషంబుచేఁ బూజ్యుఁడవగు పురుషవరేణ్యుఁడు నీవీకీర్తిఁ బరితపించుటయొప్పగునా? మెప్పగునా ? తప్పు - తప్పు. నీపౌరుష కర్మఫలమనుభవింపుము. లెమ్ము.

పఠాణి.—మోహనాంగీ. నీవచనములు యుక్తియుక్తములుగనున్నవి. ఐనను నాకేమో యీహీనంబు రాజ్యాభిమానంబు పోనటుల హృదయమునఁ బాముకొన్నది, కారణమేమో తెలియదు.

ఆషాబి.—హృదయేశ్వరా! నీవీదేశమున బహుకాలముననుండిన యభిమానము నిన్నిటుల పెరరేచుచున్నయది. కానిమ్ము భామినీ సుల

సులుంజేరి వారిచే గౌరవాధికారంబునంది యీకర్ణాటక రాజ్యమునఁ గొంతభాగమైనను పరుగిడిన హిందూరాజబాలకునకు నిప్పింప యత్నించుము.

పటాణి.—(ఆషాబినిఁ గౌఁగలించి) యువతీ! నీవెంత యుక్తివంతురాలవే? నీబుద్ధి నెంతకొని యాడినను దీరదుకదా? నీబోధించిన హితమవశ్యానుసరణీయమ్ము. అటులొనరించెద. ఈజీర్ణకర్ణాటకలక్ష్మికిన్నై కుందనేల? ఇదిహిందువుల దుష్కృత్య కర్మఫలము. ఇదియాంధ్ర కర్ణాటక ప్రాగ్భవాగమ కర్మఫలము.

సీ॥ ఘోరాటవిగనుండి కుందెనుగొన్నాళ్లు కర్మఫలంబది కాదె? కాంత!
విద్యానివాసమై వెలసెనుగొన్నాళ్లు। కర్మఫలంబట కాదె? సకియ!
సౌభాగ్యనిలయమై సొంపారెఁగొన్నాళ్ళు। కర్మఫలంబది కాదె? తరుణి!
ఇంబడియొకనిమిషంబులోఁ బాడ్వడెఁ కర్మఫలంబది కాదె? చెలియ!

గీ॥ మరల - కర్మఫలాధిక మహిమఁజేసి
సకలవిద్యాభివృద్ధిని - సంపదాళిఁ
గనుచు - నీపట్టణంబిలఁ గాంతిమీర
మున్నుకన్నను మిన్నయై మోదముగాంచు.

ఆషాబి.—నాథా! మనమీ పాడుపట్టణంబున నిలువనేల? కామలాపురముఁ జేరి యందున్న భామినీసుల్తానులను సందర్శించి మనపరియాంబునకు వారి యనుమతినిగొని సుఖంబున నుండము. రమ్ము.

పటాణి.—మంచిది పోవుదము.

(నిష్క్రమము.)